ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 137 పేజీలు: 10+4 వెల: 8.00

ఇరాక్‌కు జి-7 కూటమి దేశాల హెచ్చరిక

కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు: ఖర్గే

5లో



# వర్షాలపై అప్రమత్తం

## అధికారులు తక్షణం స్పందించాలి

ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ హెచ్చరికలివ్వాలి

నగరంలో 141 వరద ప్రాంతాల గుర్తింపు

మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి



శనివారం హైదరాబాద్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, పొన్నం తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్15:** రాష్ట్రంలో రాగలమూడు రోజులు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పలు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వర్షా కాలం ప్రారంభం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సిఎం రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. మంత్రులతో కలిసి సిఎం రేవంత్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్‌చ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవి గుప్త పాల్గొన్నారు. వర్షాకాలంలో అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సహాయ చర్యలకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) యూనిట్‌గా విపత్తు నిర్వహణ విస్తృతం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఓఆర్ఆర్ వరకు ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను సిఎం,మంత్రులు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 141 వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. నీరు ఎక్కువ వచ్చే ప్రాంతాల నుంచి సునాయాసంగా వరద నీరు వెళ్లేలా వాటర్ హార్వెస్టలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డుపై నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా >>2

# భారీగా ఐఎఎస్‌ల బదలీలు

## 20 మంది కలెక్టర్లకు స్థాన చలనం

పలువురికి దక్కని పోస్టింగ్‌లు

ఆరుగురు సచివాలయ అధికారులకు పదోన్నతులు

త్వరలో మరిన్ని బదలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్15:** ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తొలిసారిగా తెలంగాణలో భారీ ఎత్తున ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 20 మంది కలెక్టర్లను,ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు శనివారం దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే పలువురు ఐఏఎస్‌లను జిల్లా కలెక్టర్ల బాధ్యతల నుంచి తప్పించినప్పటికీ వారికి ఎక్కడా పోస్టింగ్‌లు దక్క లేదు. ఇదే సమయంలో సచివాలయంలో ఆరుగురు అధికారులకు పదోన్నతులు సైతం కల్పించింది.

వివరాలు 2వ పేజీలో

# పిలిస్తే రావాల్సిందే..



ఎవరైనా విచారణ కమిటీ ముందుకు రావాలన్న జస్టిస్ ఘోష్

## మేడిగడ్డ కెసిఆర్ మదిలో పుట్టినదే

సబ్‌కాంట్రాక్టర్లతో చేతులు మారిన నిధులు

10 -15 సబ్‌కాంట్రాక్టులతో నాణ్యతకు తిలోదకాలు

అనంతరాములు కమిటీ నివేదికను జస్టిస్ ఘోష్ ముందు ఉంచిన రిటైర్డు ఇంజినీర్లు

**హైదరాబాద్, జూన్ 15,ప్రభాతవార్త:** 'తాను పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందే రాకుంటే ఏం చేయాలో తనకు అధికారాలు ఉన్నాయని జస్టిస్ ఘోష్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెబి భవన్‌లో జస్టిస్ పిసిఘోష్ కమిషన్ 2015లో అనంతరాములు నేతృత్వంలో ఏర్పాటైన కమిటీలో సభ్యులైన విశ్రాంత ఇంజనీర్లతో సమావేశమైంది. అన్ని అఫిడెవిట్లు పరిశీలించాక అవసరమైతే సిడబ్ల్యు సి వాళ్ళను పిలుస్తామని ఆయన తెలిపారు. ఎఇఇ,డిఇఇ స్థాయి అధికారులను విచారించాలా లేదా అన్నది విచారణ జరుగుతున్న తీరుపై ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతతానికి ఇంజనీర్లతో విచారణ పూర్తి మళ్ళీ అఫిడవిట్లు వచ్చాకే విచారణ అని విశ్రాంత ఇంజనీర్లతో ఇష్ఠాఘోష్ఠిగా మాట్లాడుతూ ఘోష్ తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట కెసిఆర్ మదిలోంచి పుట్టిందని తుమ్మిడిహట్టి వద్ద ప్రతిపాదన చేసినా ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదని రిటైర్డు ఇంజనీర్లు ఆరోపిం చారు. అప్పటి నివేదికను జస్టిస్ ఘోష్ ముందు రిటైర్డు ఇంజనీర్లు పెట్టారు. ఆనకట్ట నిర్మాణంపై కెసిఆర్ లైడార్ సర్వే అంటూ హంగామా సృష్టించి నిపుణుల సూచనలు పక్కనబెట్టినారని రిటైర్డు ఇంజనీర్లు సమావేశంలో తెలిపారు. తుమ్మడి హట్టి వద్ద కట్టాలని అప్పటి ఇరిగేషన్ మినిస్టర్ కూడా నిపుణుల కమిటీ నివేదిక అందించినా సిఎం కెసిఆర్ సంతకం చేయలేదని ఆనాటి జ్ఞాపకాలు నెమరేసు కున్నారు. జస్టిస్ పిసి ఘోష్‌తో ఇష్ఠాగోష్ఠిగా సాగిన సమావేశంలో విశ్రాంత ఇంజ నీర్లు నిర్మాణం సందర్భంగా జరిగిన లోపభూయిష్టమైన ఆలోచనలు వివరించారు. ప్రాజక్టు నిర్మాణ కాంట్రాక్టు పొందిన ప్రముఖ కంపెనీలు పది నుంచి 15 సబ్ కాంట్రాక్టులు ఇచ్చాయని పిసిఘోష్‌కు వివరించాయి. సబ్‌కాంట్రాక్టు పొందిన సం స్థలను కూడా విచారణ పరిధిలోకి తీసుకొచ్చి వచ్చేలా దృష్టిసారించాలని వారు జస్టిస్‌కు సలహా ఇచ్చారు. సబ్‌కాంట్రాక్టు సంస్థల వివరాలు సేకరించి వాటిని పిసి ఘోష్ కమిషన్ ముందుకు తీసుకొస్తేనే వాస్తవాలుపూర్తిగా వెలుగులోకి వస్తాయని విశ్రాంత ఇంజనీర్ల అభిప్రాయం వ్యక్తం చేశారు. ఘోస్ వెంటనే కల్పించుకొని సబ్ కాంట్రాక్ట్ విధానంపై నిపుణుల నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారు. కాంట్రా క్ట ఏజన్సీ అకౌంట్స్ స్టేట్‌మెంట్స్ ఎలా పరిశీలిస్తే సబ్ కాంట్రాక్టు అంశాలు వెలుగు లోకి వస్తాయో వాటిని విశ్రాంత ఇంజనీర్లు జస్టిస్‌క వివరించారు. జస్టిస్ పిసిఘోష్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీ నుంచి మొత్తం సమాచారం తీసుకోవాలనే యోచనలు ఉన్న ట్లు తెలిసింది. అ >>2




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 15:** జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 12 పేజీలలేఖ రాశారు. విద్యుత్ కొనుగోళ్లపై ఆయన కమిషన్‌కు శనివారం వివరణఇచ్చారు. అన్నిరకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్నారు. ఈ విషయం కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తెలియదా? అని ప్రశ్నించారు.విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్‌కు కెసిఆర్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు 12 పేజీల లేఖ రాశారు. కమిషన్ వేయడం చట్ట విరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా జస్టిస్ నరసింహారెడ్డి బాధ్యతలు స్వీకరించడం సరికాదన్నారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితులో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపు సెట్లు కాలిపోయిన పరిస్థితి, పారిశ్రామిక రంగంలో ప్రతివారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారని గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం,అన్నిరకాల అనుమతులు పొంది ముందుకు పురోగమించడం జరిగిందని వివరించారు. రాజకీయ కక్షతో నన్ను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేయడానికే కమిషన్ వేశారని ఆరోపించారు. మా ప్రభుత్వ హయాంలో కరెంట్ విషయంలో గణనీయ మార్పులు చూపించామని, 24 గంటల విద్యుత్‌ను అందించామని తెలిపారు. మా >>2

చైర్మన్ నరసింహారెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడమా?

విద్యుత్ సంక్షోభంలో ఉన్న తెలంగాణను గట్టెక్కించా

నరసింహారెడ్డి వైదొలగాలి

విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్‌కు లేఖ రాసిన మాజీ సిఎం కెసిఆర్

## ఎక్సైజ్ శాఖలో 116 సూపర్ న్యూమరీ కానిస్టేబుల్ పోస్టులకు సర్కార్ జిఒ

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్,జూన్15:** తెలంగాణఎక్సైజ్‌శాఖలో 116మంది అబ్కారీ కానిస్టేబుళ్లకు జీతభత్యాలు ఇచ్చేందుకు వీలుగా సూపర్ న్యూమరీ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం సృష్టించింది. ఆరు నెలల పాటు గడవు విదిస్తూ సిఎస్ శాంతికుమారి జీవో ఇచ్చారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులతో పాటు కొత్తగా ఏర్పాటు చేయనున్న మరో 14 అబ్కారీ పోలీస్ స్టేషన్ల సిబ్బంది కోసం 614 పోస్టులకు గత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇప్పటికే శిక్షణ తీసుకుంటున్న వీరు త్వరలో బయటకు రానున్నారు. అయితే 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఇప్పటి వరకు ఏర్పాటు కానందున 116 మందికి జీతభత్యాలు చెల్లించేందుకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఆరు నెలల పాటు జీతభత్యాలు చెల్లించేందుకు వీలుగా 116 సూపర్ న్యూమరీ కానిస్టేబుల్ పోస్టులను సృష్టిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చింది.



## సర్కారు బడులకు పూర్వ వైభవం

పాఠశాలల బలోపేతానికి అన్నిరకాల వసతులు కల్పిస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నూతనకల్,15జూన్,ప్రభాతవార్త:** సర్కారు బడులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా >>2



ఉత్తరాఖండ్‌లో శనివారం అలకనందా నదిలో పడిపోయిన టెంపో

## లోయలోపడిన టెంపో

14 మంది దుర్మరణం.. పలువురికి గాయాలు

**డెహ్రాడూన్, జూన్ 15:** ప్రయాణీకులను తీసుకువెళుతున్న టెంపోట్రావెలర్ అదుపు తప్పి లోయ దిగువన ఉన్న అలకనందానదిలో పడిపోవడంతో కనీసం 14 మంది మృతిచెందగా మరో 12 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్‌జిల్లా రైతోలి గ్రామం వద్ద రిషీకేష్ బద్రీనాథ్ హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అలకనందా నదిలో మినిబస్సు లాంటి ట్రావెలర్‌పడిపోవడంతో రాష్ట్ర ఉపద్రవ నివారణ ఫోర్స్, >>2

## అబూజ్‌మడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

8 మంది మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో తుపాకీ చప్పుళ్ళతో దద్దరిల్లుతోంది. ఒకప్పుడు అబూజ్‌మడ్ ప్రాంతం అనేది ఒకటి ఉందని బాహ్య ప్రపంచానికి సైతం తెలియదు. గుగూల్ మ్యాచ్‌కు చిక్కని ఈప్రాంతం మావోయిస్టులకు కంచుకోట. అటువంటి కంచుకోటలోకి భద్రతా బలగాలు చొచ్చుకుపోతున్నాయి. గడిచిన మూడు నెలల వ్యవధిలో దండకారణంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతుండగా అధిక భాగం అబూజ్‌మడ్ ప్రాంతంలో జరగడం గమనార్హం. బీజాపూర్, దంతెవాడ, నారాయణపూర్ జిల్లాలో సరిహద్దు ప్రాంతాలలోనే అబూజ్‌మడ్ నిలయమైంది. మావోయిస్టుల కోటలోకి భద్రతా బలగాలు చొచ్చుకుపోవడంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల అనంతరం >>2



# వాయు వీరుల కదనోత్సాహం

నీలాకాశంలో వాయు విహంగాల గర్జన

దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ పెరేడ్

ముఖ్య అతిథిగా ఎయిర్ చీఫ్ మార్షల్ వివార్ చౌదరి


**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 15 ప్రభాతవార్త :** రేపటి ఘర్షణలను నిన్నటి మనస్తత్వంతో గెలవలేమని వాయుసేన సాంప్రదయాలను కాపాడుతూనే సైబర్ టెక్నాలజీ, డాటా ఎనాలిసిస్‌పై యువ అధికారులు మరింత లోతుగా దృష్టి సారించాలని ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పిలుపునిచ్చారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమిలో గ్రాడ్యుయేషన్ పరేడ్ అట్టహాసంగా జరిగింది. పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన యువ అధికారులు నుంచి గౌరవ వందనం స్వీకరించడంతో పాటుగా వింగ్స్‌ను ప్రధానం చేశారు. 235 మంది ఫ్లైయింగ్ క్యాడెట్స్ శిక్షణ పూర్తి చేసుకోగా వారిలో 22 మంది మహిళలు ఉన్నారు. ఎయిర్ ఫోర్స్‌తో పాటుగా నేవి,కోస్ట్ గార్డులు నుంచి 18 మంది వియాత్నం దేశానికి ఒక అధికారి ఉండడం విశేషం. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి స్వోర్డ్ ఆఫ్ హానర్, ప్రెసిడెంట్ ప్లాగ్‌తో సత్కరించారు. గ్రాడ్యుయేషన్ పరడ్ సందర్భంగా భారతీయ వాయుసేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలికాప్టర్‌లు నిర్వహించిన ఎయిర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరేడ్ నందు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి ముఖ్య ఉపన్యాసం ఇచ్చారు. 2024 సంవత్సరాన్ని నైపుణ్య పరివర్తన సంవత్సరంగా ప్రకటించిన విషయాన్ని యువ అధికారులు గుర్తించాలని కోరారు. బహుళ సాధక నాయకులుగా ఎదగడానికి విభిన్న నైపుణ్యాలను >>2

## 755 వైద్య, ఆరోగ్య ఉద్యోగాల భర్తీకి సిద్ధం

త్వరలోనే నోటిఫికేషన్లు జారీ

డెంగ్యూ, ఇతర విష జ్వరాల నిరోధానికి సర్కార్ చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్15:** రాష్ట్ర వైద్యాఆరోగ్య శాఖలో 755 ఉద్యోగాల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.ఈ ప్రకటన మేరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు,ల్యాబ్ టెక్నీషియన్లు,స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉంది. సమస్యను >>2



ఇటలీలోని అప్పులయాలో జరిగిన జి-7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోడి

# బడులకు పూర్వ వైభవం

>> వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో విద్యను పెడచెవిన పెట్టిందని సుమారు 6వేల పాఠశాలలను మూసివేసిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న ఎందరో తెలంగాలో ఉన్న ఎందరో మేధావులు,డాక్టర్లు,ఇంజనీర్లు, రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి గొప్ప నేరు ప్రఖ్యాతలు గడించారని,వారిని ఆధర్శంగా తీసుకుని నేడు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 లక్షల రూపాయలతో మరుగుదొడ్ల నిర్మాణం, విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తానని,బాలికలకు ప్రత్యేక వసతి గృహం,కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులను ఏర్పాటు చేయాలని పాఠశాలల బలోపేతానికి కావలసిన అన్నిరకాల సదుపాయాలను వసతులను కల్పిస్తామని, మీరు విద్యార్థులకు కావలసిన నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు, విద్యాధికారులకు సూచించారు. అనంతరం తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి కుమార్తె వనన్య సాయి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ వెంకట్రావు,అదనపు కలెక్టర్ ప్రియాంక,డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,డిఈవో అశోక్ కుమార్,డిఆర్‌డివో మధుసూదన్‌రాజు, ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుదాకర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుదాకర్‌రెడ్డి, ఎంపిటిసి 2 పన్నాల రమా మల్లారెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపిడివో సునీత,ఎంఈవో రాములు నాయక్,అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అబూజ్‌మడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> పోలీసులు తనిఖీలు చేపట్టగా 8మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. అదేవిధంగా ఇన్‌సాస్ రైఫిల్, 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్, సహా మందుగుండు సామాగ్రి, ఇతర నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒక జవాన్ మృతిచెందగా మరో ఇద్దరు జవాన్‌లు గాయాలపాలయ్యారని పోలీసులు తెలియజేశారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

# భారీగా ఐఎఎస్‌ల బదలీలు

బదలీ అయిన కలెక్టర్ల వివరాలు

| ఐఏఎస్‌ల పేర్లు | ప్రస్తుత పోస్టింగ్ | కొత్త పోస్టింగ్ |
|---|---|---|
| ముజామిల్ ఖాన్ | పెద్దపల్లి జిల్లా కలెక్టర్ | ఖమ్మం జిల్లా కలెక్టర్ |
| బడావత్ సంతోష్ | మంచిర్యాల కలక్టర్ | నాగర్‌కర్నూల్ కలెక్టర్ |
| సందీప్‌కుమార్ ఝా | ట్రాన్స్‌కో ఎండీ | రాజన్న సిరిసిల్ల కలెక్టర్ |
| అనురాగ్ జయంతి | సిరిసిల్ల జిల్లా కలెక్టర్ | కరీంనగర్ కలెక్టర్ |
| అశిష్ సంగ్వాన్ | నిర్మల్ కలెక్టర్ | కామారెడ్డి కలెక్టర్ |
| జితేష్ వి పాటిల్ | కామారెడ్డి జిల్లా కలెక్టర్ | భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ |
| రాహుల్ శర్మ | వికారాబాద్ అదనపు కలెక్టర్ | భూపాలపల్లి కలెక్టర్ |
| సిక్తా పట్నాయక్ | హన్మకొండ కలెక్టర్ | నారాయణ్‌పేట్ కలెక్టర్ |
| కోయ శ్రీహర్ష | నారాయణ్‌పేట కలెక్టర్ | పెద్దపల్లికి కలెక్టర్ |
| పి.ప్రావీణ్య | వరంగల్ జిల్లా కలెక్టర్ | హన్మకొండ కలెక్టర్ |
| బుదుమజ్జి సత్యప్రసాద్ | ఖమ్మం అదనపు కలెక్టర్ | జగిత్యాల కలెక్టర్ |
| బి.విజయేంద్ర | టిఆర్అండ్‌బి స్పెషల్ సెక్రటరీ | మహబూబ్‌నగర్ కలెక్టర్ |
| కుమార్ దీపక్ | నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ | మంచిర్యాల కలెక్టర్ |
| ప్రతీక్ జైన్ | భద్రాచలం ఐటిడిఏ పిఓ | వికారాబాద్ కలెక్టర్ |
| నారాయణరెడ్డి | వికారాబాద్ జిల్లా కలెక్టర్ | నల్లగొండ కలెక్టర్ |
| ఆదర్శ్ సురభి | ఖమ్మం మున్సిపల్ కమిషనర్ | వనపర్తి కలెక్టర్ |
| నందలాల్ పవార్‌వ | వనపర్తి జిల్లా కలెక్టర్ | సూర్యాపేట్ కలెక్టర్ |
| సత్య శారదా దేవి | వ్యవసాయ జాయింట్ సెక్రటరీ | వరంగల్ జిల్లా కలెక్టర్ |
| టిఎస్ దివాకర్ | జగిత్యాల అదనపు కలెక్టర్ | ములుగు జిల్లా కలెక్టర్ |
| అభిలాష అభినవ్ | జిహెచ్ఎంసీ, జోనల్ కమిషనర్ | నిర్మల్ జిల్లా కలెక్టర్ |

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్15:** ఇక బదిలీ అయిన కలెక్టర్లలో పి ఉదయ్‌కుమార్, దాసరి హరిచందన, పి గౌతమ్, పమేలా సత్పతి, పి ఉదయ్, భువేష్ మిశ్రా, యష్మీన్ భాషా, జి రవి, ఎస్ వెంకటరావు, తిరుపతికి ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వ లేదు. అలాగే రాష్ట్ర సచివాలయంలో ఆరుగురు అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరో ఉత్తర్వును విడుదల చేశారు. ఇందులో భాగంగా సహాయ కార్యదర్శులకు ఉప కార్యదర్శులుగా ప్రమోషన్లు కల్పించారు. వీరిని గిరిజన సంక్షేమం, రోడ్లు, భవనాలు, పురపాలక, విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల్లో కేటాయించారు. కాగా త్వరలోనే మరికొందరు కలెక్టర్లతో పాటు, ప్రభుత్వ శాఖల్లో రాష్ట్ర స్థాయిలో పనిచేస్తున్న సీనియర్ ఐఎఎస్‌ల బదిలీలు ఉంటాయని సమాచారం. ఏళ్ల తరబడి ఒకే శాఖలో పనిచేస్తూ కుర్చీలను అంటిపెట్టుకున్న సీనియర్ ఐఎఎస్‌లను బదిలీ చేసే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలియవచ్చింది.

# వర్షాలపై అప్రమత్తం

>> చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ హెచ్చరికలు ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా చూడాలని అధికారులు తెలిపారు. హోంగార్డుల నియామకం చేపట్టాలని అధికారులను సిఎం ఆదేశించారు.

# పిలిస్తే రావాల్సిందే..

>> అకౌంట్లు లెక్కలు చూసేనఎంత చేతులు మారయనేది తెలుసుకోవాలనే కసరత్తు ఘోష్ కమిషన్ చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు విశ్రాంత ఇంజనర్లీ ద్వారా తెలుసుకున్నారు. ప్రాణహిత చెవెళ్ళ ప్రాజెక్టు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సంబంధించిన సమగ్ర అంశాలతో పాటు గోదావరి జలాల లభ్యత కేంద్ర జల సంఘం పరిశీలనలు ప్రస్తావన కూడా విశ్రాంతి ఇంజనీర్ల సమావేశంలో వచ్చింది. మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ ఆనకట్టల నిర్మాణంలో సబ్ కాంట్రాక్టర్ల వ్యవస్థ ఆర్‌ఓసి నుంచి వివరాలు తీసుకోవాలని నిర్మాణ సంస్థల ఖాతా పుస్తకాలు ఎంబి బుక్కులు పరిశీలించాలని కోరారు. అఫిడెవిట్లు పరిశీలించాక క్రాస్ ఎగ్జామింగ్ చేస్తామని ఘోష్ రిటైర్డు ఇంజనీర్లకు తెలిపారు.

**సీల్డ్ కవర్‌లోనే అఫిడవిట్లు**

జస్టిస్ ఘోష్ కమిషన్‌కు అందించే అఫిడవిట్లు సీల్డ్ కవర్‌లో మాత్రేమ అందించాలని జస్టిస్ పినాకిని చంద్రబోస్ అధికారులను ఆదేశించారు. ఇఎన్‌సి పరిధిలో పనిచేసే అధికారులతో పాటు అపరేషన్ మెయింటినెన్స్ అధికారులను శనివారం ఆయన విచారించారు. ఎవరితో సంప్రదింపులు జరపకుండా అఫిడవిట్లు ఉండాలని ఘోష్ సూచించారు. అన్ని ఒకే నమూనాలో ఉంటే కూడా అధికారులపై చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

**జూలై 7న ఎన్‌డిఎస్‌ఏ నివేదిక?!**

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ బ్యారేజిల వైఫల్యంపై జాతీయ ఆనకట్టలభద్రతా సంస్థ నివేదిక జూలై 7న ప్రభుత్వంకు సమర్పించే అవకాశం ఉంది. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ మాజీ సిడబ్ల్యుసి చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ తో ఐదుగురు నిపుణులతో కమిటీని వేసింది. ఇప్పటికే మధ్యంతర నివేదికను అందించారు. దాని ఆధారంగానే మరమ్మతులు,పునరుద్ధరణ పనులు ప్రభుత్వం చేపడుతోన్నది. పూర్తి నివేదిక చేతికందాక తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

# ఎందుకా కమిషన్?

>> మార్పును తక్కువ చూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. పత్రికా విలేకరుల సమావేశంలో తనపై కమిషన్ చైర్మన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించిదని, పదేళ్ల సిఎంగా చేసిన తన పేరును ప్రస్తావించారన్నారు.విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత,ఇరుపక్షాల మధ్య మధ్యర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి.అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలని పేర్కొన్నారు.గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు... ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంత మాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు అని స్పష్టం చేశారు. విచారణ పూర్తి కాకుండానే ప్రెస్ మీట్ పెట్టారని, మేం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుని కమిషన్ బాధ్యతల నుంచి వైదొలిగితే మంచిదన్నారు. రాజకీయ కక్షతోనే వేసిన ఈ కమిషన్ బాధ్యతల నుంచి నరసింహారెడ్డి స్వచ్ఛందంగా వైదొలగాలని వినయపూర్వకంగా కోరుతున్నా' అంటూ కెసిఆర్ లేఖలో పేర్కొన్నారు. వాస్తవానికి జూన్ 15న కమిషన్ ఎదుట హాజరై సమాధానం ఇవ్వాలని భావించానని, కానీ విచారణ పారదర్శకంగా లేకపోవడంతో తాను హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని ఆగిపోయినట్లు చెప్పారు. విచారణ నిస్పక్షపాతంగా జరగడం లేదని అర్థమైందని, కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం కాలుష్యం,నిర్మాణ వ్యయం ఎక్కువ అని, అందుకే తాను సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాలు చేపట్టినట్లు ఆ లేఖలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశ్యంతోనే తనపై గత ప్రభుత్వంపై ఆరోపణలు చేసి... అప్రతిష్ఠపాలు చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోళ్ల అంశంలో మాజీ సిఎం కెసిఆర్‌కు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి ఇటీవల నోటీసులు ఇచ్చారు. జూన్ 15(శనివారం)లోపు వివరణ ఇవ్వాలన్నారు. కమిషన్ ముందు వివరణ ఇచ్చేందుకు జూలై 30 వరకు సమయం ఇవ్వాలని కెసిఆర్ అడిగినప్పటికీ కమిషన్ సమయం ఇవ్వలేదు. దీంతో డెడ్‌లైన్ ముగుస్తుండటంతో కెసిఆర్... కమిషన్ వద్దకు హాజరు కాకుండా కమిషన్‌కు బహిరంగ లేఖ రాశారు.



పాట్నాలో శనివారం ఆందోళన చేస్తున్న హెల్త్ వర్కర్లు

# వాయు వీరుల కదనోత్సాహం

>> అలవరుచుకోవవాలన్నారు. రేపటి యుద్ధాలు, సంఘర్షణలను నేటి మనస్తత్వంతో గెలవలేమని స్పష్టం చేశారు. ఆధునిక వార్‌ఫేర్ దిశగా అడుగులు వేయాల్సిందే అని తెలిపారు. సంక్లిష్ట డేటా నెట్‌వర్క్‌లు, సైబర్ టెక్నాలజీలు ప్రభావంతంగా నిలవనున్నాయని వివరించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన నాడే నాయకులుగా విజయం సాధిస్తారని చెప్పారు. సవాళ్ళతో కూడిన వృత్తిలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో వాయుసేన కీర్తి ప్రతిష్టలను ఎల్లవేళాలా ఇనుమడింప చేసే విధంగా వ్యవహరించాలని ఎయిర్ చీఫ్ కోరారు. నేషన్ ఫస్ట్ మిషన్ ఆల్వేస్ అనే నినాదంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శిక్షణలో ఉత్తములుగా నిలిచిన ఫ్లైయింగ్ ఆఫీసర్ హ్యాపీ సింగ్ ఫ్లైయింగ్ విభాగానికి గాను స్వోర్డ్ ఆఫ్ హానర్, ప్రెసిడెంట్ ఫ్లాగ్ అందుకున్నారు. గ్రౌండ్ డ్యూటీకి గాను ఫ్లైయింగ్ ఆఫీసర్ తౌఫీక్ రాజా ప్రెసిడెంట్ ఫ్లాగ్‌ను స్వీరించారు.

**అకట్టుకున్న వాయు విన్యాసాలు**

గ్రాడ్యుయేషన్ పరేడ్ సందర్భంగా నిర్వహించిన వాయు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారత వాయుసేన అమ్ములపొదిలో కీలకమైన యుద్ధ విమానం సుఖోయ్ 30 ఎంకెఐతో పాటుగా సూర్యకిరణ్ ఎయిరోబెటిక్ టీమ్, సారంగ్ హెలికాప్టర్‌లు, ఆకాశ గంగ పారాట్రూపర్‌లు, ఎయిర్ వారియర్స్ విన్యాసాలు అకట్టుకున్నాయి. ఆకాశగంగ పారాట్రూపర్లు ఎస్.ఎస్ దత్తా నేతృత్వంలో సుమారు నాలుగు వేలు అడుగులు ఎత్తులో డోర్నియర్ విమానం నుంచి పరేడ్ నిర్దేశిత ప్రాంతంలోకి కచ్చితత్వంతో దిగడం జరిగింది. ఎయిర్ వారియర్స్ డ్రిల్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. టన్నెల్, ఇంక్లైయిన్, డబ్ల్యూ ఫార్మేషన్, రోమ్‌బస్ తదితర డ్రిల్స్ వారి శిక్షణకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయి. సారంగ్ ఎయిరోబెటిక్ హెలికాప్టర్ బృందం ఆకాశ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఇండియా, డైమండ్, డాల్ఫిన్, లెవెల్ క్రాస్ తదితర ఆకృతులను ఆవిష్కరించాయి. ఆసియా దేశాలులో మొట్ట మొదటి ప్రపంచ ప్రఖ్యాత సూర్యకిరణ్ టీమ్ నీలాకాశంలో అద్భుతాలనే సృష్టించాయి. గంటకు 500 నుంచి 1000 కిలీమీటర్లు వేగంతో 9 సూర్యకిరణ్‌లు చేసిన విన్యాసాలు ద్వారా ప్రేక్షకులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. గ్రూప్‌కెప్టెన్ ధిల్లోన్ నాయకత్వంలో లూప్, డైమండ్, విక్టరీ, తేజస్, బాత్ క్రాస్, డిఎన్ఎ తదితర విన్యాసారాలు ప్రదర్శించడం జరిగింది. అఖరిగా అరవీర భయంకరమైన సుఖోయ్ యుద్ధ విమానం ఆకాశంలో గర్జన చేసింది. సుఖోయ్ నుంచి వచ్చే శబ్దానికి పరేడ్ దద్దరిల్లింది. వింగ్ కమాండర్ అతుల్ యాంకీ నేతృత్వంలో జరిగిన విన్యాసం పరడ్‌కు హైలెట్ అని చెప్పాలి.

# ఐదారుసార్లుఫోన్ చేసినా ఇఎన్సీ స్పందించలేదు

## సిఎస్‌కు లేఖ ద్వారా కోరిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్15:** వికారాబాద్ జిల్లాలోని కోటిపల్లి వాగు ప్రాజెక్టు మరమ్మతులు,ఆధునీకరణ అంచనాల వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి చర్చించేందుకు ఇంజనీర్ ఇన్ చీఫ్‌కు ఫోన్ చేస్తే స్పందించలేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గత నెలలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి లేఖ రాశారు. ప్రోటోకాల్ నిబంధనలు అనుసరించి ఈఎన్సీపై చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. దీనిపై వివరణ కోరుతూ సిఎస్ నుంచి నీటిపారుదల శాఖకు తాజాగా లేఖ అందినట్లు సమాచారం. దీంతో ఆ విషయం అటు ప్రభుత్వంలో,ఇటు నీటిపారుదల శాఖలో చర్చనీయాంశంగా మారింది. వికరాబాలో కోటిపల్లి వాగు 1967లో నిర్మించారు. దీని కింద 10వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటి వరక పూర్తి స్థాయి మరమ్మతులు లేవు,కట్ట,కాలువలు,తూములు,డిస్ట్రిబ్యూటరీలు దెబ్బతిన్నాయి. ప్రాజెక్టు ఆధునీకరణలో భాగంగా సీసీ లైనింగ్,పూడికతీత,ఇదర పనులు కలిపి మొత్తం రూ.110 కోట్లు మంజూరు చేయాలంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రభుత్వానికి లేఖ రాశారు. హైదరాబాద్ సీఈ అంతే మొత్తానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపగా ఫైల్‌ను పరిశీలించిన ఈఎన్సీ అనిల్‌కుమార్ పూడిక తొలగింపు,సీసీ లైనింగ్ పనులను తొలగించి రూ,64.20 కోట్లకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించారు. క్షేత్ర స్థాయి,సాంకేతిక పరిశీనలు లేకుండానే ప్రతిపాదనలు రూపొందించారని ఇంజనీర్లకు మెమో ఇచ్చారు. పనుల తొలగింపుపై స్పీకర్... సిఎస్‌కు లేఖ రాశారు. హైడ్రోగ్రాఫిక్ సర్వే నివేదిక 2009 ప్రకారం ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 1.50 టిఎంసీల నుంచి ఒక టిఎంసికి పడిపోయింది. దీనివల్ల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. సీసీ లైనింగ్ దెబ్బతింది. ప్రతిపాదిత పనులు ఎందుకు తొలగించారని తెలుసుకునేందుకు ఈఎన్సీ ఐదారుసార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. ఈ నేపథ్యంలో ప్రోటోకాల్ నిబంధనలు అనుసరించి ఈఎన్సీపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 16-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
దశమి తె.4.44,
హస్త ఉ.11.12,
వర్జ్యం రా.8.04-9.51.
దు.సా.5.01-5.54,
శుభ సమయం : ఉ.8.00-8.30,
సా.7.00-7.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఋణవత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు.

**మిథునం:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి.

**సింహం:** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** బంధువుల నుండి ధనలాభం పొందుతారు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**వృశ్చికం:** భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు. శ్రమధికం. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**కుంభం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లోయలో పడిన టెంపో

>> పోలీసులు వెంటనే ఆప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరంచేసారు. రోడ్డుపక్కన నిలుచుని ఉన్నవారికి కూడా ఈప్రమాదంలో గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి మాట్లాడుతూ ఇది అత్యంత విచారకరమని, జిల్లామేజిస్ట్రేట్‌ను విచారణకు ఆదేశించామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయినవారిని రిషీకేష్ ఎయిమ్స్‌కు విమానంలో తరలించినట్లు అధికారులు తెలిపారు. మృతులు, క్షతగాత్రులు అందరూ కూడా ఢిల్లీ శివార్లలోని నోయిడాకు చెందినవారేనని తేలింది,

# 755 వైద్య, ఆరోగ్య ఉద్యోగాల భర్తీకి సిద్ధం

>> అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుగానూ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు(ఎంహెచ్‌ఎస్ ఆర్‌బి) త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పిహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. అలాగే,వివిధ ఆసుపత్రుల్లో రోగులకు సేవలు అందించే స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్‌ఎస్ ఆర్‌బి నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు,విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. ప్రతి వర్షాకాలంలో రాష్ట్రంలో డెంగీ,ఇతర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

## SINGAM KUIL WHITE SATURDAY

DrawDate on:15/06/24

**DAY - SINGAM SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 491701

2nd Prize Rs.7000/- 99798

3rd Prize Rs.3500/-
00684 12504 22348 24511 25602
54824 71313 76122 78397 89902

4th Prize Rs.200/-
0186 0386 1547 1637 2978 3030 3109
7519 8847 9443

5th Prize Rs.100/-
0361 3710 3731 4746 4891 6000 6283
6314 6445 8905

6th Prize Rs.50/-
0415 1761 3170 5055 6105 7497 8997
0441 1853 3396 5088 6192 7536 9041
0530 1890 3400 5099 6218 7567 9095
0585 1910 3408 5120 6279 7569 9099
0607 1960 3454 5347 6305 7586 9191
0720 2080 3767 5362 6421 7946 9395
0876 2243 3836 5381 6524 8198 9516
1114 2560 4232 5645 6553 8404 9768
1265 2608 4348 5699 6571 8634 9786
1358 2618 4502 5764 6654 8652 9840
1389 2926 4518 5820 6790 8773
1561 2927 4599 5943 6905 8846
1605 2969 4689 5958 6917 8850
1627 3127 4833 5993 7165 8852
1664 3143 4994 6022 7218 8958

**DAY - KUIL SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 454205

2nd Prize Rs.7000/- 18076

3rd Prize Rs.3500/-
02439 27446 32648 43002 44012
46800 53571 73672 76957 99713

4th Prize Rs.200/-
0145 2292 4396 6685 6872 7143 7833
8078 9754 9825

5th Prize Rs.100/-
0083 1557 2722 5628 6560 6924 7785
8728 9094 9870

6th Prize Rs.50/-
0023 1376 2673 4164 5571 6689 8562
0124 1607 2725 4166 5603 6827 8581
0178 1635 2811 4352 5657 6895 8892
0269 1788 2968 4391 5688 7083 8947
0372 1888 2979 4400 5729 7113 8951
0395 1890 3010 4449 5733 7134 9006
0587 1924 3028 4683 5826 7273 9106
0625 2079 3266 4704 5896 7339 9240
0657 2089 3310 4735 5980 7615 9275
0749 2191 3501 4795 6076 7663 9983
0765 2194 3559 4894 6167 7947
0864 2272 3603 4984 6250 8044
0906 2471 3646 5251 6254 8112
1172 2479 3716 5332 6342 8328
1290 2599 3918 5549 6561 8516

## ROSA DEAR DIAMOND SATURDAY

DrawDate on:15/06/24

**DAY - ROSA SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 136929

2nd Prize Rs.7000/- 23118

3rd Prize Rs.3500/-
05510 15258 20350 22051 43540
58250 68763 72522 78052 89393

4th Prize Rs.200/-
0627 1274 3089 3513 4938 5163 7365
7664 8364 8469

5th Prize Rs.100/-
1516 1966 2681 3099 4919 5246 6193
7001 7846 7954

6th Prize Rs.50/-
0272 1263 2538 4378 6214 7853 9207
0311 1292 2619 4437 6368 7927 9224
0345 1303 2958 4443 6729 8101 9306
0396 1343 3396 4459 6752 8195 9328
0409 1476 3182 4594 6877 8221 9394
0439 1520 3228 4662 7017 8283 9490
0467 1688 3305 5159 7143 8462 9613
0531 1818 3395 5284 7205 8637 9735
0587 1836 3446 5356 7232 8652 9750
0626 2106 3465 5384 7292 8660 9893
0859 2146 3575 5502 7391 8770
0871 2213 3750 5919 7394 8866
1055 2433 3826 6006 7572 8886
1213 2441 3897 6156 7575 9019
1241 2530 4052 6200 7713 9183

**DAY - DEAR SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 169493

2nd Prize Rs.7000/- 11683

3rd Prize Rs.3500/-
17175 21602 24711 29846 40237
51679 61278 87357 89983 99097

4th Prize Rs.200/-
0738 0743 1029 3518 6437 7244 7640
8003 8097 8282

5th Prize Rs.100/-
4538 6006 6047 6443 7326 7724 8349
9273 9583 9819

6th Prize Rs.50/-
0115 0974 2735 4518 6111 7638 9049
0173 0990 2884 4521 6116 7717 9087
0350 1294 3060 4568 6157 7903 9094
0396 1541 3445 4579 6455 8016 9166
0437 1790 3450 4668 6539 8058 9198
0438 1814 3499 4978 6737 8143 9458
0473 1816 3707 4980 6792 8227 9477
0511 1912 3896 5092 6867 8256 9667
0517 1997 3931 5321 6947 8262 9759
0599 2125 3991 5393 6993 8267 9905
0652 2174 4020 5439 7004 8552
0673 2353 4185 5444 7256 8722
0742 2405 4375 5921 7334 8842
0760 2511 4390 5951 7380 8983
0957 2624 4406 6021 7610 9031

## THANGAM VAIRAM SKILL SATURDAY

DrawDate on:15/06/24

**DAY - THANGAM SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 242136

2nd Prize Rs.7000/- 74113

3rd Prize Rs.3500/-
06543 11572 17249 17480 38953
47796 64395 66650 67636 83832

4th Prize Rs.200/-
0512 0599 0610 1480 2649 2735 4305
4721 6116 6968

5th Prize Rs.100/-
0845 1495 1680 1687 1767 2312 2397
6271 8519 9138

6th Prize Rs.50/-
0097 1150 2476 3813 6263 7564 8807
0127 1362 2613 4261 6404 7590 9064
0240 1450 2823 4370 6507 7694 9116
0285 1563 2849 4434 6508 7704 9131
0598 1610 2862 4518 6594 7840 9212
0649 1619 2865 4534 6612 7991 9259
0673 1746 2879 4543 6647 8199 9373
0685 1830 2981 4700 6774 8314 9427
0777 1834 3247 4734 6789 8337 9476
0902 1918 3390 4827 7023 8412 9656
0923 1937 3435 4839 7118 8567
0943 2070 3475 4983 7272 8580
0970 2224 3480 5078 7398 8597
1061 2233 3516 5081 7508 8607
1096 2280 3677 5594 7527 8699

**DAY - VAIRAM SERIES Dr No:102**

1st Prize Rs.50000/- 351857

2nd Prize Rs.7000/- 56766

3rd Prize Rs.3500/-
18966 37326 37796 60400 71382
72852 78672 81540 96009 99695

4th Prize Rs.200/-
0283 3566 3645 4256 5085 6316 6950
6979 7820 8048

5th Prize Rs.100/-
1360 4012 4319 4573 5261 6042 6283
7264 8522 9148

6th Prize Rs.50/-
0040 2142 3292 5118 6104 7428 8789
0053 2218 3308 5218 6133 7607 8827
0113 2305 3316 5236 6189 7729 8911
0199 2338 3429 5281 6210 7788 9026
0517 2351 3495 5467 6213 7879 9058
0690 2415 3580 5637 6294 7931 9162
1096 2721 3671 5659 6486 7962 9191
1116 2792 3697 5771 6570 7970 9590
1560 2823 4342 5829 6658 8045 9639
1588 2924 4432 5842 6688 8221 9729
1612 2938 4551 5896 6936 8409
1692 2963 4584 5904 7048 8412
1699 3026 4630 5911 7056 8476
1826 3037 4707 5969 7062 8576
1829 3108 4967 6073 7122 8758

## NALLANERAM MANI SKILL SATURDAY

DrawDate on:15/06/24

**DAY - NALLANERAM SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 898242

2nd Prize Rs.7000/- 49746

3rd Prize Rs.3500/-
04636 05400 11394 28740 28867
36203 71611 89466 90122 97057

4th Prize Rs.200/-
0497 1615 3694 5188 6252 7112 8032
8171 8245 9881

5th Prize Rs.100/-
0862 1610 1842 4657 8244 8987 9173
9360 9809 9849

6th Prize Rs.50/-
0007 1796 2915 4271 5747 7355 8811
0092 1896 2976 4298 5835 7376 8906
0186 1945 3063 4339 5912 7405 9120
0423 1975 3134 4422 5956 7700 9167
0456 1980 3163 4446 5959 7707 9183
0766 2034 3173 4519 6140 7907 9193
0867 2200 3204 4587 6145 7965 9398
0877 2223 3240 5030 6243 8067 9531
0959 2361 3460 5051 6245 8167 9589
0967 2421 3464 5062 6692 8399 9600
0977 2531 3545 5304 6820 8414
1047 2680 3591 5313 6865 8428
1342 2751 3646 5335 6923 8624
1357 2754 3917 5477 6977 8631
1385 2901 3936 5603 7347 8771

**DAY - MANI SERIES Dr No:102**

1st Prize Rs.50000/- 527945

2nd Prize Rs.7000/- 09315

3rd Prize Rs.3500/-
28911 39602 46641 48860 50765
67385 75025 77837 83139 90989

4th Prize Rs.200/-
0273 0461 0803 1251 2131 2419 4882
7672 8700 9660

5th Prize Rs.100/-
2568 4069 5105 5290 5507 5750 7791
8224 8260 8976

6th Prize Rs.50/-
0344 1198 2687 4415 6496 7733 9359
0360 1334 3202 4443 6525 7952 9360
0464 1545 3475 4975 6568 8045 9563
0491 1561 3561 5037 6619 8096 9645
0565 1652 3615 5044 6621 8319 9668
0609 1682 3622 5135 6721 8334 9670
0614 1690 3637 5276 6883 8424 9769
0640 2095 3884 5528 6900 8490 9834
0751 2099 3907 5742 7402 8507 9841
0754 2132 3917 5937 7425 8666 9950
0969 2200 3975 6100 7463 8670
0979 2444 3986 6190 7505 8798
1133 2534 4037 6206 7550 8895
1156 2538 4133 6334 7645 8945
1183 2652 4362 6450 7667 9336

## KUMARAN VISHNU WAVE SATURDAY

DrawDate on:15/06/24

**DAY - KUMARAN SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 639939

2nd Prize Rs.7000/- 75912

3rd Prize Rs.3500/-
03102 19073 23587 28168 34295
34386 58380 61912 66174 81469

4th Prize Rs.200/-
0026 1850 2230 2423 4422 6516 6712
7712 8973 9911

5th Prize Rs.100/-
0737 2663 3011 4689 5212 9036 9277
9487 9570 9746

6th Prize Rs.50/-
0049 1738 3351 4744 6214 8134 9501
0112 1782 3404 4757 6366 8336 9525
0227 1830 3471 5104 6459 8343 9696
0346 1887 3512 5107 6519 8364 9774
0468 2007 3521 5201 6598 8509 9833
0494 2086 3564 5251 6708 8624 9849
0593 2278 3857 5299 6848 8869 9858
0601 2453 3908 5323 7116 8994 9885
0618 2497 4136 5605 7170 9111 9961
1035 2636 4139 5624 7348 9118 9984
1168 2660 4407 5653 7378 9121
1233 2670 4460 5833 7824 9208
1236 2808 4489 5868 7892 9215
1381 3089 4591 5954 8047 9240
1448 3260 4702 5973 8093 9262

**DAY - VISHNU SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 336844

2nd Prize Rs.7000/- 67571

3rd Prize Rs.3500/-
03194 07292 28371 30684 32720
34972 56653 69475 92829 94621

4th Prize Rs.200/-
0010 0666 3275 4466 5046 6541 9346
9664 9719 9845

5th Prize Rs.100/-
0468 0942 1353 1786 1812 3516 6831
7386 9201 9508

6th Prize Rs.50/-
0634 1861 3608 5326 7038 7747 9035
0636 1874 3645 5352 7117 7874 9149
0644 1929 3688 5364 7154 7953 9283
0760 1973 3829 5389 7186 7980 9299
0795 1995 4040 5505 7298 8064 9323
0860 2017 4100 5524 7429 8318 9454
0998 2136 4188 5579 7448 8358 9490
1042 2168 4412 5758 7493 8494 9748
1223 2357 4445 5760 7603 8740 9944
1492 2473 4646 6044 7607 8759 9958
1512 2551 5178 6355 7619 8760
1599 2619 5223 6633 7626 8841
1631 2896 5261 6753 7645 8886
1655 3068 5295 6860 7659 8953
1692 3210 5322 6992 7746 8975

## SWARNALAXMI LION GOLD SATURDAY

DrawDate on:15/06/24

**SWARNALAXMI SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 574533

2nd Prize Rs.7000/- 96213

3rd Prize Rs.3500/-
17273 28284 39358 39574 41875
52996 63212 74887 85593 96825

4th Prize Rs.200/-
0121 1543 4967 5282 5404 5467 5843
5989 6718 9952

5th Prize Rs.100/-
0192 0707 2058 3116 4182 4491 5834
6917 8263 9654

6th Prize Rs.50/-
0075 1469 2658 4422 5924 7335 9071
0190 1542 2711 4453 6262 7342 9159
0207 1585 2750 4625 6350 7406 9195
0213 1604 2849 4644 6415 7492 9243
0241 1619 2983 4719 6500 7606 9457
0361 1729 3063 4834 6592 7800 9515
0362 1738 3064 4907 6614 7968 9572
0776 1770 3065 5193 6615 8438 9638
0829 1938 3182 5223 6645 8449 9792
0846 2046 3191 5259 6911 8492 9821
0905 2278 3386 5265 7049 8642
1050 2376 3402 5716 7101 8648
1226 2398 3415 5786 7133 8751
1276 2399 3593 5820 7158 8813
1425 2642 3865 5832 7326 8848

**DAY - LION SERIES Dr No:102**

1st Prize Rs.50000/- 449632

2nd Prize Rs.7000/- 84324

3rd Prize Rs.3500/-
16385 27105 38482 49515 49821
51129 62809 73431 84861 95968

4th Prize Rs.200/-
0039 1225 2537 5117 5177 7045 7289
7312 8677 8763

5th Prize Rs.100/-
0288 0934 1165 1858 4126 4193 6269
7302 7583 9813

6th Prize Rs.50/-
0009 1342 3092 4417 5823 7397 9004
0145 1446 3159 4703 5990 7530 9071
0320 1478 3269 4746 5995 7531 9093
0357 1579 3490 5024 6037 7532 9245
0368 1652 3494 5047 6344 7534 9355
0380 1772 3552 5063 6400 7603 9526
0429 1875 3632 5069 6508 7606 9947
0453 2136 3680 5127 6510 7812 9963
0789 2167 3853 5167 6541 7855 9983
0859 2475 3878 5168 6896 8000 9995
0967 2545 3987 5219 6976 8201
1182 2642 4049 5339 7145 8503
1232 2791 4113 5394 7187 8516
1239 2931 4396 5486 7259 8833
1272 3033 4402 5752 7379 8922

# మైక్రో ఇరిగేషన్ బకాయిలు రూ.97 కోట్లు విడుదల

## ఉద్యాన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



శనివారం సచివాలయంలో ఉద్యాన శాఖ అధికారులు, మైక్రో ఇరిగేషన్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రం లో డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), తుంపర సేద్యం నిమిత్తం ప్రైవేటు సంస్థలతో పాటు, అంతర్ పంటలు, ఎరువుల యాజమన్యాలకు గాను చెల్లించాల్సి న పెండింగ్ బకాయిలు నిమిత్తం 97 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు ఉద్యాన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సచివాలయంలో శనివారం మంత్రితో ఉద్యాన శాఖ అధికారులు, మైక్రో ఇరిగేషన్ సంస్థల ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత రెండు సంవత్స రాల కాలంగా గత ప్రభుత్వం రాయితీలు విడుదల చేయక పోవడం వల్ల ఆయిల్ పామ్ తోటల విస్తరణ అనుకున్నంత మేర జరగ లేదన్నారు. అదే విధంగా కంపెనీలు కూడా బకాయిలు కారణంగా రైతులకు సకాలంలో డ్రిప్ ఇరిగేషన్ పరికరాల యూనిట్లను ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఈ విషయం తమ దృష్టికి రావడంతోనే రైతుల ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకుని పాత బకాయిలను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో రైతులకు ఇబ్బందులు కలుగ కుండా డ్రిప్ యూనిట్లను ఎప్పటికప్పుడు ఇన్‌స్టలే షన్‌తోపాటు, వాటి ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని సూచిం చారు. పామాయిల్ తోపాటు, పండ్లు, కూరగాయలు తదితర వాటి సాగును ప్రోత్స హించేందుకు తగినచర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడించారు.

# జి7 కూటమి సదస్సు నుంచి భారత్ చేరుకున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జూన్ 15:** ఇటలీలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశానికి హాజరయిన భారత ప్రధాని నరేంద్రమోడీ తన పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకున్నారు. ఇటలీపర్యటనలో జి7 దేశాల ఔట్‌రీచ్ సదస్సుకు హాజరయిన మోడీ వివిధ దేశాధినేతలతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ తదితరులతో అనేక అంశాలపై చర్చలు జరిపారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోడీని ఆహ్వానించడం వేగంగా ఎదుగుతున్న చైనాను ఎదుర్కొనడానికి పశ్చిమదేశాల ప్రణాళికల్లో భారత్‌కు ప్రముఖ స్థానం లభిస్తున్నదనడానికి సూచనగా ఉంది. భారత్‌తోపాటు 11 అభివృద్ధిచెందుతున్న దేశాధి నేతలను కూడా జి7 కూటమి సదస్సుకు ఆహ్వానిం చారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోడీచేపట్టిన మొదటి విదేశీ పర్యటన కాగా ఇటలీమూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మొదటి విదేశీ పర్యటన కావడంతో ప్రపంచ దేశాల అధినేతలు అభినందించారు. అపులియాలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశం చాలా ఉపయోగకరంగా ఉంది. ప్రపంచ నేతలతో కలిసి మాట్లాడి చాలా అంశాలపై చర్చలు జరిపాం. గ్లోబల్ కమ్యూనిటీకి ప్రయోజనం చేకూర్చే ప్రభావవంతమైన పనరిష్కారాలు రూపొం దించు కోవడం, భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపం చాన్ని నిర్మించడం మా లక్ష్యం అన్నారు. ఇటలీ ప్రజలు ప్రభుత్వం వారి సాదర ఆతిథ్యానికి ధన్యవాదాలు అంటూ తన పోస్టులో వివరించారు.

# నేడు సివిల్స్-2024 ప్రిలిమ్స్ పరీక్ష

## ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 పరీక్ష

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** దేశంలోని అత్యున్నత పోస్టులైన ఐఏఎస్, ఐపీఎస్ పోస్టులతోపాటు గ్రూప్-ఏ, గ్రూప్-బీ పోస్టుల భర్తీ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించనున్న సివిల్స్-2024 ప్రిలిమ్స్ పరీక్ష నేడు(జూన్ 16.. ఆదివారం) దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నారు. పరీక్ష ఉదయం పేపర్-1ను, మధ్యాహ్నం పేపర్-2ని నిర్వహించనున్నారు. దేశంలోని 1056 సివిల్ సర్వెంట్స్ పోస్టులకు యూపీఎస్సీ ఫిబ్రవరిలో నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మే 26న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహిం చాలని మొదటి నిర్ణయించినప్పటికీ.. దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే 26 నుంచి జూన్ 16కి మార్చారు. దేశ వ్యాప్తంగా సుమారు 6.50 లక్షల మంది సివిల్స్-2024కి దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50 వేల నుంచి 60వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పేప ర్- 1 జనరల్ స్టడీస్ పరీక్షను నిర్వహిం చనున్నారు. మధ్యా హ్నం 2.30 గంటల నుంచి సా యంత్రం 4.30 గంటల వరకు పేపర్- 2 జనరల్ స్టడీస్ ఆప్టిట్యూడ్ పరీ క్షను నిర్వహించ ను న్నారు. పరీక్షకి అర గంట ముందుగానే ప రీక్షా కేంద్రం గేట్లను మూసి వేయ నున్నా రు. అభ్యర్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్షా కేం ద్రానికి వెళ్లాల్సి ఉంటుంది.

# చిన్నారులను చిదిమేస్తున్న మానవమృగాలు

## సభ్యసమాజం తలదించుకునేలా వికృత చేష్టలు

### పెచ్చుమీరుతున్న అమానుష ఘటనలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :** రాష్ట్రంలో రెండు రోజుల వ్యవధిలో చిన్నారులపై జరిగిన లైంగిక దాడులు, ఓ బాలిక హత్య యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని విషాదంలోకి నెట్టివేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఈ నెల 12న 9ఏళ్ల మైనర్ బాలికపై ఓ ఔట్‌సోర్సింగ్ ప్రభుత్వ ఉద్యోగి లైంగిక దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం వెలుగుచూసే లోపే పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో ఇదే గురువారం అర్ధరాత్రిచిన్నారిపై లైంగికదాడి, హత్య ఘటన వెలుగుచూడటం మానవజాతి మొత్తం సిగ్గుపడేలా చేసింది. తల్లిదండ్రులతో నిద్రిస్తున్న చిన్నారిని కనీసం కనికరం లేకుండా ఓ దుర్మార్గుడు తన చిన్నపాటి ఆనందం కోసం అత్యంత దారుణంగా అత్యాచారం చేయడంతో పాటు జరిగిన సంఘటన ఏమిటో కూడా కనీస అవగాహన లేని చిన్నారిని గొంతు నులిమి హత్యచేయడంపై సమాజం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. మణుగూరులో జరిగిన సంఘటన కూడా ఇంచుమించు ఈ స్థాయిలోనే అత్యాచార యత్నం జరిగినప్పటికీ చిన్నారి అరుపులతో మేల్కొన్న సమాజం నిందుతుని వెంట పడేసరికే పారిపోయాడు. అయినప్పటికీ సంఘటన పోలీసుల దృష్టికి వెళ్లడంతో సదరు మానవమృగాన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. మైనర్లపై జరుగుతున్న ఈ ఆకృత్యాలకు మద్యం ఒక్కటే కారణం కాదని సోషల్‌మీడియాలో విస్తృతంగా చిన్నారులపై అసభ్య వీడియోలు చిత్రిస్తూ రేటింగ్‌ల కోసం పాల్పడుతున్న పలు సంస్థల పైశాచిన ఆనందమే ఇందుకు కారణమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియంత్రణలేని మద్యం అమ్మకాలు, చట్టాల పరుదులు దాటి సామాజిక మాధ్యమాల్లో అసాంఘీక కార్యకలాపాలకు మీడియాలో వ్యాప్తి చెందుతున్న వీడియోల ప్రభావం తీవ్రంగా ఉందని సామాజికవేత్తలు ఆవేదన వ్యక్తం చేశారు. జనావాసాల మధ్యలో గల్లీగల్లీలో రాత్రిపగలు తేడా తెలియకుండా 24గంటల పాటు మద్యం అమ్మకాలు సాగుతుండడంతో అతిగా మద్యం సేవించి తమను తాము మర్చిపోతున్న స్థితిలో కామాంధులు ఇటువంటి ఆకృత్యాలకు కారణమవుతున్నట్లు జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వాలు చిన్నారులపై జరుగుతున్న ఈ ఘటనలపై కఠిన చట్టాలు తీసుకురావాలని, సత్వర న్యాయంతోటే ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా పలువురికి గుణపాఠం నేర్పినట్లవుతుందని బాధిత కుటుంబాలు పేర్కొంటున్నాయి.

# బిఆర్ఎస్ పాలనలో 36 మంది విద్యార్థుల మృతి

## బడులు మూసేసి బార్లు తెరిచారు

### టిపిసిసి అధికారప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ బడుల ముఖ్యంగా గురుకులాల పరిస్థితి దయనీయంగా ఉండేదని గడచిన పదేళ్ళలో రెసిడెన్షియల్ పాఠశాల హాస్టల్‌లో 36 మంది విద్యార్థులు మృతిచెందారని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆవేదనచెందారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బడులు మూసేసి బార్లు తెరిచి తెలంగాణను తాగుబోతుల అడ్డాగా మార్చినారని చనగాని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలనమొదలైందని పేద విద్యార్థులు విద్యకు కుటుంబానికి దూరం కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ప్రభుత్వ బడులను ప్రోత్స హించేలా ప్రణాళిక చేస్తున్నారని చనగాని దయాకర్ తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలక దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దేందుకు సింఎం కృషిచేస్తున్నారని అన్నారు. కెసిఆర్ విద్యను నిర్వీర్యంచే చేశారు ఏనాడు విద్యాశాఖ అధికారులతో సమీక్ష చేయలేదు ప్రభుత్వ విద్యను పాతరేసి కార్పొరేట్ విద్యను ప్రోత్స హించారు పేదపిల్లల ఉసురు తగిలి ఓటిమిపాలైనాడు కెసిఆర్ అని ఆయన అభివర్ణించారు.

# కెసిఆర్ చట్టబద్ధ కమిషన్‌నే తప్పు పడతారా?

## మాజీ సిఎం సహా బాధ్యులను అరెస్టుచేసి వాస్తవాలను ప్రజల ముందుంచాలి

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ చేస్తున్న జస్టిస్ నర్సింహారెడ్డిని అవమానించేలా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాత పూర్వకంగా ఇచ్చిన వివరణ ఆయన అహంకార పూరిత వైఖరికి ఇది నిదర్శనం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన కెసిఆర్‌కి రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా నియమించిన కమిషన్‌కు కనీస గౌరవం ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన నర్సింహారెడ్డి విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై విచారణ చేస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేస్తే వాస్తవాలను ముందుంచాల్సిన కెసిఆర్ ఆ కమిషన్‌నే అవమాన పరిచేలా లేఖ రాయడం క్షమించరానిది అన్నారు. తెలంగాణ ప్రజలు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో చీ కొట్టి ఓడించినా కెసిఆర్‌లో అహం కారం తగ్గలేదన్నారు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్న కెసిఆర్ వాదనలో పస ఉంటే న్యాయస్థానానికి ఎందుకు వెళ్లలేద న్నారు. కోర్టులో తన వాదనలను ఎందుకు వినిపించలేద న్నారు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అనేక అక్రమాలపై జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ తన దృష్టికి వచ్చిన సమాచారం ఆధారంగా వివిధ రూపాలలో క్రాస్ ఎగ్జామిషన్ చేస్తుందన్నారు. అందులో భాగంగా అంతర్గంగా, బహిరంగంగా విచారణ చేసే అధికారం ఆ కమిషన్‌కు ఉందన్నారు. దీన్ని తప్పుపట్టడం హాస్యాస్పదం అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ తన లేఖలో తెలంగాణ బిడ్డ జస్టిస్ నర్సింహారెడ్డి అని సంబోదిస్తూనే ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా పేర్కొనడం దుర్మార్గం అన్నారు. చేసిన తప్పు లను, అవినీతి, అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకు కెసిఆర్ ఎందాకైనా వెళ్తారనేదానికి ఈ ఉదంతం ఒక నిదర్శనం అన్నారు. ఆ నాడు ఎమ్మె ల్యేల కొనుగోళ్ల డ్రామా వ్యవహారం కోర్టు పరిధిలో ఉండగ మీడియా సమావేశం నిర్వహించి న్యాయ స్థానాలను ప్రభావితం చేసేందుకు ఇదే తరహాలో ఎదురు దాడి చేసి బిజెపిపై అబాండాలు మోపి రాజకీయ లబ్దిపొందాలనుకుని భావిస్తే కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడు తారా అంటూ అత్యున్నత న్యాయం స్థానం చివాట్లు పెట్టిన సంగతి మరిచిపోయినట్లు ఉన్నారన్నారు. కమిషన్ చైర్మన్‌ను తప్పుకోవాలంటూ బెదిరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలన్నారు. ఆ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్‌తో సహా విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం, గొర్రెల పంపిణీ స్కాంలో అవినీతిపరులందరిని అరెస్టుం చేయ డంతో పాటు వాస్తవాలను ప్రజల ముందుం చి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

# ఆదిలాబాద్‌లో ప్రభుత్వ టీచర్ హత్య

## ప్రియుడితో కలిసి హత్య చేయించిన భార్య



భార్య కుమారుడితో టీచర్ గజేందర్

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** ప్రియుడి మో జులోపడి ఓ ఇల్లాలు ప్రభు త్వ టీచర్‌గా వున్న భర్తనే దారుణంగా హత్య చేసిన ఉదంతమిది. భార్య ప్రియుడితోపాటు మరో ఇద్దరికి సుఫారి ఇచ్చినట్లు తేలింది. ఈ ఘటనపై విచారణ చేబట్టిన పోలీసులు భార్య తో పాటు ఆమె ప్రియుడు, మరో ఇద్దరిని అరెస్టు చేశారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలం నాగుల కొండకు చెందిన గజేం దర్ జైనథ్ మండలం కెనాల్ మేడిగూడలో ప్రభుత్వ టీచర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య విజయలక్ష్మీతోపాటు కుమారుడు వున్నారు. విజయలక్ష్మీ కొంతకాలగా మహేష్ అనే యువకు డితో వివాహేతర బంధం నెరుపు తోంది. ప్రియుడితో కలిసి షికార్లకు వెళ్లి ఫోటోలు దిగి వాటిని తన సెల్‌ఫోన్‌లో దాచుకుంది. వేసవి సెలవుల్లో భర్త ఇంట్లో నే వుండ డంతో విజయలక్ష్మి, ఆమె ప్రియుడు మహేష్ కలుసుకోవడం కష్టం కావడంతో భర్తను చంపే యాలని విజయలక్ష్మీ మహేష్‌కు చెప్పి. సుఫారి నేరగాళ్లను పుర మాయిం చింది. వారం రోజుల క్రితం గజేందర్ ఉద్యోగానికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో నిర్జన ప్రాంతంలో హత్య చేశారు. అనంతరం శవాన్ని పర్సు వాడ అనే ప్రాంతంలో నిర్జన ప్రదేశంలో పడవేశారు. ఆ తరువాత తన భర్త కనిపించడం లేదని విజయలక్ష్మి పోలీసులకు మరుసటి రోజున ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. ఈ నెల 12న పర్సు వాడ వద్ద గుర్తుతెలియని మృదేహం లభించగా ఇది గజేందర్‌దిగా తేలింది. దీని తరువాత విజయలక్ష్మీ ఏమీ తెలియనట్లు భర్త శవంపై పడి ఏడ్చింది. అయితే పోలీసులు గజేం దర్ అంత్యక్రియల తరువాత భిన్న కోణాల్లో విచారించారు. విజయలక్ష్మీ సెల్‌ఫోన్‌ను పరిశీలించగా ప్రియుడు మహేష్‌తో జరుపుతున్న బాగోతం వెలుగు చూసింది. మళ్లీ విచారించగా భర్తను ప్రియుడు మరో ఇద్దరితో కలిసి తానే హత్యచేశానని అంగీకరించింది. ఈ కేసులో అందరు నిందితులను శనివారం పోలీసులు అరెస్టుచేసి రిమాండుకు తరలించారు.

# ఊట్కూర్ హత్య కేసులో ఐదుగురికి రిమాండ్

## ఎస్పీ యోగేష్ గౌతమ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నిపొర్లలో సంచలనం సృష్టించిన దళిత కాలనీకి చెందిన సంజీవ్(28) హత్య కేసులో ఐదు మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేసులో ఇద్దరు నిందితులు చికిత్స పొందుతున్నారని, మిగతా ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే పటు ్టకుంటామని తెలిపారు. ఈ కేసు విషయంలో ఊట్కూర్ ఎస్సై శ్రీనివాసులు ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. చిన్నపొర్లలో దళితకాలనీకి చెందిన పెద్ద సవారప్ప, అతని కుమారుడు సంజీవ్(28) సోదరుడు చిన్న సవారప్ప మరదలు కవిత వారి పేరుపై ఉన్న పొలంలో విత్తనాలు విత్తేందుకు వెళ్లిన క్రమంలో వీరిపై దాయాదులు ఆశప్ప, చిన్నవెంకటప్ప, ఆటో సంజీవ్, శ్రీను, కిష్టప్ప, నట్టలప్పతోపాటు మరికొందరు రాళ్లు కర్రలతో దాడికి తెగబడడంతో చికిత్స పొందుతూ సంజీవ్ మృతిచెందిన సంగతి తెలిసిందే. సంజీవ్‌ను అత్యంత పాశవికంగా కర్రలతో కొడుతూ ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఈ విషయంపై సీరియస్ అయ్యారు. నిందితులను కఠినంగా శిక్షించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతటి వారినైనా ఉపేంక్షించేది లేదని తెలిపారు.



మృతిచెందిన చిరుతపులిని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

# నల్లమల్లలో చిరుతపులి మృతి

**అచ్చంపేట, జూన్ 15, ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలో చిరుతపులి మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఎఫ్ఆర్ఓ గురుప్రసాద్ వివరాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం శ్రీశైలం డ్యాం సమీపంలో శనివారం ఉదయం 7 గంటల సమయంలో ఒక చిరుత పులి రోడ్డుపైన చనిపోయిందని స్థానికులు అటవీశాఖ అధికారులకు తెలుపగా అటవీశాఖ అధికారులు శ్రీశైలం డ్యాం సమీపంలో ఉన్న రహదారి ప్రహరి గోడ ప్రక్కన ఒక సుమారు 8 నెలల మగ చిరుత పులి చనిపోయి ఉండటాన్ని గుర్తించారు. పులిని అటవీశాఖ అధికారులు ముందుగా ఏదైన వాహనం ఢీకొన్నదని అనుమానించినా చిరుతపులిని పూర్తిగా పరిశీలించడంతో చిరుత శరీరం, మెడభాగంపై గోళ్ల ఆనవాళ్లు గమనించారని, చిరుతపులి వేరే ఇతర అటవి జంతువుతో పోరాడి చనిపోయినట్లు నిర్ధారించారు. అదే విధంగా చిరుతపులి యొక్క గోర్లను దంతాలను పరిశీలించగా ఏ విధమైన నష్టము జరగలేదని, వెటర్నరి డాక్టర్‌ను సంప్రదించి పోస్టుమార్టంకు పంపించామని, పోస్టుమార్టం రిపోర్టులో చిరుత ఇతర జంతువులతో పోరాడి చనిపోయిందని నిర్ధారించి కళేబరాన్ని అటవీశాఖ అధికారులు దహనం చేశారు.

# మణిపూర్ సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

**ఇంఫాల్, జూన్ 15:** అత్యంతభద్రత కలిగిన సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మణిపూం రాజధాని ఇంఫాల్‌లోని సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ మంటలు ముఖ్య మంత్రి బీరేన్‌సింగ్ నివాసానికి సమీపంలోనే అలుముకున్నాయి. దీనితో భద్రతా బలగాలు వెంటనే అప్రమత్తం అయి మంటలను అదుపులోకి తెచ్చారు. నాలుగు ఫైర్‌ట్రక్కులను రప్పించి మంటలను అదుపుచేసామని ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపారు. అయితే మణిపూర్‌లో నెల కొన్న పరిస్థితుల దృష్ట్యా విద్రోహులు ఎవరైనా ఈకుట్రలకు పాల్పడ్డారా అన్నది తేల్చాల్సి ఉంది. కుకీ ఇన్పీ సివిల్ సొసైటీ గ్రూప్‌భవనం ఉన్న సమీపంలోనే ఈ సెక్రటేరియట్ కాంప్లెక్స్ ఉంది. ఈ కుకీ గ్రూప్‌తో పాటు చుర్‌చాంద్‌పూర్ కేంద్రంగా ఉన్న కుకీ గ్రూప్ కూడా స్వదేశీ గిరిజననాయకుల ఫోరమ్‌గా చెపుతున్న ఈ సంస్థలు రెండూ కూడా కుకీ ప్రాంతాలన్నింటికీ ప్రత్యేక పాలనా యంత్రాంగం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో జరిగిన హింసాకాండకు వారం లోపునే మరలా సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో భారీ ఎత్తున అగ్నిప్రమాదం జరగడం విద్రోహ కార్యకలాపాలే అయి ఉంటుందని బలంగా అనుమానిస్తున్నారు. మణిపూర్‌లోని జిరి బామ్ జిల్లా అసానసంకు సరిహద్దుల్లో ఉంటుంది. లోయలోని మైయిటీ తెగ, కొండప్రాంతంలోని హ మార్‌ట్రైబ్స్‌కు మధ్యలో ఈప్రాంతం ఉంటుంది.

# కూతురు ప్రేమపెళ్లి.. షాక్ ఇచ్చిన తల్లిదండ్రులు

## అత్తగారింటికి వెళ్లకుండా రోడ్డుపై గోడ కట్టారు!

### పోలీసులకు ఫిర్యాదు చేసిన కూతురు



రోడ్డుపై గోడ కట్టిన దృశ్యం

**శంకరపట్నం, ప్రభాతవార్త:** కూతురు ప్రేమ వివాహం చేసుకున్నదని కూతురు తల్లిదండ్రులు అత్తింటి వారికి షాక్ ఇచ్చారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఎరుడాపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం గాజుల మమత అదే గ్రామానికి చెందిన కనకం రత్నాకర్ 2023 ఫిబ్రవరి 16న ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ పెళ్ళి మమత కుటుంబానికి ఇష్టం లేదు. రత్నాకర్ ఎర్రడపల్లి గ్రామం నుండి వచ్చి కేశవపట్నంలో నివాసం ఉంటున్నాడు. రత్నాకర్ తల్లిదండ్రులు మాత్రం ఎర్రడపల్లి గ్రామంలోని నివాసంలో ఉంటున్నారు. మమత తల్లిదండ్రులు ఇంటి నుండే రత్నాకర్ ఇంటికి వెళ్ళాల్సి ఉండగా రత్నాకర్ కుటుంబ సభ్యులు ఆ దారి గుండా నడవకుండా మమత కుటుంబ సభ్యులు గత కొద్ది రోజుల క్రితం సిసి రోడ్డు పై ఇటుకలతో గోడ కట్టారు. దొడ్డిదారి గుండా నడుస్తున్నామని, తన ఇంటికి వెళ్ళేందుకు దారి లేకుండా ఇబ్బందులు పడుతున్నామని, తన తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం స్థానిక ఎస్ఐ లక్ష్మారెడ్డి సిబ్బందితో వెళ్లి విచారణ చేపట్టారు.

# కామారెడ్డిలో రోడ్డు ప్రమాదం : ఇద్దరు మృతి

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్ :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్రవాహనంపై రహదారిని దాటే ప్రయత్నం చేసే సమయంలో శనివారం ఈ ఘటన జరిగింది. పెద్దకొడపగల్ మండలం బేగంపూర్ గేటు వద్ద మానేపూర్ గ్రామానికి చెందిన రియాజుద్దీన్, శాంతాపూర్ గ్రామా నికి చెందిన శివరాంలు ద్విచక్ర వాహ నంపై రోడ్డు దాటే ప్రయ త్నం చేశారు. ఈ సమయంలో హైదరా బాద్ వైపు నుంచి వేగంగా వస్తున్న కారు వీరిని ఢీకొంది. బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల బంధువులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకోవడం ఉద్రిక్తత ఏర్పడింది. స్థానిక ఎస్ఐ కోనారెడ్డి, పిట్లం ఎస్ఐ నీరేష్, బిచ్కుంద ఎస్ఐ, మద్నూరు పోలీసు స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకుని పరిస్థితి చర్యలు తీసుకున్నారు. ఆందోళనకు దిగిన వారితో పోలీసులు చర్చలు జరిపారు

RailTel Corporation of India Limited
(A Govt. of India Undertaking)
CIN No. L64202DL2000GOI107905
VACANCY NOTICE
No. RCIL/2024/P&A/02/SR Dt:14.06.2024
RailTel, Southern Region invites applications from eligible candidates for "Engagement on Contractual Basis for Signaling & Ground Infra work for 4G-LTE Projects of RailTel". Detailed "Eligibility Criteria for Each Post given at Vacancy Notice" published at RailTel Website www.railtelindia.com. Addition/ Modification of Posts, Eligibility, If any will be updated at RailTel website only. Further, applicants are requested to check regular updates against this vacancy at RailTel website only.
Regional Office:1-10-39 to 44, 6A, 6th Floor, Gumidelli Towers, Begumpet Airport Road, Begumpet, Hyderabad – 500016

# మావోయిస్టుల చర్యలను విఫలం చేసిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన ములుగు ఎస్పీ శబరీష్



**ములుగుక్రైం, ప్రభాతవార్త :** నిషేధిత సీపీఐ(మావోయిస్టు) సభ్యులు మందుపాతర అమరుస్తుండగా పోలీసులు పట్టుకున్నారని ములుగు జిల్లా ఎస్పీ జిల్లా శబరీష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ .. తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలం తడపాల అటవీ ప్రాంతంలో నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకు చెందిన వెంకటాపురం – వాజేడు ఏరియా కమిటీ, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీలకు చెందిన సభ్యులు, మిలీషియా సభ్యులు కలిసి కర్రెగుట్టలపై తడపాల గ్రామాలకు వెళ్ళే కాలిబాట దారిలో మందుపాతరలను అమరుస్తున్న క్రమంలో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి పారిపోతుండగా గ్రహించిన పోలీసులు అప్రమత్తం అయ్యి ఇద్దరు మహిళలు, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని తెలియజేశారు. వారి వద్ద నుంచి ఒక డీబీబీఎల్ తుపాకీ, నాలుగు కిట్ బ్యాగులు, రెండు వాకిటాకీలు, ప్రేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ ఘటనలో వెంకటాపురం –వాజేడు ఏరియా కమిటీ డిప్యూటీ దళ కమాండర్ రీతా అలియాస్ భుద్రితో పాటు ఇద్దరు దళ సభ్యులు, ముగ్గురు మిలీషియా సభ్యులు ఉన్నట్లు, వారు మందుపాతరలను అమర్చడానికి చేసిన ప్రయత్నాన్ని పోలీసులు విజయవంతంగా అడ్డుకున్నారని పేర్కొన్నారు. పట్టుబడిన వారిలో వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీ దళ డిప్యూటీ కమాండర్ కారం భుద్రి అలియాస్ రీతా, పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి అలియాస్ మోతె, బెటాలియన్ సభ్యుడు సోడి విజయ్ అలియాస్ ఇడుమ, మిలిషియా సభ్యులు కుడం దస్రు, సోడి ఉర్ర, మడకం భీమా ఉన్నట్లు వివరించారు. వీరు పలు కేసులు ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టుప ఆర్టీలో పనిచేస్తున్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి, పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని, వారికి ప్రభుత్వం తరుపున పునరావాసం కల్పిస్తామని ఎస్పీ శబరీష్ పిలుపునిచ్చారు. అంతేకాక నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకు ప్రజలు ఎవరూ సహకరించవద్దని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, ములుగు జిల్లా
టెండర్ ప్రకటన
Rc.No.A1/Tenders/36/2024 తేది: 16.06.2024
2024-2025 విద్యా సంవత్సరమునకు గాను ములుగు జిల్లా పరిధిలో గల 03 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు/కళాశాలలు (బాలికలు-01) ములుగు, బాలురు-02 జాకారం మరియు ఏటునాగారం ఎట్ మల్లంపల్లి) నందు ఆహార పదార్థాలు (కిరాణం, కూరగాయలు మరియు పండ్లు, కోడిగుడ్లు, చికెన్ మరియు మటన్, క్యాటరింగ్ సర్వీసు, ల్యాబ్ మెటీరియల్ మరియు స్టేషనరీ సామాగ్రి కొనుగోలు నిమిత్తం అర్హత డీలర్లు మరియు వ్యక్తుల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. క్ర.సం.1 నుండి 7లకు: ఐటమ్ పేర్లు మరియు 2024-25 బయానా రేట్లు అప్‌గ్రేడెడ్ ఇన్‌స్టిట్యూషన్: 1) ఆహార పదార్థాలు-1,50,000/-, 2) పండ్లు/కాయగూరలు-1,00,000/-, 3) చికెన్/మటన్-1,00,000/-, 4) గుడ్లు-50,000/-, 5) క్యాటరింగ్ కాంట్రాక్ట్-1,00,000/-, 6) స్టేషనరీ-2,00,000/-, 7) ప్రయోగశాల సామగ్రి-50,000/-, 1 నుండి 7కు రిమార్కులు: SC, ST వ్యాపారులకు బయానాలో 40% తగ్గింపు అనుమతించబడుతుంది. కావున ఆసక్తి కలవారు రూ.1500/-లు (వెయ్యి రూపాయల ఐదు వందలు మాత్రమే) DD రూపంలో Principal, TSWRS / JC (B), Jakaram గారి పేరున SBI బ్రాంచి ద్వారా మాత్రమే చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారమును పొందగలరు. టెండర్ ఫారమును తేది: 18.06.2024 నుండి 25.06.2024 సాయంత్రం 05.00 గం. వరకు Principal, TSWRS / JC (B), Jakaram నందు కార్యాలయము పని చేయు దినములలో ఉదయము 10 గం. నుండి సాయంత్రం 05.00 గంటల వరకు మరియు 25.06.2024 రోజున ఉ.10.00 గం. నుండి సాయంత్రం 03.00 గంటల వరకు మాత్రమే పొందగలరు. సీల్డ్ టెండరును తేది: 26.06.2024 సాయంత్రం 03.00 గంటలలోపు బాక్స్‌లో వేయవలసి ఉంటుంది. గడువు తరువాత టెండర్ ఫారము ఇవ్వటం గాని, తీసుకోవటం గాని జరగదు. షెడ్యూల్ కులముల మరియు షెడ్యూల్ తెగల వారికి ధరావత్తులో 40 శాతం మినహాయింపు/రాయితీ కోరేవారు తహసీల్దార్‌చే ధృవీకరించబడిన కులం సర్టిఫికెట్ సమర్పించవలెను. సీల్డ్ టెండర్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), ములుగు జిల్లా గారి కార్యాలయంలో తేది: 28.06.2024 నాడు ఉదయం 11.00 గం.లకు జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో తెరువబడును. పైన పేర్కొన్న తేదీలు టెండర్ల విధివిధానాలు షరతులు అన్ని విషయాలలో మార్పులు చేయుటకు, రద్దు చేయుటకు, వాయిదా వేయుటకు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)/చైర్మన్ DPC, TGSWREI Society, ములుగు జిల్లా గారికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరములు జిల్లా సమన్వయ అధికారి, TGSWREI Society, ములుగు జిల్లా వారిని సంప్రదించగలరు. ముఖ్య గమనిక: i) టెండర్‌దారులు ఏదైనా గురుకుల పాఠశాల/కళాశాల నందు (3 సం.) అనుభవం కలిగి ఉండవలెను. మరియు సంబంధిత అధికారి యొక్క సంతృప్తికర ధ్రువపత్రమును సమర్పించవలెను. ii) ప్రతీ అంశమునకు సంబంధించి సరాసరి (03) టెండర్‌దారులు ఉన్నప్పుడు మాత్రమే అట్టి టెండర్‌ను పరిశీలించబడును. iii) కిరాణం టెండర్‌దారులు DPCలో పాల్గొను వ్యక్తులు తప్పనిసరిగా ప్రతీ ఒక్క itemపై samples తేగలరు.
సం/- జిల్లా సమన్వయ అధికారి
TGSWREI Society, ములుగు జిల్లా, Contact No.: 9704550188
సం/- అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)/చైర్మన్ డి.పి.సి
జిల్లా కొనుగోలు కమిటీ, TGSWREI Society, ములుగు జిల్లా
DIPR.No.732-PP/CL/Advt/1/2024-25, తేది: 15.06.2024

ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం విషయం అలావుంచితే కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు బిఆర్ఎస్ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, పవర్‌ప్లాంట్ల నిర్మాణాలలోనూ భారీగా అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో వాటిపైనా సర్కారు విచారణకు ఆదేశించింది. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టుపై జుడిషియల్ విచారణసాగుతోంది. ఈ విచారణలో భాగంగా అప్పట్లో ఈప్రాజెక్టులో పనిచేసిన ఇంజినీర్లందరిని విచారణ కమిషన్ వరుసగా విచారిస్తోంది. ఈ క్రమంలోనే అనేకమంది ఇంజినీర్లు గతప్రభుత్వం ఒత్తిడిమేరకు తాము అనేక తప్పిదాలకు పాల్పడినట్లుఅంగీకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్‌లోని కొన్ని పిల్లర్లుకుంగిపోవడం, మరి కొన్ని కూలేందుకు సిద్ధంగావుండడం జరిగిందని ఈప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లు వెల్లడించడం గమనార్హం. దీంతో ఈ కేసులోనూ కొందరు నాయకులు, ఇంకొందరు అధికారులను విచారణ కమిషన్ దోషిగా తేల్చేపనిలో వుందనితెలుస్తోంది. కేసులో విచారణ కమిషన్ మాజీ సిఎం కెసిఆర్‌ను విచారించే వీలుందని సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం ఇలావుంటే నాటి బిఆర్ఎస్‌హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లతో పాటు పవర్‌ప్లాంట్ల నిర్మాణంలోనూ అక్రమాలు జరిగాయనికాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుండగా ఇప్పుడు ఇందులోని నిజనిజాలను వెలికితీసే పనిలోవుంది. అప్పట్లో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంనుంచి అధికధరకు అవసరం లేకున్నా విద్యుత్ కొనడంవల్ల రాష్ట్రంపై రూ. వేలకోట్ల భారంపడిందని దీనిపై విచారణ జరుపుతున్న ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే నిర్ధారణకు వచ్చింది. ఈ విషయంలో అప్పట్లోకీలకంగా వ్యవహరించిన విద్యుత్ అధికారుల వాంగ్మూలాలను కూడా వారు తీసుకున్నారు. ఇక చివరగా పవర్‌ప్లాంట్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలు. యాదాద్రి మొత్తంమీద రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్‌పార్టీ నాటి బిఆర్ఎస్ పాలనలో జరిగిన అక్రమాలపై విచారణ చేస్తామని చెప్పినట్లుగానే చేయడం గమనార్హం.

# గోల్‌మాల్ వ్యవహారాలపై కాంగ్రెస్ సర్కారు విచారణ

డి.మురళీధర్ అమర్‌నాథ్

గత బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలపై కాంగ్రెస్ సర్కారు ముందుగా ప్రకటించినట్లుగానే విచారణలు మొదలు పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ మొదలుకొని గొర్రెల స్కాం, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాల వరకు అప్పట్లో జరిగిన అవకతవకలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణకు ఆదేశించగా దీనికి సంబంధించి దర్యాప్తు సంస్థలు, విచారణ కమిషన్ వేగంగా దర్యాప్తు చేయసాగాయి. ఇందులో ఫోన్‌ట్యాపింగ్, గొర్రెల స్కాంలో నిందితుల అరెస్టు జరగగా కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలకు సంబంధించి త్వరలో అరెస్టులు జరిగే అవకాశాలున్నాయి. ఇక నాటి సర్కారు హయాంలో జరిగిన అక్రమాలకు సంబంధించి గొర్రెల స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగడం సంచలనం రేపింది. ఈ స్కాంకు సంబంధించి కొందరు నాయకులు, ఇంకొందరు అధికారులను ఈడీ విచారించనుందని తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాల విషయంలోనూ ఇదే తరహాలో జరగనుందని సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తొలిసారి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ సర్కారు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు సిద్ధమయ్యింది. ఇందులో మొదటగా చెప్పుకోవాల్సింది ఫోన్ ట్యాపింగ్ గురించి. అప్పట్లో పిసిసి అధ్యక్షుడుగా వున్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ఫోన్ తమ పార్టీ అధికారంలోకి రాగానే దీనిపై కచ్చితంగా విచారణ చేస్తామని దోషులను కఠినంగా శిక్షిస్తామని చెప్పడం తెలిసిందే. రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యారు. అయితే రేవంత్ రెడ్డి సిఎం కాగానే ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఆదేశించలేదు. ఈ వ్యవహారం యాధృచ్ఛికంగా వెలుగు చూడడం గమనార్హం. డిసెంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరగా మార్చి నెల మొదటి వారంలో అంటే నాలుగు నెలలు ఆలస్యంగా ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసింది. మార్చి నెలలో జరిగిన పోలీసు అధికారుల బదిలీలలో ఎస్ఐబిలో ఫోన్ ట్యాపింగ్ విభాగం డిఎస్‌పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు అక్కడినుంచి సిరిసిల్లా జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి ఈ విభాగంలో కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలన్నీ చిందర వందరగా పడివుండడం, కొన్ని వస్తువులు కాలిపోయిన స్థితిలో వుండడాన్ని గమనించి దీనిపై పై అధికారులకు సమాచారం అందించారు. నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగంలో గతంలో ఏనాడు ఇటువంటి పరిస్థితులు జరగలేదు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు ఇక్కడి నుంచి బదిలీ అయిన డిఎస్‌పి ప్రణీత్




రావును విచారించగా ఫోన్ ట్యాపింగ్ విభాగంలో జరిగిన అక్రమాలు రట్టయ్యాయి. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ విభాగంలోని కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలు అన్నీ సవ్యంగా వుండివుంటే, ఎలాంటి వస్తువులు కాలిపోకుండా వుంటే ఫోన్ ట్యాపింగ్ విభాగంలో జరిగిన అక్రమాలు శాశ్వతంగా సమాధి అయి వుండేవని దీనిపై విచారిస్తున్న అధికారులు చెబుతున్నారు. గత బిఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ విభాగంలో అనేక అక్రమాలు జరిగాయని ప్రణీత్‌రావు చెప్పడంతో దీనిపై ఈ విభాగం అదనపు ఎస్‌పి రమేష్ దీనిపై వెంటనే పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్కడ కేసు నమోదయ్యింది. ఈ కేసులో నిందితుడుగా డిఎస్‌పి ప్రణీత్‌రావు సహా మరికొందరిని చేర్చారు. వెంటనే ఈ కేసులో ప్రణీత్‌రావును అరెస్టు చేయడం, కస్టడీలోకి తీసుకుని విచారించడం జరిగాయి. అనంతరం అతడిచ్చిన సమాచారం మేరకు భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్‌పి భుజంగరావు, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్నలను అరెస్టు చేశారు. దీని తరువాత వారిచ్చిన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. ఇలా ఈ కేసులో నలుగురిని అరెస్టు చేయడం, వారిని కస్టడీలోకి తీసుకుని విచారించడం జరిగాయి. వీరంతా ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వున్నారు. కాగా ఈ నలుగురు ఇచ్చిన వాంగ్మూలం పోలీసు శాఖలో ప్రకంపనలు రేపాయి. నాటి ఎస్ఐ బి బాస్ ప్రభాకర్ రావుతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావుల ఆదేశాల మేరకే తాము ఈ తప్పుడు పనులకు పాల్పడినట్లు నలుగురు అధికారులు వెల్లడించారు. బిఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షాలను టార్గెట్ చేయడంతో పాటు వారి ఫోన్‌లను విచ్చలవిడిగా ట్యాపింగ్ చేశామని, ఉప ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలకు డబ్బులు చేరకుండా చూడడంతో పాటు అధికార పార్టీ అభ్యర్థులకు పోలీసు వాహనాలలోనే డబ్బులను తరలించామని వారు చెప్పడం సంచలనం రేపింది. దీంతో ఈ కేసులో నిందితులుగా వుండి అమెరికాకు పారిపోయిన ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావుతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావులను అరెస్టు చేసేందుకు పోలీసు శాఖ ఇంటర్ పోల్ సహాయాన్ని అర్థించింది. వీరిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేందుకు సంబంధించిన ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇక గొర్రెల స్కాం విషయానికి వస్తే గత ఏడాది నవంబర్‌లో ఈ గోల్‌మాల్ వెలుగు చూసింది. ఎపిలోని కొందరు రైతుల వద్ద గొర్రెలు ఖరీదు చేసి వారికి రెండు కోట్ల పదిలక్షల రూపాయలను ఎగ్గొట్టినందుకు నమోదైన చీటింగ్ కేసు ఆ తరువాత భారీ స్కాంగా మారడంతో పాటు ఏకంగా నాటి పాలకులతో పాటు అప్పట్లో కీలకంగా వ్యవహరించిన అధికారుల మెడకు చుట్టుకునేలా వుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం వాస్తవంలో గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఎంత గానో ప్రయోజనకరంగా వుంటుందని భావించగా చివరకు ఏకంగా వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణానికి దారితీయడం గమనార్హం. ఈ స్కాంలో మొదట గచ్చిబౌలి, నాంపల్లి పోలీసు స్టేషన్‌లలో వేరు వేరుగా కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు ఈ పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకంగా వున్న గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించాల్సి వుండగా దానికి విరుద్ధంగా పశు సంవర్ధక శాఖ అధికారులు మధ్యవర్తులు, దళారులతో మాట్లాడి వారిని గొర్రెల రిసైక్లింగ్‌కు ముందుగానే ఒప్పించి వారికి కమీషన్ ఇచ్చి, వారి ద్వారా తమకు నచ్చిన జీవాలను కొన్నట్లు ఎసిబి విచారణలో తేలింది. ఇందులో మేలురకం జీవాలు ఎన్ని? మేలు రకంకానివి ఎన్ని?అనేదానిపై లెక్కలు లేవని ఎసిబి అధికారుల విచారణలో తేలింది. దీని తరువాత వీటిని తెలంగాణలో తాము ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇచ్చి ఫోటోలు దిగిన తరువాత వాటిని మరో బృందం లబ్ధిదారులకు, ఆ తరువాత ఇంకో బృందం లబ్ధిదారులకు ఇలా పది అంతకు ఎక్కువసంఖ్యలో లబ్ధిదారులకు ఇవ్వడం ద్వారా పశుసంవర్ధక శాఖ అధికారులు స్కాంకు పాల్పడినట్లు ఎసిబి అధికారులు తేల్చారు. ఈ క్రమంలో లబ్ధిదారులకు కొంత మేర నగదు ఇచ్చి వారు ఎక్కడ ఎవరికీ చెప్పకుండా చూసినట్లు తేలింది. గొర్రెల కోసం గట్టిగా కోరిన కొందరు లబ్ధిదారులకు మాత్రమే గొర్రెలు, మేకలకు ఇచ్చారని, నగదుకు ఒకే అన్నవారికి కొంత మేర డబ్బులు ఇచ్చేసి ఎవరు మాట్లాడకుండా చేయగలిగారని, ఈ క్రమంలోనే దళారులు, మధ్యవర్తులతో పశు సంవర్ధక శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని ఎసిబి గుర్తించింది. ఇందుకోసం సర్కారుకు ఇచ్చిన బిల్లులన్నీ నకిలీవని, వాహనాల నంబర్లు కూడా నకిలీవని ఎసిబి విచారణలో తేలింది. ఈ పథకం కోసం సర్కారు అప్పట్లో నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించగా ఇందులో వెయ్యి కోట్ల రూపాయలు దారి మళ్లినట్లు ఎసిబి తేల్చింది. ఈ స్కాంలో ఇప్పటి వరకు ఆరుగురు అరెస్టయ్యారు. ఇందులో తాజాగా అరెస్టయిన పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్ నాయక్, ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌లు ఈస్కాంలో కీలక భూమిక వహించినట్లు తేలింది. ఈ స్కాం వెయ్యి కోట్ల రూపాయల వరకు వుండడంతో దీనిపై విచారించేందుకు ఈడీ అధికారులు రంగంలో దిగి పూర్తి వివరాలు ఇవ్వాలని ఎసిబితో పాటు పశు సంవర్ధక శాఖ అధికారులకు లేఖలు రాశారు. ●

ఒడిశా

నవీన్ పట్నాయక్ పార్టీ ఓడిపోవడం ఎంత ఆశ్చర్యకరమో, ఒడిశాలో బిజెపి అధికారంలోకి రావడం కూడా అంతే ఆశ్చర్యకరం. ఐదు సార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన పట్నాయక్ దేశంలోని అతిరథ రాజకీయ నాయకుల్లో ఒకరు. ఆయన పార్టీ అయిన బిజూజనతాదళ్ (బిజెడి)నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించి ఒడిశాను అనేక రంగాలలో అగ్రగామిగా నిలిపింది. దేశంలో అత్యధికకాలం ముఖ్యమంత్రులుగా ఉన్న ముగ్గురిలో ఆయన ఒకరు. 2000 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో పొత్తు కుదుర్చుకొని అధికారంలోకి వచ్చిన నవీన్ తాజాగా జరిగిన ఎన్నికల్లో ఓడిపోయి బిజెపికే అధికారాన్ని అప్పగించారు. గత పాతికేళ్లలో ఎదురుకాని ఓటమి ఈసారి నవీన్‌ను ఇంటిబాట పట్టించింది. ఇదిచాలా ఆశ్చర్యకరమైన పరిణామమే. పోటీచేసిన రెండు నియోజకవర్గాలలో పట్నాయక్ స్వయంగా కాంటాబంజి నియోజకవర్గంలో ఓడిపోయారంటేనే ఈ ఎన్నికల్లో బిజెపి ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అర్థమవుతుంది. 24 సంవత్సరాలు అప్రతిహతంగా అధికారం చెలాయించిన పట్నాయక్‌కు ఓటర్లు ఎలాంటి షాక్ ఇచ్చారంటే, కేవలం 51 సీట్ల దగ్గరే బిజెడి నిలిచిపోయింది. ముఖ్యమంత్రిగా ఆరోసారిప్రయాణం చేసి దేశంలోనే అత్యధిక కాలం సిఎంగా చేసిన నేతగా సరికొత్త రికార్డు సృష్టించడానికి పట్నాయక్ రంగం సిద్ధం చేసుకొంటుండగా, ఓటర్లు అనూహ్యమైన ఫలితాలను ఇచ్చి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. మొత్తం 147 అసెంబ్లీ సీట్లుండగా పట్నాయక్ పార్టీకి 51, కాంగ్రెస్‌కు 14 సీట్లు మాత్రమే లభించాయి. బిజెపి147 సీట్లతో అధికారం కైవసం చేసుకొంది. ప్రధాని మోడీ, అమిత్ షా, ఇతర బిజెపి అగ్రనేతలు ఈసారి ఒడిశాపై ప్రత్యేకంగా దృష్టినిలపడంతో విజయం వారినే వరించినట్లుగా కనిపిస్తుంది. నిజానికి మోడీ, పట్నాయక్ మంచి మిత్రులే. ఆ విషయం వారే పలు సందర్భాల్లో చెప్పారు. అయితే ఈ సారి వారిద్దరు బద్ధవిరోధుల్లా ఎన్నికల ప్రచారంలో కనిపించారు. ఒకరిని ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. పెనుసవాళ్లే విసురుకున్నారు. ఒక దశలో బిజెపి, బిజెడి మధ్యపొత్తుకు కూడా ప్రయత్నించారు కానీ సీట్ల సర్దుబాటు వద్ద బెడిసికొట్టడంతో ఎవరికి వారు ఒంటరిగానే పోటీ చేశారు.

# మారిన దారి..!

ఎ.వి.వి ప్రసాద్

బహుశా దానివల్లనో ఏమో! బిజెడి అధికారం కోల్పోయిందనిపిస్తుంది. నవీన్ ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోడీ తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తూ 'ఆయనకు రాష్ట్రాన్ని పాలించే సామర్థ్యం ఉందా' అనే అనుమానం వ్యక్తంచేశారు. బహుశా ఆ వ్యాఖ్యల ప్రభావం కూడా ప్రజలపై కనిపించి ఉంటుంది. ఒకసారి ఎన్నికల ప్రచారంలో నవీన్ చెయ్యివణికిపోతుండగా, ఆయన సహాయకుడైన పాండ్యన్ మైక్‌ను పట్టుకొని, నవీన్ చేతిని పక్కకు తోసివేసిన విడియో అప్పట్లో చాలా సంచలనం సృష్టించింది. దానిని కూడా మోడీ ప్రచారాస్త్రంగావాడుకున్నారు. నవీన్ అంత అనారోగ్యంతో ప్రచారం ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. దీంతో ఆయనకు వయసు పైబడుతోందనీ, ఎక్కువకాలం సిఎంగా కొనసాగలేరనే సంకేతాలు


మోహన్ చరణ్ మాఝి

ప్రజల్లోకి వెళ్లిపోయాయి. ఈకారణాలన్నింటివల్ల మొత్తానికి బిజెపి ఆధిక్యత సాధించుకొన్నదనవచ్చు. అయితే అంత ఎక్కువగా సీట్లు, ఓట్లు పడిపోవడమే ఆలోచించవలసిన విషయం. 2019 ఎన్నికల్లో బిజెపికి 23సీట్లుమాత్రమే రాగా, పట్నాయక్ పార్టీకి 112సీట్లు లభించాయి. అంటే 147 సీట్లున్న అసెంబ్లీలో పట్నాయక్ పార్టీకి అత్యధిక సీట్లు రాగా బిజెపి కేవలం 23 స్థానాలతో చాలా వెనుకనే ఉండిపోయింది. అదే తాజా ఎన్నికలొచ్చేసరికి బిజెపికి78 సీట్లురాగా, బిజెడికి 51 సీట్లు మాత్రమే వచ్చాయి. అంటే బిజెడి 61సీట్లు కోల్పోగా, బిజెపికి గత ఎన్నికల కంటె అదనంగా 55 సీట్లువచ్చాయి. అదే విధంగా లోక్‌సభ ఎన్నికల్లో కూడా పట్నాయక్ పార్టీ తన ప్రాభవాన్నిపూర్తిగా కోల్పోయింది. మొత్తం సీట్లు 21 కాగా బిజెపికి 20రాగా బిజెడి ఒక్కసీటును కూడా అందుకోలేకపోయింది. పట్నాయక్ స్వయంగా ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఓడిపోగా, రెండవ నియోజకవర్గంలో బొటాబొటి ఓట్లతో విజయం సాధించగలిగారు. అలా పట్నాయక్, ఆయన పార్టీని సోదిలోకి రాకుండాచేసిన బిజెపి ముఖ్యమంత్రిగామోహన్ చరణ్ మాఝి సిఎంపీఠాన్ని అధిష్టించడంకూడా ఆశ్చర్యకరమే. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాఝిచేత గవర్నర్ రఘువీర్ బుధవారం (12, జూన్)సిఎంగా ప్రమాణంచేయించారు. ఆదివాసి గిరిజననేత అయిన మాఝి రాష్ట్ర 15వ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారు. ఒడిశాలో తొలిసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని మోడీతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా పనిచేసిన మాఝి కాకుండా మరో సీనియర్‌నేతకు సిఎంపోస్టు ఇవ్వాలనికూడా బిజెపి తొలుత భావించింది. ఎమ్మెల్యే సురేష్ పూజారి, మన్మోహన్ సమాల్, కెవిసింగ్ అనేమరో ముగ్గురు నేతలు కూడా సిఎం పోస్టుకోసం పోటీపడినా, చివరికి మాఝినే అధిష్టానం ఎంపిక చేయడం విశేషం. మూడు దశాబ్దాలక్రితం గ్రామ సర్పంచ్‌గా రాజకీయప్రస్థానం ప్రారంభించిన మాఝి ప్రమాణస్వీకారోత్సవానికి పట్నాయక్ హాజరు కావడం అన్నిటికంటే ఎక్కువ ఆశ్చర్యం కలిగించిన విషయం. సాధారణంగా ఏ ప్రతిపక్ష నేత ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి హాజరుకారు. కానీ పట్నాయక్ సమావేశానికి హాజరుకావడమేగాక మాఝిని వేదికపైనే అభినందించి తన సౌహార్దతను చాటుకొన్నారు. పట్నాయక్ సభకురావడం కూడాప్రత్యేక ఆకర్షణగానిలిచింది. వేదికపైన పట్నాయ క్ ఆశీనులుకావడం, మాఝి ప్రమాణముగియ గానే స్వయంగా వెళ్లి అభినందించడం చూసేవారందరిని విశేషంగా ఆకట్టుకొంది. అధికారపార్టీ కార్యక్రమానికి ప్రతిపక్ష నేతవెళ్లి ఒక కొత్త సంప్రదాయాన్ని సృష్టించిన పట్నాయక్ అధికారాంతం లోకూడా ప్రజల ప్రశంసలందుకోవడం అందరిని ఎంతగానో ఆశ్చర్యపరిచింది. ఇలా ఈసారి ఒడిశా ఫలితాలు అన్నిరాష్ట్రాల కంటె ఎంతో ఆసక్తిదాయకం కావడంకూడా ఆశ్చర్యకరమే. సాంస్కృతికంగా ఎంతో పేరున్న ఒడిశాను కొత్తసిఎం మాఝి ఎటునడిపిస్తారో చూడాలి. ●

అమెరికా

ప్రపంచదేశాలను శాసిస్తూ అగ్రరాజ్యంగా భాసిల్లుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచదేశాలన్నీ కూడా ఎంతో ఉత్కంఠతో దృష్టి సారిస్తాయి. శత్రుదేశాలైతే అధ్యక్ష ఎన్నికల్లో జోక్యంచేసుకుని అందుకు అనువైన వాతావరణం ఏర్పాటుచేయడంలో నిఘా సంస్థలు కీలకపాత్రపోషిస్తాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తరచూ చైనా, రష్యా దేశాలు జోక్యం ఉందని అమెరికా ఆరోపణలు చేయడం కూడా రివాజే. గత ఎన్నికల్లో రష్యాజోక్యం వల్లనే బైడెన్ గెలిచాడన్న ఆరోపణలుచేయడం, అలాగే ట్రంప్ గెలుపుకోసం అమెరికాలో రష్యావేగులు పనిచేసారన్న ఆరోపణలుపరస్పరం చేసుకోవడం అదొక సాంప్రదాయంగా మారిపోయింది. ఇక రాజకీయ అవసరాలను పక్కనపెడితే ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాట్ల అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్యం ప్రధాన అంశంగా ప్రస్తావనకు వస్తోంది. 81ఏళ్ల బైడెన్ ఆరోగ్యం క్షీణించిందని, ఆయన అధ్యక్షునిగా కొనసాగే పరిస్థితి లేదంటూ ట్రంప్‌వైపు నిలిచిన రిపబ్లికన్లు విమర్శనాస్త్రాలు ప్రారంభించారు. ఇక డొనాల్డ్‌ట్రంప్ అయితే వేదికపై బైడెన్ ఎలాచేస్తారో నటించిచూపిస్తూ వ్యక్తం చేసిన హావభావాలు అందరికీ నవ్వులు రప్పించాయి. అందరూ అనుకుంటున్నట్లుగానే బైడెన్ ఆరోగ్యం కూడా కొంత క్షీణించిందనే చెప్పాలి. అందరితో కలిసి ఉండేందుకు భిన్నంగా ఎటోపోవడం, చేసిన పనులే మళ్లీమళ్లీచేయడం వంటి వాటిని చూస్తే ఆయనకు మతిమరుపు ఎక్కువ వచ్చిందన్న భావన అమెరికా పౌరుల్లో పెరుగుతోంది. ఇటీవల ఇటలీలోని అపూలియా తీరప్రాంతంలో గుమికూడిన దేశాధినేతలను కాదని, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌వెనక్కి తిరిగి దూరంగా వెళ్లి నిలుచుని ఏదోచూస్తూ ఉండిపోయారు. అక్కడ ఎవ్వరూ లేకపోయినా ఉన్నట్లుగా ఆయన వ్యవహరించిన తీరు ఆయన ఆరోగ్యపరిస్థితిని స్పష్టం చేస్తోంది. అంతేకాకుండా కుడిచెయ్యిపైకి ఎత్తి అక్కడ లేని వారిని పలకరించడం వంటి బైడెన్ చేష్టలు అక్క దకువచ్చిన ఇతర దేశాధినేతలకు సైతం ఆశ్చర్యం కలిగించాయి. అలాగే జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్ షోల్జ్ జన్మదినం కావడంతో ఆయన బర్త్‌డే వేడు కల్లో కూడా ట్రంప్‌వింతగా ప్రవర్తించారు. అంద రూ ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ కరచా లనం చేసుకుంటున్నారు.

# ఇద్దరూ ఇద్దరే..వృద్ధనేతలే!

గన్ని మోహన్

బైడెన్‌కు కూడా దేశాధినేతలు కరచాలనం చేసారు. అంతా అయిపోయినా కూడా బైడెన్ తన చేతిని అలాగే చాపి ఉంచి ఎటో చూస్తున్నట్లుగా ఉండిపోయారు. ఈ వైఖరిని పసిగట్టిన ఇటలీ ప్రధాని జార్జియామెలోని బైడెన్ వెంట ఉంటూ ఆయనకు మార్గనిర్దేశనం చేయడం ఇప్పుడు ప్రపంచదేశాల్లో ఆసక్తికరచర్చకు దారి తీస్తోంది. గతంలో కూడా బైడెన్ వేదికపై ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నపుడు ఒకవైపు వెళ్లాల్సిందిపోయి మరో వైపు వెళ్లడం, కాదని నిర్వాహకులు వెంటఉండి ఆయన్ను వేదిక కిందికి దించడం వంటి సంఘటనలు జరిగాయి. ఇపుడు ఈ అంశాలనే ప్రధాన ప్రచారాస్త్రాలుగా రిపబ్లికన్లు, ట్రంప్ మలుచుకుంటున్నారు. వాస్తవానికి


జోబైడెన్

బైడెన్ ప్రస్తుత వయసు 81 సంవత్సరాలు. అయితే డొనాల్డ్‌ట్రంప్ వయసుకూడా తక్కువేమీ కాదు. ప్రస్తుతం 78వ పుట్టిన రోజు వేడుకలను ఈ వారంలోనే జరుపుకున్నారు. ఆయన ఆరోగ్య స్థితికూడా క్షీణిస్తున్నట్లు పరిశీలకులు చెపుతున్నారు. భౌతికంగాను, మానసికంగాను కూడా ట్రంప్ తగ్గుతున్నట్లు విశ్లేషకులఅంచనా. ఇప్పుడు అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిచినా వారికున్న మానసిక చాంచల్యంతో తీసుకునే తొందరపాటు నిర్ణయాలుప్రపంచానికి ఎలా మేలుచేయగలవన్నప్రశ్నలు కూడా ప్రచారంలోకి వస్తున్నాయి. బిలియనీర్ బిజినెస్ మ్యాన్ అయిన ట్రంప్ మాత్రం బైడెన్ ఆరోగ్యంపైనా, ఆయన నడతను కూడా అనుకరిస్తూ హావభావాలుప్రదర్శిస్తూ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే వ్యూహాలు వేగవంతం చేసారు. బైడెన్ తడబడుతున్న తీరు, ఆయన చూపరులకు కనిపిస్తున్న తీరును కూడా లఘు విడియోలు సోషల్ మీడియాల్లో విడుదల చేస్తూ ప్రజలు ఆకర్షించేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రిపబ్లికన్లు, ఆ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యతలు బైడెన్ సతీమణి జిల్‌బైడెన్ తీసుకున్నారు. ఈ అధ్యక్ష ఎన్నికలు వయసుపై జరుగుతున్న ఎన్నికలు కాదన్నారు. తన భర్త వయసు 81 అయితే ట్రంప్ వయసు కూడా 78 వరకూ ఉంది. అంతోఇంతో ఇద్దరూసమీపంలోనే ఉన్నారు కదా. బైడెన్ సతీమణి జిల్‌బైడెన్ మాత్రం ట్రంప్ వ్యాఖ్యలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తన భర్త ఇప్పటికీ ఆరోగ్యంగానే ఉన్నారని, 81ఏళ్లు ఉన్నా ఎంతో వివేకవంతమైన ఆలోచనలతో ముందుకు వస్తున్నారని, అమెరికా ప్రజలకోసం నిరంతరం పనిచేసే ఆరోగ్యం ఆయనకు ఉందంటూ ప్రచారం ఉధృతంచేసారు. పరిశీలకుల్లో మాత్రం అమెరికా చరిత్రలో ఇప్పుడు నవంబరు 5న జరిగే అధ్యక్ష ఎన్నికలనంతరం ఒక వృద్ధ నేత అమెరికా అధ్యక్షుడిగా ప్రపంచానికి పరిచయం కాబోతున్నారని విశ్లేషణలు చేస్తున్నారు. ట్రంప్ అయితే ఆర్థికవ్య వస్థ, అబార్షన్, వలసలు వంటివాటిపై బహిరంగ చర్చలకు ట్రంప్ సిద్ధం అవుతారని, ఆరోగ్యంగా ఉన్న ట్రంప్ బైడెన్‌కంటే ఎంతో మేలన్న భావనను రిపబ్లికన్లు ఎన్నికల తెరపైకితెస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో వయసు అనేది కీలకం కాదని, నిర్ణయాత్మకఅంశం కానేకాదని అమెరికా చరిత్రలో ఇలా చాలాసార్లు జరిగాయంటూ చరిత్రకారులు చేస్తున్న విశ్లేషణల్లో కూడా కొంత వాస్తవం లేకపోలేదు. అధ్యక్షుడికి అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా ఉందని శ్వేతసౌధం వైద్యులే తేల్చారు. సైనస్ సర్జరీ కూడా జరిగింది. వయసురీత్యా వచ్చే దోషాలే కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గత మార్చిలో శ్వేతసౌధం వైద్యులే తేల్చేసారు. డెమొక్రాట్ అభ్యర్థిగా జోబైడెన్ మళ్లీ విజయం సాధించినా, అటు రిపబ్లికన్ల పరంగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించినా వృద్ధనేతలే ఇప్పుడు ప్రపంచ అగ్రరాజ్యానికి శాసనకర్తలవుతారన్నది మాత్రం నిర్వివాదాంశం. ●

# ఎన్నికల ఫలితాలపై అమెరికా పత్రికల స్పందన

ఎంతో ఆసక్తికరంగా ప్రశాంతంగా జరిగిన పార్లమెంటు ఎన్నికలు, అనంతర ఫలితాలు ఎంతో ఉత్కంఠను కలిగించాయి. అంతకుమించి దేశీయంగా అంతర్జాతీయంగా సంభ్రమాశ్చర్యానికి గురిచేశాయి. ప్రతిస్పందనలో అగ్రరాజ్యం అమెరికా పత్రికలు మరింత ముందున్నాయి. వాటన్నింటిలో మన ప్రత్యేకత, విశిష్టతలకు పలు కారణాలు గలవు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగానేకాక అంతర్జాతీయ కీలక అంశాలలో మన సూచనలు అభిప్రాయాలు పరిగణనీయం. ఇలాంటి కారణాలేకాక ఇక్కడ గత దశాబ్దంగా జరుగుతున్న అనూహ్య పరిణామాలు వారి ప్రత్యేక ఆసక్తికి కారణాలు. అమెరికాలో ప్రముఖ పత్రికలు న్యూయార్క్‌టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్, వాల్‌స్ట్రీట్ జర్నల్ కూడా భారత పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను, వాటికి సంబంధించిన విషయాలను ప్రముఖంగా ప్రచురించాయి. కొన్ని అంశాలకు సంబంధించి ఎవరికివారే ఏకీకృత సమాంతర స్పందనలు రావడం గమనార్హం. న్యూయార్క్‌టైమ్స్‌లో సంపాదక పేజీ వ్యాసమే కాక ప్రపంచ వార్తల పేజీలలో మరో రెండువ్యాసాలు ప్రచురించింది. మొదటిది ఎన్నికలు, ప్రధానికి సంబంధించినవి. మిగతా రెండింటిలో ఒకటిరాహుల్ గాంధీకి మరొటి మోడీకి సంబంధించినది. వీటిలో మన దేశంలోని ఆయా గతం తాలూకు పరిణామాలు ఒకింత సమగ్రంగా ఇచ్చారు. ఇక వాషింగ్టన్ పోస్టు, వాల్‌స్ట్రీట్ జర్నల్ రెండింటిలో మనలాగే మెయిన్‌పేజీలో ప్రముఖంగా ప్రారంభించి లోపలిపేజీలో వివరంగా విశ్లేషించారు. వీటన్నింటిని సంక్షిప్తంగా క్రోడీకరించి ఏకగ్రీవంగా ప్రస్తావించింది ఒక మేర, మరో విధంగా నిర్దిష్టంగా ఎండకట్టినవి. ఎన్నికల సందర్భంగా ప్రధాని ప్రచార తీరు, జోరు, హోరు పోరు గురించి. ప్రజలను పీడించే ముఖ్య సమస్యలైన నిరుద్యోగం, ఆర్థికం లాంటి పూర్తి విస్మరణ, మత విద్వేషాలు చిచ్చు రగిలించి భావోద్వేగాల ప్రకోపింపచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం, మతం పేరుతో సమాజాన్ని నిట్ట నిలువుగా చీల్చడం, అందరికీ దేశమంతా ప్రాతినిధ్యం వహించాల్సిన ప్రధాని కొందరిని పూర్తిగా పక్కనపెట్టడం, వారిపై చొరబాటుదారులు, అధిక సంతానం కంటారు, లాంటి ప్రేలాపనలు, ప్రజాస్వామ్యంలో తాను ఒక దైవాంశ సంభూతుడిగా ప్రకటించడం, ప్రదర్శించడం. ఇంతఎంత జరిగినా కార్పొరేట్ చేతిలో మీడియా ఆయనకు అన్నివిధాల కొమ్ముకాయడం. కార్పొరేట్ల సాహచర్య అండదండలు ఏస్థాయిలో తెలపడం, ప్రభుత్వం, పార్టీయంత్రాంగం, సమస్తం ఏకవ్యక్తిమయం లాంటివి అనేకం. వీటి విడివిడి విహంగ వీక్షణం వారి దృష్టికోణం నుండి వారి మాటల్లోనే మరింత స్పష్టం. వీటి ద్వారా ఆయా అంశాల్లో సదవగాహన, సదాలోచన, సద్వివేకంతో మేధాసంపత్తి పెంపొందించుకుని మానవాళి అందరి శాశ్వత బహుళప్రయోజనాలపై నిజాయితీగా కృషి చేయడానికి అవకాశం అందరితోపాటు సంబంధితులకు లభిస్తుంది. న్యూయార్క్ టైమ్స్ పత్రికవ్యాస ఆరంభంలోనే ఈ జనవరిలో ప్రధాని అయోధ్య పర్యటన ప్రచారపర్వానికి తెరతీసినట్లు తెలిపిఅనంతరం 1528నాటి బాబ్రీ మసీదు విధ్వంసం తదనంతరం జరిగిన నరమేధంలో రెండువేల మంది మరణించడం, అందులో అత్యధికులు ముస్లింలు కావడం, అప్పటి విధ్వంసం శకలాలు దేశీయంగా దశాబ్దాల తరబడి పెచ్చరిల్లిన మతపర ఉద్వేగాలు ప్రస్తావించింది. అలాగే ఈ ప్రారంభోత్సవంలో మిగతా నాయకులలా కాకుండా నేను ఒక్కడినే మాట నిలబెట్టుకున్నాను అన్నారు. ఇది నూతన శకానికి నాంది అన్నారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రజానీకాన్ని దేశ పునర్నిర్మాణానికి ఎన్నికల్లో తనకు 400 సీట్లు ఇవ్వండని కోరారు. ఆయన ఇంతటి ఆత్మవిశ్వాసానికి కారణాలు వేగవంత వృద్ధితో దేశం ముందుకు వెళ్లడం. జనాభా


బి. లలితానంద ప్రసాద్

చైనాని దాటడం, ఉక్రెయిన్ యుద్ధం, పర్యావరణ సంక్షోభం లాంటి అంతర్జాతీయ అంశాల్లో ఇండియా అభిప్రాయాల ప్రాధాన్యత లాంటివి కారణం. ప్రధానికి చెందినపార్టీకి గతం కన్నా 60కు మించితక్కువ స్థానాలు రావడమేకాకఅయోధ్య ఉన్న పార్లమెంటు స్థానాన్నికోల్పోవడం ప్రధానంగా పేర్కొంది. ఆలయం ఆనందకరం కానీ ప్రజలు బిజెపితో విసుగు




చెందారు అనిఅన్నారు స్థానిక వ్యాపారస్తుడు. ప్రజలు ఎల్లప్పుడూ కులాలు, మతాలు లేక ఆలయ రాజకీయాలకు లొంగరు. వారు కోరేది అభివృద్ధి అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద సంవత్సరం. ఎన్నికలు ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ లాంటిది. డజన్ల కొలదీ దేశాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. దాదాపు అర్ధప్రపంచం ప్రాతినిధ్యం ఇందులో. కానీ నియంతృత్వం పోగడలు నానాటికీ పెరుగుతున్నాయి. ఫ్రీడమ్ హౌస్ తాజాగా గమనించింది. అనేక విధాల ప్రపంచ పౌరుల స్వేచ్ఛకుదించుకుపోతున్నది. సూటిగా గత 18సంవత్సరాల నుండి ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా స్థాయి కలిగింది. ప్రభుత్వం అన్నిరకాల స్వేచ్ఛను హరించే ధ్యేయంతోఉంది. ఒకప్పుడు స్వతంత్రంగా మీడియాగా ప్రసిద్ధిగాంచిన మీడియా ఆయన దాడులతో పూర్తిగా బలహీనపడింది. ఆయన విమర్శకులను, ప్రత్యర్థుల్ని జైలుపాలు గావించడం, మతపర విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రతిచోట ముస్లింల ప్రస్తావనతో వారు దేశంలో 14శాతం ఉన్నప్పటికీ వారిని చొరబాటుదారులుగా అభివర్ణించారు. వారి హిందువుల సంపద, అధికారం తిస్కరిస్తారు అన్నారు. ఇది జాతీయవాద ఇండియన్ ఎడిషన్లో ప్రపంచవ్యాప్తంగా చక్కర్లు కొడుతుంది. ఒకసారి వెనక్కి చూస్తే బిజెపి తిరిగి ఎన్నికల బలహీనతలు స్పష్టం. అవును ఇండియా ఆర్థికంగా వేగంగా వృద్ధిచెందుతుంది. కానీ మెరిసే మౌలిక సదుపాయాలు ప్రాజెక్టులు ఉన్నతసాంకేతిక తయారీకి ఎంతగా పెరిగిఉన్నా ఈవృద్ధి తగురీతిలో, స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. పైగా ద్రవ్యోల్బణం స్థిరంగా ఎక్కువగానే ఉంది. పెరిగిన ఆహార పదార్థాల ధరలు పేదలను నరకయాతన పెడుతున్నాయి. సంపద అంతా కొద్దిమంది వ్యాపారవేత్తలకు పరిమితం కాగా అసమానతలు అంతకంతకు అనంతంగా పెరిగిపోతున్నాయి. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక కూడా అనేక పై అంశాలతో పాటు కొన్ని ప్రత్యేకంగానే ప్రస్తావించింది. ప్రతిపక్షాలు ఓటమిని అంగీకరించలేదు. దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన జాతీయ కాంగ్రెస్ జనాదరణ పూర్తిగా కోల్పోయినా ఇప్పుడు తన సంఖ్యాబలాన్ని రెట్టింపు చేసుకోగలిగింది. గతంలోకన్నా ఎంతో మెరుగైన ఫలితాలను సాధించింది. రాజకీయ విశ్లేషకులు ఈ ఫలితాల కారణంగా మోడీ ప్రతిష్ట మసకబారింది అంటున్నారు. దీర్ఘకాలంగా ఈ 73యేళ్ల నేత తన జనాకర్షణతో ఓట్లు రాబట్టగలిగారు. దేశమంతా విస్తృత ప్రచారం చేశారు. ఫలితాలు మోడీ బ్రాండ్ని పలచన గావించాయి. ఉద్యోగ అవకాశాల కొరత, ఆర్థిక అభివృద్ధి లాంటివి ప్రస్తావించారు. రాజకీయ పరిశీలకుల ప్రకారం ఓటర్లు బ్యాలెట్ ద్వారా ఆర్థికవిషయాల్లో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. అయోధ్య ఆలయం నిర్మాణంలో 80 శాతం హిందువులు ఆయన వైపుఉన్నారు. కానీ జరిగింది ఇందుకు భిన్నం. అందుకు పైన ఉదహరించిన కారణాలు పేర్కొంది. మాల్కం దర్శన్, హెడ్‌ఆఫ్ ఎమర్జింగ్ మార్కెట్స్ స్ట్రాటజీ, న్యూయార్క్‌లోని గ్లోబల్ ఎక్స్ ఈటీఎఫ్ ఫండ్ మేనేజ్మెంట్ ఫర్మ్ తయారీ రంగానికి కావలసిన మౌలిక సదుపాయాలు పునాదితో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే దేశీయ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించగలదని ఆశిస్తున్నారు. దీనికి యాపిల్ సంస్థ చైనా నుండి ఇండియాకు రావడం ప్రస్తావించింది. అలాగే వార్షిక ఎనిమిది శాతం ఆర్థిక అభివృద్ధితో ఆశించిన లక్ష్యం 30ట్రిలియన్ డాలరు 2047నాటికి సంపన్నదేశంగా సాధించే దిశగా సాగటానికి ఈసంకీర్ణ ప్రభుత్వం ఎంతగా సానుకూలం అయ్యేది చూడాలి. ఇకముందు సంకీర్ణ భాగస్వామ్యంతో సర్దుబాటు చేసుకోకతప్పదు. వాషింగ్టన్‌పోస్ట్ పత్రిక అదనంగా కొన్నిఅభిప్రాయాలు ఇచ్చింది. ఇండియాలో ప్రజాస్వామ్యం నశించడంలేదు మనం అనుకున్నట్లు. ఇది నిజంఅన్నా దేవేష్‌కపూర్ రాజకీయ శాస్త్రవేత్త, జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్, ఇంటర్నేషనల్ స్టడీస్ కొనసాగిస్తూ ఎన్నికలు నిరూపించాయి ఓటర్లకు స్వతంత్ర ఆలోచన ఉన్నట్లు. లేకుంటే ఇలాంటి తీర్పు వచ్చేదికాదుఅన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలతీర్పు దైవశాసనం అంత ముఖ్యం. ఈ విషయం వాషింగ్టన్ పోస్టు ప్రస్ఫుటంగా ప్రచురించింది. నిజానికి ఇది అతనిదేకాదు ఈదేశంలో ప్రతిస్ఫటిక స్వచ్ఛమైన, నిర్మలమైన, నిజాయితీతో సర్వజన శ్రేయస్సు సదా కోరుకునే హిందువుల ప్రతి ఒక్కఆశ, ఆకాంక్ష. భవిష్యత్తులో అయినా అలా ఉంటుందని ఉండాలని ఆశిద్దాం. ●

## కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణం
# ఎప్పుడైనా కూలిపోవచ్చు
### కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 15:** కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మోడీ సర్కార్ పొరపాటుగా ఏర్పాటయిందని, ఏ క్షణమైనా కూలిపోతుందని జోస్యం చెప్పారు. మోడీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదు. ఇది మైనార్టి ప్రభుత్వం. ఎన్డీయే సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు. కానీ ప్రభుత్వం కూలిపోవాలని మేం కోరుకోవడం లేదు. దేశానికి మంచి జరగాలి. అందుకోసం కలిసికట్టుగా పనిచేయాలని మేం ఆశిస్తున్నాం. కానీ ప్రధానికి మాత్రం మంచిని కొనసాగించే అలవాటు లేదు. ఏదేమైనప్పటికీ దేశాన్ని బలోపేం చేయడం కోసం మేం పూర్తి సహకారం అందిస్తాం అని ఖర్గే వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలపై ఎన్డీయే మిత్రపక్షాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలను గుర్తు చేస్తూ ఖర్గేపై విమర్శలు గుప్పించాయి. మెజా రిటీ రాకుండానే పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాలను నడిపించలేదా? కాంగ్రెస్ చరిత్ర గురించి ఖర్గేకు గుర్తు లేదా? అని జెడియూ నేత ఒకరు ఎద్దేవాచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే. గత రెండుసార్లు సొంతంగా మెజారిటీ మార్క్ దాటిన బిజెపి ఈసారి 240సీట్లకు పరిమితమవడంతో కాంగ్రెస్ ఇలాంటి విమర్శలు గుప్పిస్తోంది. అయితే 1991లో కాంగ్రెస్‌కు కూడా 244 స్థానాలు దక్కగా మిత్రపక్షాలతో కలిసి పివి నరసింహారావు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2004లో కాంగ్రెస్ 114 స్థానాల్లో గెలుపొందగా మిత్రపక్షాల అండతో మన్మోహన్ ప్రధాని అయ్యారు.



## మళ్లీ వివాదంలో కేట్‌మిడిల్టన్ ఫొటో

**లండన్, జూన్ 15:** బ్రిటన్ యువరాణి కేట్‌మిడిల్టన్‌కు సంబంధించిన మరో ఫొటో విమర్శల్లోకి వెళ్లింది. గతంలో ఆమె మదర్స్‌డే సందర్భంగా పిల్లలతో దిగిన ఫొటోను సోషల్‌మీడియాలో పోస్టుచేయగా అది నకిలీ ఫొటో అంటూ నెట్టింట విమర్శలు వెల్లువెత్తాయి. దీనితోజరిగిన పొరపాటును అధికారికంగా అంగీకరించి క్షమాపణ చెప్పారు. ఇపుడు తాజాగా మళ్లీకేట్ మిడిల్టన్‌కు చెందిన మరోఫొటో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోంది. అయితే ఈ ఫొటో కూడా మార్ఫింగ్ ఫొటో అంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. దీనిపై బ్రిటన్‌రాజకుటుంబం స్పందన బయటికిరాలేదు. బ్రిటన్‌రాజు ఛార్లెస్ పెద్దకోడలు, ప్రిన్స్ విలియమ్ సతీమణి, వేల్స్ యువరాణి కేట్ మిడిల్టన్ చాలారోజులు బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. దీనితో సోషల్‌మీడియా వేదికగా పెద్ద ఎత్తున ఆందోళనలు వెల్లువెత్తాయి. యువరాణి ఏమయ్యారంటూ నెటిజన్లు ప్రశ్నలు కురిపించారు. కొద్దిరోజులకు మదర్స్‌డే సందర్భంగా పిల్లలతో ఉనన కేట్ మిడిల్టన్ ఫొటో విడుదలచేసారు. ఇది నకిలీ ఫొటో అంటూ విమర్శలు రావడంతో తప్పు ఒప్పుకుని క్షమాపణలుచెప్పారు. ఇక అనంతరం ఆమె ఆరోగ్యంపై అధికారికప్రకటన వచ్చింది. కేట్ మిడిల్టన్ కేన్సర్‌తో బాధపడుతున్నారని, శస్త్రచికిత్స జరిగిందని, కోలుకుని త్వరలో వస్తారని ప్రకటన వచ్చింది. కేన్సర్‌ప్రకటన వెలువడిన ఇన్నాళ్లకు కేట్ మిడిల్టన్‌కు చెందిన మరో ఫొటో సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. అందులో ఓ చెట్టుదగ్గర నిలబడినట్లుగా ఉన్న చిత్రం విడుదలచేసారు. ఇపుడు ఇది కూడా మార్ఫింగ్ ఫొటో అంటూ విమర్శలు వస్తున్నాయి. దీనిపై రాజకుటుంబం స్పందన తెలియాల్సి ఉంది.

# వారణాసిలో ప్రధాని మోడీ పిఎంకిసాన్ నిధులు విడుదల



**న్యూఢిల్లీ, జూన్ 15:** ప్రధాని నరేంద్రమోడీ పాలన బాధ్యతలుచేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈనెల 18వ తేదీ తన నియోజకవర్గం వారణాసి పర్యటనకు వెళుతున్నారు. ఈ పర్యటనకు ఒక ప్రాధాన్యత కూడా ఉంది. అదేరోజు ప్రధాన మంత్రి వారణాసిలో రైతులకుఏటా అందించే పిఎంకిసాన్ 17వ వాయిదా మొత్తం 20 వేల కోట్లను విడుదలచేస్తారు. దేశంలోని 9.26 కోట్లమంది రైతులకు ఈ నిధులు ప్రయోజనకరం అవుతాయి. అంతేకాకుండా వారణాసిలో సుమారు 30 వేలమందికిపైగా స్వయం సహాయ కబృందాలకు సర్టిఫికేట్లు పంపిణీచేస్తారు. వీరంతా కృషి సఖీలకింద తర్ఫీదు పొందినవారే. వీరిని పారా ఎక్స్‌టెన్షన్ వర్కర్లుగా సేవలు వినియోగించుకుంటారు. వ్యవసాయ పనుల్లో సహచర రైతులకు వీరు సేవలందిస్తారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగం సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గడచిన దశాబ్దకాలంలో వ్యవసాయం పట్ల ప్రధాని అత్యంత ప్రాధాన్యతతో శ్రద్ధ చూపించారని, అనేక కీలకమైన రైతు సంక్షేమ నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రధానిగా ప్రమాణం చేసిన వెంటనే మోడీజీ మొట్టమొదట పిఎం కిసాన్ 17వ విడత నిధులు విడుదలకు సంబంధించిన ఫైలుపైనే సంతకంచేసారని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. పిఎం కిసాన్‌కింద రైతులకు సాలీనా ఆరువేల రూపాయలు విడు వాయిదాల్లో కేంద్రం విడుదలచేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ 3.04 లక్షలకోట్లరూపాయలు 11 కోట్ల మంది రైతులకు అందించిందని అన్నారు. యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇతర రాష్ట్ర,కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. కృషి సఖీ స్కీంపైనా మంత్రి వివరిస్తూ 90వేల మంది మహిళలు ఎస్‌హెచ్‌జిలనుంచి పారాఎక్స్‌టెన్షన్ వ్యసాయ కార్యకర్తలుగా శిక్షణ పొందారని, దీనివల్ల కుటుంబంలో వారికి అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ఇప్పటివరకూ 34 వేలమంది కృషి సఖిలు శిక్షణపొదారని, మొత్తం 70వేలమందికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మొత్తం 12రాష్ట్రాల్లో ఈ కృషి సఖిలను తర్ఫీదు నిస్తున్నట్లు చెప్పారు. గుజరాత్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో వీరికిశిక్షణ ఇస్తున్నట్లుచెప్పారు. వ్యవసాయరంగానికి 100 రోజులప్రణాళికను అమలుచేస్తున్నట్లు తెలిపారు.

# ఇరాన్‌కు జి7 కూటమి దేశాల హెచ్చరిక

**అపూలియా(ఇటలీ),జూన్ 15:** ప్రపంచంలోని ఏడుశక్తివంతమైన సంపన్న దేశాలు ఇరాన్‌ను హెచ్చరించాయి. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సహాయం చేయడం మానేయాలని, బాలిస్టిక్ క్షిపణులు,యుద్ధసంబంధిత సాంకేతికతలను రష్యాకు బదిలీచేయవద్దని కోరుతున్నామని అగ్రరాజ్యాధినేతలు హెచ్చరించారు. ఇదినేరుగా యుద్ధాన్ని ప్రోత్సహిస్తుందని, యూరోపియన్ భద్రతకు ముప్పు కలిగిస్తుందని వెల్లడించింది. ఫిబ్రవరిలో ఇరాన్ రష్యాకు పెద్దసంఖ్యలో శక్తివంతమైన ఉపరితంనుంచి ఉపరితలానికి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులను అందించిందని ప్రముఖ వార్తాసంస్థ కథనం ప్రచురించింది. తర్వాత బ్రిటన్ రక్షణ కార్యదర్శి గ్రాండ్ షాప్స్ కూడా ఈ వాదనను మళ్లీ లేవనెత్తారు. ఇరాన్ రష్యా చాలా ప్రతిష్టాత్మకమైన ఒప్పందం దిశగా ముందుకు సాగుతున్నాయి. ఇది మాజీ అధ్యక్షుడు హసన్ రౌహనీహయాంలో రూపొందించారు. ఇబ్రహీం రైసీ ఈ ఒప్పందం ప్రకటించారు. 2022లో పుతిన్‌తో సమావేశమై ముసాయిదాను అందించిన తర్వాత ఈ వ్యూహాత్మక సహకారం 20ఏళ్లలో ఇరుదేశాలమధ్య సంబంధాలను నొక్కి చెపుతుందని రైసీ చెప్పారు. ఈ ఏడాది ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని భావించారు. అయితే మిత్రదేశమైన ఇరాన్‌నుంచి కొన్ని సమస్యల కారణంగా ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు రష్యా గతవారంలో వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం వేళ ఇరాన్, రష్యా రెండుదేశాలపైనా పాశ్చాత్యదేశాలు ఆంక్షలు పెంచుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంలో ఇరాన్



రష్యాకు వందలాది కమికేజ్‌డ్రోన్లు సరఫరా చేసింది. ఇరాన్ తన బాలిస్టిక్ క్షిపణులను రష్యాకు ఇవ్వడానికి ఆలోచిస్తున్నట్లు కూడా వార్తలందాయి. గాజాపై ఇజ్రాయిల్, రష్యా ఉక్రెయిన్‌పైయుద్ధాలపట్ల జి7 కూటమి తీవ్రంగా స్పందించింది. ఈ రెండు యుద్ధాల్లో ఇరాన్ పాత్రను విశ్లేషించారు. అందుకోసమే జి7 కూటమి ఇరాన్‌ను తీవ్రస్థాయిలో హెచ్చరించింది.

## హామీల అమలుకోసం పెట్రోడీజిల్‌పై కర్ణాటక ట్యాక్స్ పెంపు



**బెంగళూరు, జూన్ 15:** కర్ణాటకలో పెట్రోలు డీజిల్ ధరలు ఒక్కసారిగాపెరిగాయి. లీటరుకు మూడురూపాయలు చొప్పునపన్ను విధించారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఈ కొత్తపన్న ఈనెల 15నుంచే అమలులోకి వచ్చింది. కర్ణాటక సేల్స్‌ట్యాక్స్ పెట్రోలుపై 25.92 శాతం నుంచి 29.84 శాతానికి పెంచుతున్నట్లుప్రకటించింది. అలాగే డీజిల్‌పై లీటరుకు 14.3 శాతంనుంచి 18.4శాతానికి పెంచుతున్నట్లు వెల్లడించింది. దీనితో పెట్రోలు డీజిల్ ధరలు కర్ణాటకలో లీటరుకు మూడు రూపాయలు, రూ.3.05 చొప్పున పెరగనున్నాయి. సంపన్నులు పెట్రోలు కొనుగోలుచేసే శక్తి ఉంటుందని మాలాంటివాళ్లు ఏంచేయాలని మధ్యతరగతి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం ఇటీవలి ఎన్నికల్లో ప్రకటించిన హామీల అమలుకోసం ఏటా 50వేల కోట్లనుంచి 60 వేల కోట్ల వరకూ ఖర్చవుతోంది. పైగా ట్రెజరీపై భారం పడుతోంది. ఈభారం భర్తీకోసం ఇపుడు పెట్రోలు డీజిల్‌పై రాష్ట్రప్రభుత్వ సుంకాలను పెంచేసింది. దీనివల్ల సుమారు 2500 నుంచి 3000 కోట్లవరకూ సమకూరవచ్చని అంచనా. కర్ణాటక పెట్రోలు డీజిల్ డీలర్ల అసోసియేషన్ ప్రకారం బెంగళూరులో లీటర్ పెట్రోలు 102.86 రూపాయలు కాగా డీజిల్‌ధర 88.94రూపాయలుగా అమలవుతుందని పెరిగిన ధరలు వెంటనే అమలుకు వస్తాయని ఆర్థికశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## మంత్రిపదవి ఛాన్స్‌వస్తే వదులుకోను..
# అజిత్‌పవార్ సతీమణి సునేత్ర పవార్

**ముంబయి,జూన్ 15:** కేంద్ర కేబినెట్‌లో మంత్రి పదవి అవకాశం వస్తే తప్పకుండా స్వీకరించేందుకు తాను సిద్ధమేనని మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సతీమణి సునేత్రా పవార్ అన్నారు. ఇటీవలే లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీకంచుకోట స్థానం అయిన బారామతిలో పోటీచేసి ఆ పార్టీనేత సుప్రియా సూలే చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే తాజాగా సునేత్రాపవార్ రాజ్యసభ ఉప ఎన్నికలకోసం నామినేషన్ దాఖలుచేసారు. ఇక్కడ ఆమెకు ప్రత్యర్థి లేకపోవడంతో సునేత్రా గెలుపు ఖాయమని తెలుస్తోంది. ఈ సందర్భంగా మీడియా అడిగినప్రశ్నకు సునేత్ర మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా అవకాశం వస్తే కచ్చితంగా స్వీకరిస్తానని, ఆ అవకాశం వినియోగించుకుంటానని చెప్పారు. బారామతిలో మేం ఘోరంగా ఓడిపోయాం. ఓటమికి గల కారణాలపై విశ్లేషణచేస్తాం. తగిన క్షేత్రస్థాయి చర్యలు



తీసుకుంటాం అని చెప్పారు. మహారాష్ట్రలో ఎన్సీపీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కూటమిలో భాగంగా ఒక్కసీటు కూడా దక్కించుకోలేకపోయింది. దీనితో ఈపార్టీకి కేంద్ర కేబినెట్‌లో అవకాశం దక్కలేదు. ఈపార్టీకి చెందిన సీనియర్ నాయకుడుప్రఫుల్‌పటేల్‌కు కేంద్ర సహాయ మంత్రి ఇస్తామని బిజెపి ప్రతిపాదించింది. ఆయన గతంలోనే కేంద్ర కేబినెట్ మంత్రిగాపనిచేసి ఉండటంతో బిజెపి ఇచ్చిన సహాయ మంత్రి పదవి ఆఫర్‌ను ఆయన తిరస్కరించిన సంగతి తెలిసిందే.

## దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రామ్‌ఫోసా ఎన్నిక


**దర్బన్, జూన్ 15:** దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రామాఫోసా రెండోసారి ఎన్నికయ్యారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్సీ), ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం వల్ల ప్రభుత్వ ఏర్పాటు సాధ్యమైంది. రామాఫోసాకు చెందిన ఎఎన్సీ, డెమొక్రటిక్ అలియన్స్, ఇతర చిన్న పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయి. విజయం ఖరారు అయిన తర్వాత రామ్‌ఫోసా ప్రసంగించారు. కొత్త కూటమి ప్రభుత్వాన్ని ఆయన



కొనియాడారు. దేశం మంచి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఓటర్లు తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా జరిగిన తాజా ఎన్నికల్లో ఎఎన్సీకి 40 శాతం, డిఎకు 22 శాతం ఓట్లు పోలయ్యాయి. కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని అసాధారణ చర్యగా ఎఎన్సీ ప్రధాన కార్యదర్శి ఫికిలే మలులా తెలిపారు. కొత్తగా ఏర్పాటు అయిన రామాఫోసా సర్కారు కేబినెట్‌లో డిఎ పార్టీ సభ్యులు కూడా ఉండనున్నారు. ఎఎన్సీ, డిఎ కూటమి మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సౌతాఫ్రికన్లు ఒపీనియన్ పోల్స్‌లో అభిప్రాయపడ్డారు. దశాబ్దాలపాటు ప్రత్యర్థులుగా ఎఎన్సీ, డిఎ పార్టీలు ఇప్పుడు కలిసికట్టుగా పోటీచేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. దాదాపు 30 యేళ్ల తర్వాత ఎఎన్సీ పార్టీ పార్లమెంట్‌లో మెజారిటీ కోల్పోయింది.

# వాళ్లు ప్రేమలో పడి పెళ్లిచేసుకున్నారు

**బీజింగ్, జూన్ 15:** ప్రేమకు వయసుతో పనిలేదు ప్రేమ గుడ్డిదని కూడా చాలామంది చెపుతుంటారు. అది నిజమేననేందుకు నిదర్శనంగా చైనాలో ఒక వింత ప్రేమ వివాహం జరిగింది. దేశంలోనే హువేయి ప్రావిన్స్‌లో ఓ వృద్ధాశ్రమంలో ఈ ప్రేమకథ మొదలయింది. వృద్ధాశ్రమంలో ఉంటున్న 80ఏళ్ల వృద్ధుడు లీ అక్కడే పనిచేసే 23ఏళ్ల జియా ఫాంగ్‌లు ఇద్దరూ ప్రేమలో పడ్డారు. మొదట వృద్ధుడు లీ ఉద్యోగిని జియాను ప్రేమిస్తున్నట్లు చెప్పడంతో ఆ తర్వాత ఆమె కూడా ఆతడి లవ్ ప్రపోజల్‌కు ఆమోదం తెలిపింది. ఈవిషయం వినేందుకు విచిత్రంగా ఉన్నా అదే నిజం. మొదట వీరిద్దరిమధ్య మంచి స్నేహం ఏర్పడింది. అయితే వారి స్నేహం కాస్తా ప్రేమగా మారి తర్వాత పెళ్లికి దారితీసింది. ఇకపోతే యువతి ఆ వృద్ధుడిలో పరిణతి, విజ్ఞానాన్ని ఇష్టపడగా ఆ వృద్ధుడు ఆ అమ్మాయి అందానికి ఆకర్షితుడయ్యాడు. ఇకపోతే ఈ విషయం తెలుసుకున్న ఆ యువతి కుటుంబం వివాహానికి అంగీకరించకపోవడంతో ఆమె బంధువులతో సంబంధాలను తెంపుకుని వృద్ధుడిని పెళ్లిచేసుకోవాలని నిర్ణయించింది. వారిద్దరివివాహానికి కుటుంబసభ్యులు కూడా ఎవ్వరూ హాజరుకాలేదు. చిన్న కార్యక్రమం తరహాలో వీరి వివాహం జరిగింది. ఆ ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వారిద్దరిమధ్య



ఉన్న ప్రేమను తెలిపే ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

## మరోసారి 'మెలోడీ' మూమెంట్: మోడీ, మెలోని మరో సెల్ఫీ వైరల్

**రోమ్, జూన్ 15:** ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీతో ఇటలీప్రధాని జార్జియా మెలోనీ సెల్ఫీ దిగారు. 'మెలోడీ' పేరుతో ఆ ఫొటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి వీరిద్దరూ స్వీయచిత్రం తీసుకున్నారు. దీంతో ఈ 'మెలోడీ' మూమెంట్ మళ్లీ ట్రెండింగ్‌గా మారింది. ఇటలీలోని అపులియా వేదికగా జి7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రధాని మోడీకి ఇటలీ ప్రధాని మెలోని 'నమస్తే' అంటూ సాదర స్వాగతం పలికారు. కొద్దిసేపు వీరిద్దరూ ముచ్చటించుకున్నారు. సమావేశాలు పూర్తయిన అనంతరం మోడీతో మెలోనీ సెల్ఫీ తీసుకున్నారు. ప్రస్తుతం ఈఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతోపాటు ఈ సెల్ఫీ విడియోను



మెలోనీ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. 'హాయ్ ఫ్రెండ్స్, ఫ్రమ్ మెలోడీ' అని క్యాప్షన్ ఇచ్చారు. గతేడాది డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరి సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోడీతో తీసుకున్న స్వీయచిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరిపేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అప్పటి నుంచి ఈ మెలోడీ పదం ట్రెండ్ అయ్యింది. కాగా నాటి ఫొటోపై ప్రధాని మోడీ కూడా స్పందిస్తూ.. 'స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది' అని బదులిచ్చారు. ఇక, జీ7 సదస్సు లో భాగంగా ప్రధాని మోడీ శుక్రవారం వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. అమెరికా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జపాన్ సహా పలు దేశాల అధినేతలతో విడివిగా సమావేశయ్యారు. వరుసగా మూడో దఫా ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు మోడీకి పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.



# ఇందిరాగాంధీ మదర్ ఆఫ్ ఇండియా
## కేంద్ర మంత్రి సురేష్ గోపి వ్యాఖ్యలు

**తిరువనంతపురం, జూన్15:** కేరళలోని త్రిశూర్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపితరఫున ఎన్నికైన సినీ నటుడు సురేశ్‌గోపి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీని 'మదర్ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించారు. కేరళకు చెందిన కాంగ్రెస్ మాజీ సిఎం కరుణాకరన్, మార్క్సిస్టు నేత ఇకె నాయనార్‌లు తన రాజకీయ గురువులుగా పేర్కొన్నారు. మోడీ కేబినెట్‌లో సహాయమంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం త్రిశూర్‌లో పర్యటించారు. కరుణాకరన్ స్మారకమైన మురళీ మందిరాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన గురు సమానులైన కరుణాకరన్‌కు నివాళులర్పించేందుకు ఇక్కడికి వచ్చానని సురేశ్ గోపి పేర్కొన్నారు. మార్క్సిస్టు నేత నాయనార్, ఆయన భార్య శారద టీచర్‌ను సైతం తల్లిదండ్రులతో సమానంగా భావిస్తానని చెప్పారు. కన్నూర్‌లోని నాయనార్ నివాసాన్ని ఇటీవలే సందర్శించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీని మదర్ ఆఫ్ ఇండియాగా అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మూలపురుషుడు కరుణాకరన్ అని చెప్పారు. పాలనా విషయాల్లో ఆమె సాహసోపేత నిర్ణయాలు తీసుకునేవారని పేర్కొన్నారు. 2019 లోనే మురళీమందిరాన్ని సందర్శించాలని అనుకున్నానని, రాజకీయ కారణాల వల్ల అప్పట్లో కుదరలేదన్నారు. త్రిశూర్ స్థానం నుంచి సురేశ్‌గోపి విజయం సాధించారు.

## దయచేసి ఢిల్లీకి నీరు విడుదల చేయండి: మంత్రి అతిశీ

**న్యూఢిల్లీ, జూన్ 15:** హీట్‌వేవ్ కారణంగా ఢిల్లీ ప్రజలు నీటి సంక్షోభంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిశీ ఆవేదన వ్యక్తం చేశారు. హర్యానా రాష్ట్రం మానవతా దృక్పథంతో నీరు విడుదల చేయాలని ఆమె కోరారు. ఇటీవల దేశ రాజధానికి 137



క్యూసెక్కుల మిగులు జలాలను విడుదల చేయాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. హిమాచల్ ప్రదేశ్ విడుదల చేసిన నీరు ఢిల్లీకి అందేలా చూడాలని సూచించింది. ఢిల్లీలో తాగునీటి కొరత 'అస్తిత్వ సమస్య'గా మారిందని కోర్టు పేర్కొంది. హిమాచల్ నీటిని విడుదల చేసిందని, ఆ నీరు హర్యానా మీదుగా ప్రవహిస్తున్నందున ఢిల్లీకి కావాల్సిన నీటి వాటాను బిజెపి పాలిత రాష్ట్రం హర్యానా విడుదల చేయడం లేదని ఆప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందించాలని కోరుతూ ఢిల్లీ ప్రభుత్వం గత వారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హర్యానా, యూపి, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఒక నెల పాటు అదనంగా నీరు విడుదల చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. నీటిని వృథా చేసినవారికి రూ.2,000 జరిమానా విధిస్తామని పేర్కొంది.

## ఫ్రాన్స్ అధ్యక్షుడి వైపు మెలోనీ సీరియస్ లుక్.. విడియో వైరల్


**రోమ్, జూన్ 15:** జి7 సమావేశాల్లో భాగంగా ఇటలీ ప్రపంచస్థాయి నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా జరిగిన డిన్నర్‌లో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ పొడిపొడిగా పలకరించుకున్నారు. ఆ సమయంలో ఆమె మెక్రాన్‌ను సీరియస్‌గా చూసిన చూపు వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. జూన్ 13 నుంచి శనివారం వరకు ఇటలీలో జి7 సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నేతలు బిజిబిజీగా చర్చలుజరిపారు. ఈ సందర్భంగా మెలోనీ, మెక్రాన్ మధ్య కూడా



భేటీ జరిగింది. జి7 తుది ప్రకటనలో గర్భవిచ్ఛిత్తి హక్కులను ఎలా పొందుపర్చాలన్న విషయమై వీరిద్దరూ చర్చించుకున్నారు. దానిపై ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దాంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. తుది ప్రకటనలో సురక్షితమైన చట్టబద్ధ అబార్షన్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఆ పదాన్ని తొలగించడంపై మీడియాతో మాట్లాడుతూ మెక్రాన్ విచారం వ్యక్తం చేశారు. స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం విషయంలో ఫ్రాన్స్‌కున్న అభిప్రాయమే మిగతా దేశాలకు ఉండాలని ఏమీ లేదన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల కోసం ఈ జి7 సదస్సును ఫ్రాన్స్ అధ్యక్షుడు ఉపయోగించుకున్నారని మరోవైపు మెలోనీ ఆరోపించారు.

# కింది బెర్త్‌పై మూత్రంపోసిన సైనికుడు

**న్యూఢిల్లీ,జూన్ 15:** ఢిల్లీనుంచి ఛత్తీస్‌గడ్‌లోని దుర్గ్‌కు బయలుదేరిన గొండ్వానా ఎక్స్‌ప్రెస్‌లో పై బెర్త్‌లో పడుతున్న ఆర్మీ జవాన్ నిద్రిస్తూనే మూత్రం పోయడంతో కిందిబెర్త్‌పై ఉన్న మహిళపై పడింది. దీనితో ఆమె భర్తను నిద్రలేపి పరిస్థితి వివరించగా ఇద్దరూ కలిసి ఆర్పీఎఫ్‌కు ఫిర్యాదుచేసారు. తన చిన్నారి పాపతో కలిసి ఆమె కిందబెర్త్‌పై నిద్రిస్తుండగా హటాత్తుగా నీళ్లు వచ్చి పడ్డాయనుకుంది. అయితే తీరాచూస్తే ఆర్మీలో పనిచేసే వ్యక్తి నిద్రలోనే మూత్రం పోసే అలవాటు ఉందో ఏమోకానీ వెంటనే పోసేసాడు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ వద్ద ఈసంఘటన జరిగింది. ఫిర్యాదు చేయడంతో రైల్వేపోలీసులు వచ్చారు. సైనికుడు మూత్ర విసర్జన చేసిన స్థలంలో ఫోటోలు తీసారు. ఆ సైనికుడిని ఏమీ అనకుండా అక్కడనుంచి వెళ్లిపోయారు. రైలు ఝాన్సీ చేరుకున్న తర్వాత మరికొందరు అధికారులు వచ్చి లలిత్‌పూర్ చేరుకున్నాక చర్యలు తీసుకుంటామని ఆర్పీఎఫ్‌తోపాటు ప్రభుత్వరైల్వే పోలీస్, ఎంసిఎఓ అధికారులు హామీ ఇచ్చారు. ఆ సైనికుడిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సైనికుడు మద్యం మత్తులో ఉన్నాడని అతడి ప్యాంట్‌తడిసి ఉందని ఆర్పీఎఫ్ అధికారి



సంజయ్ ఆర్య వివరించారు. ఆర్పీఎఫ్ సిబ్బంది వచ్చిన సమయంలో అక్కడ మహిళ లేరని, అందుకే సైనికుడిని రైలు దింపలేదని వివరించారు. అధికారుల తీరుతో విసుగుచెందిన మహిళ వదలకూడదని నిర్ణయించుకుంది. ఈ ఘటనకు సంబంధించి ప్రధాని కార్యాలయం, రైల్వేమంత్రికి ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసారు. ఆవ్యక్తిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ చేసింది.

# కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న వీడియోలు తొలగించండి
## సునీతా కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్15:** ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. మార్చి 28న అరవింద్ కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న దృశ్యాలు, ఆడియో రికార్డులను ఆమె తన సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించాలని ఆదేశించింది. అలాగే అవి ఎక్కడున్న తీసివేయాలంటూ ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు ఇచ్చింది. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఆ కేసు విచారణలో భాగంగా మార్చి 28న ఆయన వ్యక్తిగతంగా హాజరై స్వయంగా వాదనలు వినిపించారు. ఆప్‌ను ఒక అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆ సందర్భంగా ఆరోపించారు. ఆ వాదనకు సంబంధించిన ఆడియో, వీడియోను ఆప్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో పోస్టు చేశాయంటూ ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అలా విచారణలను రికార్డు చేయడం 'హైకోర్టు ఆఫ్ ఢిల్లీ రూల్స్ ఫర్ వీడియో కాన్ఫరెన్సింగ్ ఫర్ కోర్ట్స్' నిబంధనల ప్రకారం నిషిద్ధమంటూ ఆ పిటిషనర్ వాదించారు. వీటిని వైరల్ చేయడం ద్వారా న్యాయవ్యవస్థ, న్యాయమూర్తుల ప్రతిష్టకు భంగం కలిగించేందుకు యత్నించారని వెల్లడించారు. ఇదంతా ఆప్, అరవింద్ కేజ్రీవాల్ కుట్రలో భాగమని ఆరోపించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకోవాలంటూ కోరారు. ఒక ఎక్స్ యూజర్ అప్‌లోడ్ చేసిన ఆడియో రికార్డింగ్‌ను సునీత కూడా తన సోషల్ మీడియా ఖాతాల్లో రీపోస్టు చేశారు. ఈ నేపథ్యంలో సదరు పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వాటిని తొలగించాలంటూ సునీతతో పాటు సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారి చేసింది. ఇదిలా ఉంటే తన అరెస్టును సవాల్ చేస్తూ



కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై విచారణ ఆలస్యమవుతుండడంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు జూన్ 2న తిరిగి జైలు అధికారుల ముందు లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతో పేదల జీవితాల్లో వెలుగులు



### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
### భట్టికి వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు
### ముఖ్యమంత్రి రేవంత్ ‘ఎక్స్’ వేదికపై గ్రీటింగ్స్
### ప్రజాభవన్, గాంధీభవన్‌లో జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం భట్టితో కలిసి దిగిన ఫొటోను శనివారం ‘ఎక్స్’ వేదికపై జతపరిచి శుభాకాంక్షలతో అభినందించారు. ఉపముఖ్య మంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టికి హృద పూర్వక శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయు రారోగ్యాలను ప్రసాదించి ప్రజలకు మరింత సేవ చేసే శక్తినికి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నానని ఆయన ట్వీట్ చేశారు. గాంధీభవన్‌లో యువజన కాంగ్రెస్ నాయకులు సిందం శశికాంత్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ నరసింహయాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, రాకేష్ కృష్ణన్, రెడ్డిమల్ల భాను, ఆవునూరి రాజ్ కుమార్, గుడిసె ప్రభాకర్, సంగారెడ్డి, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్నేషనల్ స్కూళ్లకు ధీటుగా రెసిడెన్షియల్ పాఠశాలు : భట్టి విక్రమార్క**

పీపుల్స్ మార్చ్ రథసారధి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు అంగరంగవైభంగా ప్రజాభవన్‌లో జరిగాయి. డిప్యూటీ సిఎంకు పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఎఐసిసి కార్య దర్శి గిడుగు రుద్రరాజు, రోహిత్‌చౌదరి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. ఎఐసిసి సెక్రటరీ సంపత్‌కుమార్ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాంచందర్ నాయక్, బాలు నాయక్, మాలోతు రాందాస్, వీర్లపల్లి శంకర్ స్టేట్ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ రాజయ్య, ఎంపి బలరామ్ నాయక్ ఉన్నత విద్యాశాఖ చైర్మన్ లింబాద్రి తదితరులు అభినందనలు తెలిపారు. ప్రజా భవన్‌లో 50కిలోల కేక్‌ను కట్‌చేశారు. అక్క డున్న పోచమ్మ ఆలయంలో పూజలు చేసి 200 మంది పూజారులకు కానుకలు పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట నుంచి వేద పండితులు వచ్చి స్వామి వారి చిత్రపటం శ్వేతవస్త్రం, ప్రసా దం బహూకరించారు. గజమాలతో సత్కరిం చారు. సెక్రటేరియట్ కూడా అభిమానులతో కిక్కిరిసి పోయింది. గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ప్రతిభ కేంద్రం బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఇందిరమ్మ రాజ్యంతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు ఉండేలా రెసిడెన్షియల్ స్కూల్‌లను తీర్చిదిద్దుతామని ఆయన ప్రకటించారు. ప్రతి మండంలో ఇంటర్‌నేషనల్ స్కూళ్లకు దీటుగా 20నుంచి 25 ఎకరాల్లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే బడ్జెట్‌లో నిధులు కేటాయించామని తెలిపారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్‌లో జన్మదిన వేడుకలు జరుపు కోవడం గర్వంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆడంబ రాలకు వెళ్ళే రాజకీయ నాయకులకు భిన్నంగా సాదాసీదాగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారన పొన్నం కితాబు ఇచ్చారు.

# రూ. కోటి 83 లక్షల విలువైన అక్రమ మద్యం ధ్వంసం

### సుంకం చెల్లించకుండా మద్యం కొనుగోలు చేయొద్దు
### ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ దశరథ్


మద్యాన్ని ధ్వంసం చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అత్తాపూర్), జూన్ 15, ప్రభాతవార్త :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇతర రాష్ట్రల నుంచి ప్రయాణి కులు తీసుకువచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను భారీ మొత్తంలో ఎక్సైజ్ పోలీసులు ధ్వంసం చేశారు. శనివారం రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పర్ పల్లి ఎక్సైజ్ కార్యా లయంలో 686 కేసులో పట్టు బడిన కోటి 83 లక్షలు విలువ చేసే మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేశారు. ఈ సందర్భం గా ఎక్సైజ్ డిప్యూటి సూపరింటెండెంట్ దశరథ్ మాట్లాడుతూ....గత సంవత్సరం మార్చి నుండి డిసెంబర్ వరకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల నుంచి 10,వేల 222 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిలో కొందరు వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి ఖరీదైన మద్యాన్ని సుంకం చెల్లించకుండా తీసుకొచ్చినట్లు తెలిపారు. వారి నుంచి స్వాధీనం చేసుకొని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. తక్కువ ధరకు వస్తుందని సుంకం చెల్లించని మద్యాన్ని ఎవరు కొనుగోలు చేయొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ దేవేందర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌కు ఏజెంట్‌గా పనిచేసిన కలెక్టర్ క్రాంతి
### టిపిసిసి అధికార ప్రతినిధి కెఎస్‌వి చారి

**హైదరాబాద్, జూన్15,ప్రభావార్త:** బిఆర్‌ఎస్ ఏజెంటుగా పనిచేస్తూ కలెక్టర్ వల్లూరి క్రాంతి గద్వాల జిల్లాలలో ధరణి పేరుతో వచ్చిన అప్లికేషన్ల మీద లక్షల కోట్లు అవినతి అక్రమాలకు పాల్పడినందని టిపిసిసి అధికార ప్రతినిధి కెఎస్‌వి చారి ఆరోపించారు. శనివారం కలెక్టర్ వల్లూరి క్రాంతిపై చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శి శాంతి కుమారికి ఫిర్యాదు చేసిన అనం తరం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లా డుతూ 12 మండలాలలో క్రాంతి తనచేతివాటం చూపిం దని వక్ఫ్‌బోర్డు భూములకు కూడా పట్టాలు చేశారని ఆరోపించారు. తన తండ్రితో డీల్ కుదిరితే డేటాను ఎంట్రీ చేశారని కెఎస్‌వి చారీ వివరించారు. టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు వెన్ను దన్నుగా ఉంటూ ఆమె ప్రభుత్వంకు ఎజెంటుగా వ్యవహరించారని ఆరోపించారు. రాజోలి మండలంలో సర్వేనెంబర్ 156/39లో పివోబి భూమిని కూడా తండ్రి ద్వారా డీల్ చేసుకొని తొలగించారు. అలం పూర్‌లో గట్టు మండలంలో భూదాన్ భూములు పివోబి నుంచి తొలగించారు. గట్టు ఇరిగేషన్ స్కీమ్‌లో రికార్డులో లేనటువంటి భూములను రికార్డులో ఉన్నట్లు చూపి ఆర్డీవో రాములు కలెక్టర్ క్రాంతి 400 బినామి రైతులను సృష్టించి దోచుకున్నారని ఆరోపించారు. అలంపూర్ క్రాస్ రోడ్‌లో 268 సర్వేనెంబర్‌లో భూమిని అసలు వ్యక్తిని కాదని వేరొక రెండో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారని సిఎస్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు.

# విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు వెలుగుచూడాలి

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలు బయటకు రావలి కెసిఆర్ విచారణకు సహకరించాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కెసిఆర్‌కు భయం మొదలైంది అందుకే 12 పేజిల ఉత్తరం రాసి తాను విచారణకు రానని ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. తప్పులు చేయకపోతే అదే విషయం కమిషన్ ముందుకు వెళ్ళి చెప్పుకోవచ్చుకదా అని మహేశ్‌కుమార్ సలహా ఇచ్చారు. విద్యుత్ కొనుగోళ్ళలో భారీ కుంభకోణం జరిగింది. ఇది ప్రజలకు తెలియాల్సినఅవసరం ఉందని ఆయన అన్నారు. కమిషన్ ముందు హాజరైతే చేసిన తప్పులు ముందుకు వస్తాయని ఆయనలోభయం మొదలైందని అన్నారు.

**అన్ని మీరే కదా చేసింది.. కెసిఆర్‌పై అద్దంకి దయాకర్ వ్యాఖ్యలు**

కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పేరును బదనాం చేస్తుందనడంలో ఏలాంటి అర్థం లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అద్దంకి దయాకర్ అన్నారు. అన్ని చేసింది మీరేకదా అని అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పుడు విచారణలో పేరు రాగానే కెసిఆర్ ఇబ్బంది పడుతున్నారని దయాకర్ ఎద్దేవా చేశారు. కెసిఆర్ బెదిరించే ధోరణి సరికదాదని విచారణ ముందుకు సాగకుండా చేసే పనిచేయొద్దు అని హితవు చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేయడానికి విచారణ ఆదేశించామని ఎవరినో నిందితులుగా చేయడానికి కాదు అని దయాకర్ స్పష్టం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రూ. 2 కోట్ల బంగారు, వజ్రాలు, వెండి నగల జప్తు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న రెండు కోట్ల రూపా యల విలువ చేసే బంగారు, వజ్రాలు, వెండి నగలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. సికింద్రాబాద్‌లోని మెట్టుగూడకు చెందిన బజ్జూరి పూర్ణచందర్ (49) ఓ వ్యాపారి. ఇతనికి పరిచయం వున్న వరంగల్‌కు చెందిన డ్రైవర్ సయ్యద్ బాబా షరీఫ్ (25)తో కలిసి కారులో శుక్రవారం రాత్రి రెండున్నర కిలోల బంగారు, వజ్రాల నగలతో పాటు ఒక కిలో వెండి నగలను తీసుకు పోతుండగా మెట్టుగూడలోని అపర్ణా ఉస్మాన్స్ ఎవరెస్ట్ అపార్ట్‌మెంట్స్ వద్ద ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీలో దొరికి పోయారు. కారులో ఎలాంటి పత్రాలు లేని బంగారు, వజ్రాల నగలతోపాటు కిలో వెండినగలు వుండడం పోలీసులు గమనించారు. దీని గురించి పూర్ణచందర్ కానీ డ్రైవర్ బాబా షరీఫ్ కానీ సరైన సమాధానం ఇవ్వలేక పోయారు. దీంతో పోలీసులు ఆ నగలను జప్తు చేసి ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు. కారుతోపాటు మూడు సెల్‌ఫోన్లను కూడా జప్తు చేశారు.

## గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి
### టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌కు బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వినతి

**హైదరాబాద్, జూన్15,ప్రభావార్త:** టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 పరీక్షల నిర్వహనలో పారదర్వకంగా నిర్వహించాలని బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుల మహేందర్ టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డిని కోరారు. శనివారం టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యువమోర్చా అధ్యక్షుల మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ 1 మెయిన్స్ అభ్యర్థులు ఎంపిక విషయంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిని ఏదైతే 1:100 ప్రకారం మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గ్రూప్ 2, గ్రూప్ 3 సంబంధించిన పోస్టులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల పవన్‌రెడ్డి, కుండే గణేష్, బొంగేని సురేష్, తరున్‌రెడ్డి, కుమార్‌యాదవ్, చిత్తరంజన్‌రెడ్డి, అశోక్, అరవింద్, దయాకర్, శ్రీనాత్, సుధీంద్రశర్మ, గోవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# బిసి కులగణన తక్షణమే చేపట్టాలి


ధర్నాలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, ఆర్.ఎస్.ప్రవీణ్ తదితరులు

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య
### కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేసే దాకా పోరాటం
### బిఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సమగ్ర కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో యేళ్లుగా పాలకులు బీసీలను బిక్షగాళ్లను చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కుల కోసం రక్తం చిమ్మిన తెలంగాణ నేలపై బీసీలకు అన్యాయం చేస్తే పాలకులు తగిన మూల్యం చెల్లిం చక తప్పదని హెచ్చరిం చారు. బీఆర్‌ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నాలుగు నెలల్లో బీసీ కుల గణన చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ఆ మాటే మర్చిపోయారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ఆరునెలలు అయినప్పటికీ ఆ డిక్లరేషన్‌లో ఏ ఒక్క అంశంపై కనీసం కదలిక లేదంటే కాంగ్రెస్‌కు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్ మాట్లా డుతూ కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వానికి ఓటమి భయాన్ని చూపించి, చెమటలు పట్టించిన శక్తి బీసీలదని అన్నారు. పంచాయతీల్లో సర్పం చ్‌లు లేకుంటే కేంద్ర నిధులు రాకపోవచ్చని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు అధ్యక్షతన వహించిన బీసీ జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, అధికారం కోసం బీసీలు మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యాక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం, బీసీ కమీషన్ మాజీ సభ్యులు గౌరీశంకర్, బీఆర్‌ఎస్ యువ నాయకులు ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఎస్ శిక్షణలో ఉన్న కూతురుకు అకాడెమీ డిప్యూటీ డైరెక్టర్ శాల్యూట్


ఐఎఎస్ అధికారి అయిన కూతురు ఉమా హారతికి శాల్యూట్ చేస్తున్న టిఎస్‌పిఎ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

### టిఎస్‌పిఎలో అరుదైన ఘటన

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** నగర శివార్లలోని హిమాయత్‌సాగర్‌లోని రాష్ట్ర పోలీసు అకాడమి (టిఎస్‌పిఎ) శనివారం అరుదైన ఘట నకు వేదికగా మారింది. రాష్ట్రంలో ఆయా ప్రాం తాలలో శిక్షణలో వున్న ఏడుగురు ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారులు అకాడమిలో జరిగే శిక్షణ నిమిత్తం వచ్చారు. అకాడమిలో డిప్యూటీ డైరె క్టర్‌గా వున్న వెంకటేశ్వర్లు ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారిగా అకాడమికి వచ్చిన తన కూతురు ఉమా హారతికి శాల్యూట్ చేశారు. కాగా వెంకటేశ్వర్లు కూతురు ఉమాహారతి రెండేళ్ల క్రితం సివిల్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి ఐఎఎస్‌కు ఎంపికవడంతోపాటు తెలంగాణ క్యాడర్ అందుకున్నారు. ఆమె ప్రస్తుతం వికారా బాద్ జిల్లాలో శిక్షణలో వున్నారు. శనివారం తోటి ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారులతో కలిసి పోలీసు అకాడమికి రాగా అక్కడి అధికారులు వారికి స్వాగతం పలికి అక్కడ జరుగుతున్న శిక్షణల గురించి తెలిపారు. ఇదే సమయంలో డిప్యూటీ డైరక్టర్ వెంకటేశ్వర్లు అకాడమికి వచ్చిన ఐఎఎస్ అధికారి అయిన తన కూతురు ఉమా హారతికి శాల్యూట్ చేయడం అక్కడి అధికారులను ఆనంద పరిచింది.

## రెవెన్యూ శాఖ పనితీరుపై సీనియర్ నేత విహెచ్ అసహనం

**హైదరాబాద్, జూన్ 15,ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఏం ప్రభుత్వం ఇది అంటూ సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు సంచనల వ్యాఖ్యలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఓ పని కోసం తాను కోదండరెడ్డి స్వయంగా రెవెన్యూ కార్యాలయంకు వెళ్ళిన సిబ్బంది సరిగా స్పందించలేదని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవహారశైలిపై కూడా ఆయన అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూశాఖ పనితీరు మరింత దారణంగా మారిందని ఆయన అన్నారు. కోర్టులో కేసు ఉన్న భూములకు హెచ్‌ఎండిఏ పర్మిషన్ ఇచ్చా రని ఆరోపించారు. ఖమ్మం బహిరంగ సభలో రాహుల్‌గాంధీ ఇందిరమ్మ ఇచ్చిన భూము లను లబ్దిదారులకు ఇస్తామని ప్రకటిం చారని కానీ రెవెన్యూశాఖ మంత్రికి నివేదకి ఇచ్చినా ఇంత వరకు స్పందనలేదని ఆవేదన చెందారు.

# విమానాల్లో తిరుగుతూ చోరీలు చేస్తాడు

### నిందితుడిని అరెస్ట్ చేసిన శంషాబాద్ పోలీసులు
### కిలో బంగారు ఆభరణాలు స్వాధీనం

**శంషాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** విమానాలలో దర్జాగా తిరుగుతూ మహిళా ప్రయాణికులను టార్గెట్ చేసి బంగారు గొలుసులను చోరీ చేస్తున్న ఓ వ్యక్తిని శంషాబాద్ ఆర్డీఐఏ పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన పాతనేరస్తుడు రాజేష కపూర్ వద్ద కిలో బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. అతనికి సహకరిస్తున్న మరో వ్యక్తి పారారీలో ఉన్నట్లు శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి మాట్లా డుతూ నిందితుడు రాజేష్‌కపూర్‌పై గతంలో కూడా పలు కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. ఢిల్లీకి చెందిన రాజేష్‌కపూర్‌తోపాటు మరో నిందితుడు కలిసి విమానాలలో ప్రయాణం చేస్తూ మహిళలకు, వృద్ధులకు లగేజి చేరవేయడంలో సహకరి స్తున్నట్లు నటిస్తుంటారు. వారికి అవసరం లేకున్నా వీరు జోక్యం చేసుకుని పరిచయం చేసు కుని సహకరిస్తున్నట్లు వ్యవహరిస్తూ ఉంటారు. ప్రయాణ సమయాల్లో అదును చూసి వార బ్యాగులలో ఉన్న విలువైన వస్తు వులను బంగారు నగలను కొట్టేస్తుంటారు. ఇతనిపై గతంలో కూడా పలు కేసులు నమోద య్యాయని నారాయణరెడ్డి వివరించారు. ఎయిర్ పోర్ట్‌లో అనుమా నాస్పద స్థితిలో సంచరిస్తుండగా వలపన్నీ పట్టుకున్నారు. నిందితుడిని విచా రించి అతని వద్ద కిలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన నగలను విక్రయించి జల్సాలు చేయడం బెట్టింగులు చేస్తుంటారని తెలి పారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నట్లు వివరిం చారు. ఈ సమావేశంలో శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు, ఇన్స్‌పెక్టర్ బాలరాజు డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## బాలికపై అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తల్లి ఒడిలో నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను మిల్లులో పనిచేస్తున్న కార్మికుడు ఎత్తుకుపోయి అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన తీవ్రంగా కలచి వేసిందని కూనంనేని అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సమీపంలో మిల్లులో నిద్రిస్తున్న బాలికను నిందితుడు ఎత్తుకెళ్లడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. అతనిని కఠినంగా శిక్షించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని కూననేని కోరారు. బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించి ఆదుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కనబడుట లేదు!
### పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నేతల ఫిర్యాదు

**గజ్వేల్, జూన్ 15, ప్రభాతవార్త:** గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కనబడుటలేదని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గ నేతలు శనివారం గజ్వేల్ పోలీస స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతకు ముందు కెసిఆర్ కనబడుటలేదని ముద్రించిన ఫ్లెక్సీలను, పోస్టర్లను గోడలకు అతికించారు.

ఈ సందర్భంగా బిజెపి నాయకుడు బండారు మహేష్ మా ట్లా డుతూ గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కెసిఆర్‌ను మూడుసార్లు గజ్వేల్ నుండి ఎమ్మె ల్యేగా గెలిపిస్తే రెండుసార్లు ముఖ్య మంత్రి పదవి అనుభవించారని, మూడోసారి అహం కారమే తనను అంతం చేసిందని, పదవి పోయి నప్పటి నుండి గజ్వేల్ ప్రజలకు కనబడటం లేద న్నారు. డబుల్ బెడ్ ఇళ్లు గజ్వేల్ పట్టణ కేంద్రంలో 5వేల మంది దరఖాస్తు పెట్టుకుంటే కట్టించిన ఇళ్లు 1100 కాగా 1100 మందికి టోకెన్లు ఇచ్చి 2 సంవత్సరాలు కావస్తున్నా లబ్ధి దారులకు కేటాయించలేదన్నారు.

కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగు ముదిరాజ్, పెండ్యాల శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, మేక ఉమ, వంజరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల బాధితులు, దివ్యాంగులకు ఉచిత వైద్యం


ఉచిత వైద్యశిబిరంలో మాట్లాడుతున్న సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు డిసిపి కవిత తదితరులు

### ఆశా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం
### నిర్వాహకుల సేవలకు కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి ప్రసంశలు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగంలోని మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) కూకట్‌పల్లిలోని ఆకార్ ఆశా ఆసుపత్రి నిర్వాహ కులు నగరంలోని మురికి వాడల్లో వుంటూ రోడ్డు, అగ్ని ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వారు, పుట్టుకతో అంగ వైకల్యం కలిగి వైద్యం చేయించుకోలేని పరిస్థి తుల్లో వున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందిం చేందుకుగానూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పబ్లిక్ గార్డెన్స్ లోని భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో వుంటూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ట్రామా దశకు చేరిన వారు, అగ్నిప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వారు, పుట్టుకతో అంగ వైకల్యం వున్న వారికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు మహిళా భద్రతా విభాగం పోలీసులు, ఆకార్ ఆశా ఆసుపత్రి నిర్వాహకులు ముందుకు రావడం శుభ సూచకమని అన్నారు. ఈ క్రమంలో మురికివాడల్లో వుండే రోగులను ఎంపిక చేసేందుకు మ హిళా భద్రతా విభాగం, ఆకార్, ఆశా ఆసుపత్రి చేసిన కృషిని ఆయన కొని యాడారు. ఎంపిక చేసిన రోగుల్లో కొందరికి ఆపరేషన్లు చేయనున్నారని, దీని తరువాత వారు సాధారణ జీవితం గడిపే వీలుందని ఆయన తెలిపారు. ట్రోమా దశలో వున్న కొందరు రోగులతో ఈ సందర్భంగా కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడి వారికి ధైర్యం చెపా ్పరు. మహిళా భద్రతా విభాగం డిసిపి ధార కవిత మాట్లాడుతూ తమ విభాగం చేబట్టిన ఈ కార్యక్రమంలో మురికివాడల్లో వుండే పేదలే కాకుండా కొందరు పోలీసులు కూడా వున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 197 మంది రోగులు హాజరవగా ఇందులో 150 మంది పుట్టు కతోనే పలురకాల వైకల్యం ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. ఇందులో 60 మందికి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయనున్నారని ఆమె అన్నారు. బీద వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఆకార్ ఆశా ఆసుపత్రి నిర్వాహకుల సేవలను డిసిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిసిపి శ్వేత, ఆకార్ ఆశా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శాలిని సంప్రీతి, డాక్టర్ తేజస్వీ దాస్, షీ బృం దాలు, భరోసా కేంద్రం అధికారులు పలువురు పాల్గొన్నారు.

# అటవీ భూములను సంరక్షించాలి

## పోడు భూముల్లో సాగుచేసుకుంటున్న రైతుకుటుంబాలకు ఎలాంటి హాని తలపెట్టొద్దు: మంత్రులు కొండా సురేఖ, సీతక్క

**హైదరాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేషన్ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో పోడు భూముల్లో సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నితమైన పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, క్రమశిక్షణ చర్యలకు గురికావొద్దని మంత్రి సురేఖ సూచించారు. శనివారం సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, అదనపు సెక్రటరీ ప్రశాంతి, డిప్యూటీ సెక్రటరీ శ్రీలక్ష్మి, పిసిసిఎఫ్ దోబ్రియాల్, సిసి ఎఫ్‌లు భీమా నాయక్, ప్రభాకర్, డిఎఫ్ఓలు రాహుల్ కిషన్‌యాదవ్, కిష్టాగౌడ్, సిద్దార్థ్ విక్రం సింగ్, విశాల్, నీరజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతుల హక్కులను కాపాడంలోనూ, అటవీశాఖ భూములను కాపాడే విదులను నిర్వర్తిస్తున్న అటవీఅధికారులకు



శనివారం సచివాలయంలో పోడుభూములపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు సురేఖ,సీతక్క


రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం ఎంతో సమ న్వయంతో ముందుకు పోతుందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోర్ గ్రామంలో ఎఫ్ ఆర్ఓ, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులపై గిరిజనులు చేసిన దాటిని మంత్రి సురేఖ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, రాష్ట్ర అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణకు అంతే ప్రాధాన్యత ఇస్తామన్నారు. బిఆర్ఎస్ హాయంలో అనర్హులకు పోడు భూముల కేటాయింపు జరిగిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన పోడు భూముల పంపిణీపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం వెతకాలని మంత్రి సీతక్క తనతో పలు సార్లు ప్రస్తావించారన్నారు. పోడు భూముల విషయంలో అటవీశాఖకు, రైతులకు మధ్య జరుగుతున్న సంఘర్షణలను నివారించేలా చర్యలు చేపట్టాలని, మార్గదర్శకాలు రూపొందించాలన్నారు.

### మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు

**రాష్ట్ర వ్యాప్తంగా మహిళా శక్తి క్యాంటిన్ల ఏర్పాటు: మంత్రి సీతక్క**

మహిళలు బ్యాంకుల ఇచ్చే రుణాలు సద్వినియోగం చేసుకుని వివిధ రకాల ఆదాయ అభివృద్ధి, ఆర్థికంగా ఎదగాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-గ్రామీణాభివృద్ధి సంస్థ ఎస్‌హెచ్‌జి-బ్యాంకు లింకేజీ వార్షిక రుణ ప్రణాళిక 2024-25 ఆవిష్కరించారు. రూ.20,000.39 కోట్లు 3,56,273 సంఘాలకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాల కింద 2,53,864 సంఘాలకు రూ.264.34కోట్లు డిసెంబరు2023 నుంచి మార్చి 2024 వరకు, అడ్వాన్‌గా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. సంఘాల మహి ళలకు రూ.10లక్షల వరకు ప్రమాద భీమా, రూ.2లక్షల వరకు అప్పు భీమా కల్పించడం జరిగిం దన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియాతో పాటు పలువురు అధికారులు సుశీలా చింతలతో పాటు బ్యాంకు ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పంటల నమోదు : మంత్రి తుమ్మల



శనివారం సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంటల నమోదు ప్రక్రియ పారదర్శకంగా, పకడ్బందీగా జరగాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ నమోదులో ఎటువంటి లోపాలకు తావు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. సచివాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకూ 61.15 కోట్ల రూపాయల విలువైన 1,09,937 క్వింటాళ్ల విత్తనాలను రైతులకు అందించినట్లు చెప్పారు. ఇంకా అవసరమైతే విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 1,02,45,888 పత్తి విత్తన ప్యాకెట్లను అందుబాటులో ఉంచగా, ఇందులో 62 లక్షల ప్యాకెట్లు కొనుగోలు చేశారని తెలిపారు. అలాగే రాష్ట్ర అవసరాల మేరకు కేంద్రంతో సంప్రదింపులు చేస్తూ రెండు నెలల ముందుగానే ఎరువులను తెప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అవసరాల మేరకు ఎరువులు సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ఇందులో 7,97,194 టన్నుల యూరియా, 75,278 టన్నుల డిఎపి, 4,27,057 టన్నుల కాంప్లెక్స్, 26,396 టన్నుల ఎంఒపి నిల్వలు ఉన్నట్లు చెప్పారు. ఆయిలనపామ్ సాగు పట్ల నిర్లక్ష్యం చూపే కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం ఈ సాగుకే కాకుండా ఇతర పంటలకు డ్రిప్ ఇరిగేషన్ వర్తింప చేసేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ భూముల కేటాయింపు విషయంలో సంబంధిత లక్ష్యాలు నెరవేరాల ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ డైరక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## నియామకాలు పొందిన అభ్యర్థులకు సత్వరమే పోస్టింగ్స్ ఇవ్వాలి

### డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకి వెంటనే పోస్టింగ్స్ ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీల పరిధిలో ఉద్యోగాల భర్తీకి అర్హత పరీక్షలు పూర్తి చేసి ఫలితాలను ప్రకటించిన గురుకుల బోర్డు 8600 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నియామక పత్రాలు ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండు దఫాలుగా నియామక పత్రాలను అందజేశారని వారు గుర్తు చేశారు. నియామక పత్రాలు అందించిన వారికి ఇప్పటి వరకు పోస్టింగ్ ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పోస్టింగ్స్ ఇవ్వాలని కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టిఎన్జీవో ప్రధాన కార్యదర్శిగా ముజీబ్

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవో) కేంద్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎం హుస్సేనీ (ముజీవ్) ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ముజీబ్ ప్రస్తుతం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కాగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ నేతృత్వంలోని కార్యవర్గం కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడిగా పర్వతాలు, కార్యదర్శులుగా రాగి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్‌సింగ్, గూడ ప్రభాకర్, షఫీ అహ్మద్, కార్యవర్గ సభ్యురాలిగా గీతారాణిలకు నియామక పత్రాలు అంద చేశారు. ఈ సందర్భంగా ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీఎన్జీవో సొసైటీలో 4,012 మంది సభ్యులకు ఇళ్లస్థలాలను కేటాయించాలని, ఉద్యోగుల బదిలీల్లో సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వాని, జీవో 317 సమస్యలను పరిష్కరిం చాలని, సీపీఎస్‌ను రద్దుచేయాలని, హెల్త్‌కార్డుల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సింగరేణి మెడికల్ బోర్డులో అక్రమాలకు ఆస్కారం లేదు: సంస్థ ఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌కు చెందిన మెడికల్ బోర్డులో ఎటువంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేదని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ స్పష్టం చేశారు. మెడికల్ బోర్డును అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సిగరేణి భవన ప్రధాన కార్యాలయం శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేకపోతున్న కార్మికుల కోసం మెడికల్ బోర్డు పనిచేస్తోందన్నారు. తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతీ కార్మికుడిని తప్పనిసరిగా అన్ ఫిట్ చేయడం జరుగుతుందని తేల్చిచెప్పారు. ఈ విషయంలో ఏ ఇతరుల ప్రమేయం ఉండదని చెప్పారు. అయితే కొందరు మోసకారులు మెడికల్ బోర్డులో వారసులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని కార్మికులను ప్రలోభ పెడుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఇటువంటి మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కాగా యాజమాన్యం విజ్ఞప్తి మేరకు ఏసీబీ, సీఐడీలు సింగరేణి మెడికల్ బోర్డుపై విచారణ చేస్తున్నాయని వెల్లడించారు. మెడికల్ బోర్డు ప్రక్రియకు సంబంధించి మాయ మాటలతో మోసగిస్తున్న వారి వివరాలు తెలిస్తే సింగరేణి విజిలెన్స్ అధికారులు 9491144104 నెంబరుకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా తెలియచేయవచ్చన్నారు. అలాగే సింగరేణి సంస్థ ఉద్యోగ నియామకాలను చేపట్టిందని, ఇందులో ఎవరైనా మోసకారులు ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ మభ్యపెడితే సంస్థ విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



## లోటస్‌పాండ్ ముందు ఉన్న ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 15 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇంటి బయ కట్ట డాలను శనివారం జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. బంజారాహిల్స్ లోటస్ పాండ్‌లో జగన్ ఇంటి బయట ఫుట్‌పాత్‌మీద, కొంతమేర రోడ్డు మీద గతంలో షెడ్‌లు నిర్మించడం జరిగింది. అప్పటి నుండి స్థానికులు వాహనాల రాకపో కలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులకు ఫిర్యాదులు చేస్తూ వచ్చారు. షెడ్‌లతో పాటు ఫుట్‌పాత్‌ను ఆక్రమించి సెక్యూరిటీ పోస్ట్‌ల నిర్మాణం కూడా చేపట్టటం జరిగింది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు శనివారం ఉదయం వీటిని తొలగించి అక్కడ చదును చేశారు.



శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధులు

## అవగాహన లేమితోనే మంత్రిపొన్నంపై కౌశిక్‌రెడ్డి ఆరోపణలు

### తెలంగాణ ఫ్లైయాష్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్

**హైదరాబాద్, జూన్ 15,ప్రభాతవార్త:** మంత్రి పొన్నం ప్రభాకర్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు అవగాహన లేమితో కూడుకున్నవని తెలంగాణ ఫ్లైయాష్ ట్రాన్స్ పోర్టు అసోసియేషన్ పేర్కొంది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నాయకులు సమద్ నవాబ్, మల్లేశం, రవిలు మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఎన్‌టిపిసి నుంచి వెలువడే ఫ్లైయాష్ (బూడిద )ను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తు కోసం కాంట్రాక్టర్లకు ఉచితంగా రవాణా చేస్తుందన్నారు. కానీ దీంట్లో ఏదో వందలకోట్ల అవినీతి జరుగుతున్నట్లు కౌశిక్‌రెడ్డి ఆరోపణలు చేయడం విస్మయానికి గురిచేస్తుందన్నారు. గత 20ఏళ్లనుంచి ఈప్రక్రియ కొనసాగుతుండగా కౌశిక్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై రాజకీయ విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. సుమారు 300లకుపైగా కుటుంబాలు ఈరవాణాపై ఆధారపడి జీవిస్తున్నాయని కౌశిక్ రెడ్డి తీరు మార్చుకోకపోతే లారీడ్రైవర్ యజమానుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## నీట్ పరీక్షలో కుంభకోణం జరిగిదంటూ బిజెపి కార్యాలయం ముందు ఎన్ఎస్‌యుఐ ఆందోళన

### ఇరువర్గాల మధ్య తోపులాట

**హైదరాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** నీట్ పరీక్షలో కుంభకోణం జరిగిందంటూ ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు బిజెపి కార్యాలయం ముందు ఆందోళకు దిగారు. శనివారం మధ్యాహ్నం నాంపల్లి బిజెపి కార్యాలయం వద్ద నఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. నీట్ పరీక్షలో భారీ కుంభకోణం జరిగిందంటూ ఆందోళనకు దిగారు. మోడి డౌన్ డౌన్ అంటూ నినాదాలు తెలిపారు. బిజెపి కార్యకర్తలు ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. మరోవైపు బిజెపి కార్యకర్తలు రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఇరు వర్గాల మధ్య పోటాపోటీ నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడం బిజెపి కార్యాలయం ముట్టడించిన ఎన్ఎస్‌యుఐ నేతలను పోలీసులు అక్కడి నుంచి తీసుకెళ్లడంతో గొడవ సద్దుమణిగింది.

## గొర్రెల కొనుగోలు అక్రమాల్లో సంబంధం లేదు

### పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగిన గొర్రెలకొనుగోలు, అక్రమాల్లో తనకు ఎలాంటి సంబంధం లేదని పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఏ విచారణకైనా తాను సిద్దంగా ఉన్నానన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో గొర్రెల కొనుగోలు, అక్రమాలపై జరుగుతున్న విచారణకు తనను పిలిచినట్లయితే సహకరిస్తానని చెప్పారు. ఈ అక్రమాలకు సంబంధించి ఇప్పటి వరకూ తనకు ఎలాంటి నోటీసులూ అందలేదన్నారు. 2020లో పశుసంవర్ధక శాఖలో డైరక్టరుగాను, గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సంస్థకు ఎండిగా సేవలందించానని వివరించారు. నియమ, నిబంధనల మేరకే విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తదుపరి పదవీ విరమణ పొందినట్లు వెల్లడించారు. పదవీ విరమణ పొందినప్పటి నుండి పశుసంవర్ధక శాఖతో ప్రత్యక్షంగా, పరోక్షంగా తనకు ఎలాంటి సంబంధాలు లేవని తేల్చి చెప్పారు. వేసవి సెలవుల నేపథ్యంలో కెనడాలో ఉన్న తన కుమారుడి వద్దకు వెళ్లినట్లు తెలియ చేశారు. త్వరలోనే భారత్‌కు తిరిగి రానున్నట్లు ఆయన వెల్లడించారు.

## 10వర్సిటీల ఇన్‌ఛార్జ్ విసిల గడువు పొడగింపు

### త్వరలో సెర్చ్ కమిటీల మీటింగ్‌లు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాలకి ఇన్‌ఛార్జ్ ఉపకులపతులు(వీసీ)గా ఐఏఎస్‌లకి ఇచ్చిన అదనపు బాధ్యతల గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఇన్‌ఛార్జ్ వీసీలుగా ఐఏఎస్ అధికారులు కొనసాగనున్నారు. రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకి గతంలో నియమించిన వీసీల పదవీకాలం గత మేనెల 24తో ముగియడం తో వారి స్థానంలో ఐఏఎస్ అధికారులకి ఇన్‌ఛార్జులుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఐఏఎస్ అధికారులకి ఎఫ్ఏసీ బాధ్యతలను జూన్ 15వరకే ఇస్తూ గతంలో ఉత్తర్వులు జారీచేసింది రాష్ట్ర ప్రభుత్వం. శనివారం (జూన్ 15) గడువు ముగియడంతో మరోసారి వారికి గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు రెగ్యులర్ వీసీలు వచ్చే వరకు వారే కొనసాగనున్నారు. జూన్ 15 లోపుగా సెర్చ్ కమిటీల సమావేశం ముగించుకొని కొత్త వీసీల నియామకం పూర్తి చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ సెర్చ్ కమిటీల సమావేశాలు జరగలేదు. దీంతో ఇప్పుడు ఐఏఎస్‌లకి ఇచ్చిన ఎఫ్ఏసీ గడువును పొడిగించారు. ఇప్పటికే 10 యూనివర్సిటీల్లో 9 వర్సిటీలకి సంబంధించిన సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం విద్యా శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉంది.

## మిస్టరీ వీడిన జంటహత్యల కేసు

### డబ్బు కోసమే పథకం ప్రకారం తల్లి దండ్రులను హత్య చేసిన కొడుకు: తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి

**నర్సాపూర్ జూన్ 15. ప్రభాతవార్త :** డబ్బుల కోసం కన్నతల్లి దండ్రులను కడతేర్చిన కసాయి కొడుకును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం నర్సాపూర్‌పోలీస్ స్టేషన్‌లో నిందితుడని చూపిస్తు విలేకరుల ముందు హత్యకు సంబందించిన వివ రాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సాదుల్‌నగర్ నరగామానికి చెందిన మృతులు నర్సమ్మ (70)కిష్టయ్య(75) దంప తులకు ముగ్గురు కుమారులుండగా ఒక కుమా రుడు మరణించగా ఇద్దరు కుమారులు న్నారు. ఇందులో ఒక కుమారుడు ఇంటివద్దనే ఉంటుం డగా చిన్నకుమారుడు లక్ష్మణ్ సంగారెడ్డిజిల్లా బొంతపల్లిలో ఉంటు జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో గత కొన్ని రోజులు క్రితం సాదుల్‌నగర్ గ్రామంలో తనకున్న పొలం భూమిని మృతులు నర్సమ్మకిష్టయ్యలు అమ్ముకున్నారని తెలిపారు. ఈ భూమి అమ్మగా వచ్చిన డబ్బులు ఇద్దరి కొడుకులకు, కోడలుకు సమానంగా 4 లక్షల చొప్పున పంచి ఇచ్చారని తెలిపారు. అయితే చిన్న కుమారుడు లక్ష్మణ్ తనకు వచ్చిన డబ్బులతో ఫైనాన్స్‌లో కారు కొనుగోలు చేశాడు. అదేవిదంగా లక్ష్మణ్ చెడు అలవాట్లకు జల్సాలకు అలవాటుపడి డబ్బుల కోసం తన తల్లిదండ్రులను పలుమార్లు అడిగేవాడని తెలిపారు. ఈవిదంగా డబ్బులు అడిగిన వెంటనే మృతులు ఇస్తు వస్తున్నారని




నర్సాపూర్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ పుష్పరాజ్ తదితరులు

తెలిపారు. అయితే కొద్ది రోజులు క్రితం కారు ఫైనాన్స్ వారు కారు డబ్బుల కోసం సాదుల్‌నగర్ గ్రామానికి వచ్చి తల్లిదండ్రులను అడిగారు ఈవిషయాన్ని తల్లిదండ్రులు కోడుకులక్ష్మణ్ కు చెప్పారు మళ్ళీ తల్లిదండ్రులను డబ్బులు అడగ దంతో తమ వద్ద డబ్బులు లేవని చెప్పడంతో కోపానికి గురైన లక్ష్మణ్ తల్లిదండ్రులను ఎలాగైన చంపి డబ్బులు తీసుకుందామని లక్ష్మణ్ ఒక పథకం పన్నాడు అందులో బాగంగానే గత నెల 17 వ తేదీనా లక్ష్మణ్ తన తల్లిదండ్రులను తాను నివాసముంటున్న సంగారెడ్డి జిల్లా బొంతపల్లి గ్రామానికి కారు లో తీసుకు వెళ్లాడని తెలిపారు. మరుసటి రోజు 18 వ తేదీనా తల్లిదండ్రులను చంపుదామని అనుకున్న సమయం కుదురుక పోవ దంతో 19వ తేదీనా మళ్ళి తల్లిదండ్రులను డబ్బులు అడిగాడు దీంతో ఇరువురి మధ్యన గొడవలు జరిగాయి. ఇదే అదనుగా బావించిన లక్ష్మణ్ తన తల్లిదండ్రులు నిద్రిస్తుండగా గొంతు నులిమి చంపి వేశాడని తెలిపారు. అదే రాత్రి కారులో తల్లిదం డ్రుల మృతదేహాలను తీసుకు వచ్చి నర్సాపూర్ రాయరావు చెరువు కట్టకింద గల చెట్ల పొదల్లో పడవేసి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ తో ఇద్దరి మృతదేహాలను ఎవ్వరు గుర్తు పట్టకుండా తగుల బెట్టాడని తెలిపారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఈమేరకు వివిద మాధ్యమాల్లో పోలీస్ స్టేషన్ లలో జంట హత్యల ఉదాంతాన్ని ప్రచారం చేశారు అయితే శనివారం సాదుల్‌నగర్ గ్రామస్తుల సమాచరం మేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి నిందితుడు లక్ష్మణ్‌ను విచారించగా తన తల్లిదండ్రులను డబ్బుల కోసమే చంపానని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లక్ష్మణ్‌ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీఎస్పీ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ జాన్‌రెడ్డి. ఎస్ఐపుష్పరాజ్, సిబ్బంది ఉపెందర్, పోచయ్య, శ్రీకాంత్ లున్నారు.

## ముగిసిన దోస్త్-2024 రెండో విడత వెబ్ ఆప్షన్ల ప్రక్రియ

### 18న సీట్ల కేటాయింపు

### మొదటి విడతలో 76,290 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)-2024 రెండో విడత దరఖాస్తు చేసుకున్న వారికి శనివారంతో వెబ్ ఆప్షన్ల గడువు ముగిసింది. మొదట ఈ నెల 14 వరకు వెబ్ ఆప్షన్లకి, 12 వరకు మొదటి విడత సీటు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్‌కి అవకాశం కల్పించినప్పటికీ.. ఆ తరువాత మొదటి సీటు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి, అలాగే రెండో విడత దరఖాస్తు చేసుకున్న వారు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి ఈ నెల 15(శనివారం) వరకు అవకాశం కల్పించారు. శనివారంతో ఆప్షన్ల ప్రక్రియ ముగిసింది. ఈ నెల 18న రెండో విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు.

మొదటి విడతలో 76,290 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో రాష్ట్రంలోని 70 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేయలేదు. దోస్త్ మొదటి విడతలో 91 శాతానికి పైగా మంది ఇంగ్లీష్ మీడియంలో సీటు పొందగా.. తెలుగు మీడియంలో కేవలం 3.5 శాతం మంది మాత్రమే సీటు పొందారు. దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 1,04,784 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 81,769 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 76,290 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 5479 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలోని 70 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క సీటు కూడా కేటాయించలేదు. మొదటి విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 28,655(37.56 శాతం) మందికి కేటాయించారు. తరువాత స్థానంలో లైఫ్ సైన్సెస్ 15,301(20.06 శాతం) మందికి, ఫిజికల్ సైన్స్‌లో 14,964( 19.61 శాతం) మంది ఉన్నారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు ఉన్నాయి.

## బక్రీద్‌కు రాష్ట్ర వ్యాప్తంగా బందోబస్తు

### శివార్లలో దేశ, విదేశాలకు చెందిన పొట్టేళ్ల సందడి

### అక్రమంగా జంతువుల తరలింపును అడ్డుకునేందుకు చెక్‌పోస్టుల ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించే బక్రీద్ పండగ సోమవారం జరగనుంది. ఈ నేపథ్యంలో జంట నగరాలు, శివారు ప్రాం తాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బక్రీద్ అంటేనే జంతువుల విక్రయశాలలతో ఎక్కడ చూసినా సందడిగా వుండడం తెలిసిందే. పాకిస్తాన్, ఇరాన్, ఇరాక్, ఆఫ్ఘ నిస్తాన్ ఇలా అనేక ఆసియా దేశాల నుంచి మేకలు, గొర్రెలు తరలి రావడం గమనార్హం. ఇక అక్రమంగా జంతువులను తరలించడాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో చెక్‌పోస్టులను పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. ప్రతీ చెక్ పోస్టు వద్ద ఐదారుగురు పోలీసులు 24 గంటల పాటు విధుల్లో వుండసాగారు. జంతువులను తరలించే వాహనం కనిపించగానే చెక్‌పోస్టుల్లో విధుల్లో వున్న పోలీసులు ఒకటికి పదిసార్లు తనిఖీ చేసి, అన్నీ సవ్యంగా వుంటేనే అనుమతిస్తున్నారు. ముఖ్యమైన చెక్‌పోస్టుల వద్ద వెటర్నరీ వైద్యుల ఆధ్వర్యంలో జంతువుల ఆరోగ్యాన్ని పరిశీలిస్తూ అనారోగ్యంతో వున్న వాటిని వి క్రయ కేంద్రాలకు అనుమతించడం లేదు. అక్రమంగా జంతువులను తరలించే వాహనాలను చెక్‌పోస్టుల వద్ద పోలీసులు అడ్డుకుంటున్నారు. ఈ సందర్భంగా అనేక వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని, వాటిలోని జంతువులను పౌరవిభాగం అధికారులకు అప్పగిస్తున్నారు. ఈ జంతువులను వాటి యజమానులు సరైన పత్రాలు చూపించిన తరువాతే అప్పగిస్తున్నారు. ఇక బక్రీద్‌లో ఆవులతో పాటు ఒంటెలను వధించడంపై నిషేధం వుండడంతో ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించసాగారు. బక్రీద్ సందర్భంగా కొందరు ఆవులను బలి ఇచ్చే సంప్రదాయం వున్నా దీనిపై రాష్ట్ర మంత్రులతో పాటు ముస్లిం పెద్దల వినతి మేరకు ఈ విషయంలో చాలా మంది తమ వైఖరిని విరమించుకున్నారు. కాగా సోమవారం నాడు బక్రీద్ పండగ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రార్థనా స్థలాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ప్రార్థ నల సమయంలో హైదరాబాద్ సహా అనేకచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**జంతువుల వ్యర్థాలను వెంటనే తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు:** ఇదిలావుండగా బక్రీద్ పండగ వేళ జంతువుల వ్యర్థాలు వేలాది టన్నులు వుంటుండడం తెలిసిందే. ప్రతీయేటా బక్రీద్ నాడు జంతువుల వ్యర్థాలను ఆయా ప్రాంతా లలో పౌర విభాగం అధికారులు ప్రత్యేక వాహనాలలో డంపింగ్ యార్డులకు తరలిస్తుంటారు. ఈసారి కూడా ఇదే విధంగా ఏర్పాట్లు చేశారు. బక్రీద్ పండగ సందర్భంగా ఆయా ప్రాంతాలలో జంతువుల వ్యర్థాలను వెంటనే తొలగించి, శానిటైజేషన్ చేయాలని అధికారులు ఆదేశించారు.

## రైలులో మంటలన్న పుకార్లు: భయంతో దూకేసిన ముగ్గురు మృతి

**రాంచీ, జూన్ 15:** రైలులో మంటలు చెలరేగాయన్న పుకార్లు ముగ్గురిప్రాణాలను బలితీసుకున్నాయి. జార్ఖండ్‌లోని కుమన్‌డీహ్ రైల్వేస్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాంచీ ససారామ్ ఇం టంసిటీ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు అంటుకున్నాయన్న పుకార్లతో ముగ్గురుప్రయాణీకులు భయంతో రైలునుంచి దూకేశారు. అదే సమయంలో మరోట్రాక్‌పైనుంచి వస్తున్న గూడ్స్ రైలు వారిని ఢీకొట్టడంతో ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. రాత్రి 8 గంటలసమయంలో ఈప్రమాదంజరిగిందని రైల్వే అధికారులు తెలిపారు. రైలులోమంటలుచెలరేగాయని స్టేషన్ మాస్టర్‌కు ఒక గుర్తు తెలియని వ్యక్తిఫోన్‌చేసి చెప్పాడు. దీనితో ఆయనరైలును నిలిపివేసారు. ఆ వెంటనే భయంతో ముగ్గురువ్యక్తులు ట్రాక్‌పైకి దూకేసారు. అటుగా వస్తున్న గూడ్స్ రైలు వారి మీదికి పోవ దంతో ప్రాణాలు వదిలారు.

అయితే ఇదేమయినా నక్సల్స్ ఘాతుకమా అన్న కోణంలో కూడా అధికారులు దర్యాప్తును ప్రారంభించారు.



## 'శ్వాగ్' నుంచి ఎంటర్‌టైనింగ్ 'రేజర్' టీజర్

వెరైటీ సబ్జెక్ట్‌లతో అలరిస్తున్న శ్రీవిష్ణు కింగ్ ఆఫ్ కంటెంట్ అని ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి సినిమాలోనూ కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేలా చూసుకుంటూ డిఫరెంట్ స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నారు. హసిత్ గోలీ దర్శకత్వంలో చేస్తున్న తన అప్‌కమింగ్ యూనిక్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'లో హిలేరియస్ రోల్‌లో కనిపించనున్నారు. శ్వాగ్ శ్రీ విష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ అటెంప్ట్. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాలోని అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసిన తర్వాత మేకర్స్ రేజర్ టీజర్‌ని రిలీజ్ చేశారు. శ్రీవిష్ణు మగవారి గురించి స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో వీడియో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు భవభూతి అనే మగ చావినిస్టన్ క్యారెక్టర్ పోషించారు. అతని లుక్స్, టెర్రిఫిక్ మేక్ఓవర్స్‌ని సర్‌ప్రైజ్ చేసింది. శ్రీ విష్ణు అద్భుతమైన చరిష్మాతో అందరిదృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. అతని క్యారెక్టర్ ప్రేక్షకులను రెండుగా చేస్తుంది. అతన్ని ప్రేమించినా, ద్వేషించినా, మీరు భవభూతిని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు.



టీజర్ హైలీ ఎంటర్టైనింగ్‌గా ఉంది హసిత్ గోలీరైటింగ్ హిస్టీరికల్‌గా ఉంది. అతని డైరెక్షన్ అద్భుతంగా ఆకట్టుకుంటుంది. వింజమరవంశలో క్వీన్‌రుక్మిణిదేవిగా రీతూ వర్మ నటిస్తోంది. ఈ చిత్రానికి వేదరామన్ శంకరన్ డీవోపీగా పని చేస్తుండగా, వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. విప్లవ్ నిషాదం ఎడిటర్. జీఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్. మాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు. వివేక్‌కూచిభొట్ల సహ నిర్మాత. త్వరలోనే ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నారు. శ్వాగ్ విడుదలకు సిద్ధమవుతోంది.

నటీనటులు: శ్రీతవిష్ణు, రీతూవర్మ, మీరాజాస్మిన్, దక్షనాగర్కర్, శరణ్యప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్‌శ్రీను, గోపరాజురమణ.

సాంకేతిక సిబ్బంది:
నిర్మాత: టి.జి.విశ్వప్రసాద్
రచన అండ్ దర్శకత్వం: హసిత్‌గోలి.

## 'రాజధాని రౌడీ' సక్సెస్ మీట్

'కేజీఎఫ్' రెండు సినిమాల తర్వాత పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్నారు. కన్నడ స్టార్‌హీరో యుష్. ఆయన తాజాగా 'రాజధాని రౌడీ' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చి మరో సక్సెస్ అందుకున్నారు. ఈ చిత్రాన్ని సంతోష్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నిర్మాత సంతోష్‌కుమార్ నిర్మించారు. షీనా హీరోయిన్‌గా నటించింది. కేవీ రాజు దర్శకత్వం వహించారు 'రాజధాని రౌడీ' సినిమా ఇటీవలే రిలీజై అన్ని కేంద్రాల నుంచి సూపర్ హిట్ టాక్‌తో ప్రదర్శింపబడుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు టి.ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నైజాం డిస్ట్రిబ్యూటర్ సంజీవి, పీఆర్ఓ చందు రమేష్ పాల్గొన్నారు.




నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ, మా 'రాజధాని రౌడీ' సినిమాకు అన్ని థియేటర్స్ నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది. నైజాంలో 94 థియేటర్స్‌లో రిలీజ్ చేశాం. హైదరాబాద్‌తో పాటు బీ, సీసెంటర్స్‌లో కలెక్షన్స్ బాగున్నాయి. మా 'రాజధాని రౌడీ' సినిమా మేము పెట్టిన పెట్టుబడికి వచ్చే కలెక్షన్స్‌తో చూస్తే హ్యాపీగా ఉన్నాం. సినిమా రిలీజ్ టైమ్‌లో క్యూబ్, యూఎఫ్ఓల నుంచి కొన్ని ఇబ్బందులు వచ్చినప్పుడు నిర్మాతలు టి. ప్రసన్నకుమార్, రామసత్యనారాయణ గారు హెల్ప్ చేశారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ జర్నీలో పీఆర్ఓ చందు రమేష్ బాగా సపోర్ట్ చేశారు. 'రాజధాని రౌడీ' సినిమా ప్రేక్షకుల ఆదరణ మరింత దక్కుతుందని ఆశిస్తున్నామని అన్నారు. నైజా డిస్ట్రిబ్యూటర్స్ సంజీవి మాట్లాడుతూ, గత కొద్ది రోజులుగా బీ,సీ సెంటర్స్‌లో సినిమాలు ఆదరణ పొందటం లేదు. 'రాజధాని రౌడీ' సినిమా రిలీజ్ చేశాక బీ,సీసెంటర్స్‌లో మా మూవీ రిలీజ్ చేసిన థియేటర్స్‌లో కలెక్షన్స్ బాగున్నాయి. ఎగ్జిబిటర్స్ ఫోన్ చేసి కలెక్షన్స్ బాగున్నాయని చెబుతుండటం హ్యాపీగా ఉంది అన్నారు.




## యంగ్ అండ్ ట్యాలెంటెడ్ ... హైనివా క్రియేషన్స్ 'అలనాటి రామచంద్రుడు' సాంగ్

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమ కథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు' చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్‌డైరెక్టర్ హనురాఘవపూడి ఈ సినిమా నుంచి నాన్న సాంగ్‌ని లాంచ్ చేశారు. కంపోజర్ శశాంక్ తిరుపతి ఈ పాటని హార్ట్ టచ్చింగ్ బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజర్ చేశారు. చిలుకూరి ఆకాష్ రెడ్డి లిరిక్స్ ఆకట్టుకునేలా వున్నాయి. అంజనా బాలకృష్ణన్, శ్రాగ్వి ప్లజంట్ వోకల్స్ ఫీల్ గుడ్ వైబ్‌ని క్రియేట్ చేశాయి. ఈ మూవీలో సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిన, వెంకటేష్ కాకమును, చైతన్యగరికపాటి ఇతర ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ప్రేమసాగర్ కెమెరామెన్‌గా పని చేస్తున్నఈ చిత్రానికి జేసి శ్రీకర్ ఎడిటర్. నటీనటులు: కృష్ణ వంశీ, మోక్ష, బ్రహ్మాజీ, సుధ, ప్రమోదిని, కేశవ్‌దీపక్, వెంకటేష్ కాకుమాను, చైతన్యగరిపాటి,



దివ్యశ్రీగురుగుబెల్లి, స్నేహమాధురి శర్మ తదితరులు. టెక్నికల్ విభాగం: రచన అండ్ దర్శకత్వం: చిలుకూరి ఆకాష్‌రెడ్డి, నిర్మాత: హైమవతి, శ్రీరామ్ జడపోలు. బ్యానర్: హైనివాక్రియేషన్స్ అసిసియేట్ నిర్మాత: విక్రమ్ జమ్ముల. డీవీపీ: ప్రేమ్‌సాగర్, సంగీత: శశాంక్ తిరుపతి, ఎడిటర్: జేసిశ్రీకర్, లైన్ ప్రొడ్యూసర్ అండ్: గద్దల అన్వేష్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రేష్ట, భరద్వాజ్ గాలి, డా.జి. సుమతి, సహ రచయిత: శ్రీకాంత్ మందుముల, ఆర్ట్ డైరెక్టర్: రవిందర్.పి కాస్ట్యూమ్స్ డిజైనర్: జాగృతిరెడ్డి ఆగుమామిడి, శ్వేతామురళీ కృష్ణ అసోసియేట్ సినిమాటోగ్రాఫర్: మణి కంఠ.పి, స్టంట్ మాస్టర్: వింగ్ చున్ అంజి, సౌండ్ డిజైనర్లు: సాయి మనీంధర్‌రెడ్డి.

## మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోంహర'

హీరో సుధీర్‌బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోంహర' శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమా బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారాక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్‌గా విడుదలైంది. ఈ నేపథ్యంలో హీరో సుధీర్‌బాబు విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. డైరెక్టర్ జ్ఞానసాగర్ సెహరి లాంటి రొమాంటిక్ కామెడీ తీశారు.



**రెండో సినిమాగా హరోంహర లాంటి యాక్షన్ కథ చెప్పినప్పుడు మీకు ఎలా అనిపించింది?**

నేను ముందు సెహరి చూడలేదు. తను నాకు కథ చెప్పడానికి వచ్చినప్పుడు కూడా ఏదైనా లవ్‌స్టోరీ చెప్తారేమో అనుకున్నాను. హరోం హర కథ చెప్పిన తర్వాత చిన్న షాక్‌కి గురయ్యాను. తర్వాత సెహరి చూశాను. తన కథ కాకపోయినా తను ఫుల్ చేసిన విధానం నాకు నచ్చింది.

**గన్ స్మిత్ క్యారెక్టర్ చాలా కొత్తగా వుంది.. దీని గురించి?**

కమర్షియల్ సినిమా చేసిన కథ నుంచి ఓ హీరో పుట్టడమే నా ప్రయారిటీ. ఇందులో కథ నుంచే ఒక కమర్షియాలిటీ వుంటుంది. బ్యాక్ డ్రాప్ చాలా ఫ్రెష్‌గా వుంటుంది. ఇలాంటి బ్యాక్ డ్రాప్‌తో తెలుగులో ఏ సినిమా రాలేదని నా ఫీలింగ్. ఇది బిగ్గర్ యూఎస్పీ. జేమ్స్ బాండ్ లాంటి క్యారెక్టర్ చాలా హెవీ వెపన్స్, గాడ్జెట్స్ తయారు చేస్తుంటారు.

**ఈ సినిమాని 80 బ్యాక్ డ్రాప్ తీసుకోవడానికి కారణం?**

దర్శకుడు ఈ కథని రాసుకున్నపుడు ఆ పిరియడ్ నుంచి కొన్ని ఇన్సిడెంట్స్‌ని స్ఫూర్తిగా తీసుకున్నాడు. ఇందులో హీరో ల్యాబ్ అసిస్టెంట్. ఈ ట్రైలర్ చూసిన తర్వాత ఖచ్చితంగా హిట్ అవుతుందనే ఫీలింగ్ ఆడియన్స్‌లో వచ్చింది.

**మీకు ఎలాంటి గట్ ఫీలింగ్ వుంది?**

ఇప్పటివరకూ కొన్ని తప్పులు చేశాం. కానీ ఇందులో అలాంటి తప్పు ఒక్కటీ వుండదు. ఇది బిగ్‌స్క్రీన్‌ఎక్స్‌పీరియన్స్ సినిమా. ఆడియన్స్ ఒక డిఫరెంట్ వరల్డ్‌లోకి వెళ్లారు.

**ప్రతి సినిమాకి ఫిజిక్, లుక్‌ని చేంజ్ చేయడానికి, లుక్‌ని మెంటైన్ చేయడానికి ఎలాంటి హార్డ్ వర్క్ చేస్తారు?**

ఫిజిక్ వైజ్ ఈ సినిమాలో చూపించడం లేదు. క్యారెక్టర్ స్లైంత్ కథ నుంచే వస్తుంది. ప్రతి సినిమాకి ఫిజిక్ విషయంలో తీసుకునే కేర్ గురించి చెప్పాలంటే. చిన్నప్పుడు హీరో అంటే ఇలా ఉండాలనే ఓ అభిప్రాయం వుండేది.

**హరోం హర టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

ఇందులో ఒక గాడ్ లేయర్ కూడా వుంటుంది. ఒక ఊరులో ఓ సమస్య వుంటుంది. ఆ సమస్యని ఓ వ్యక్తి తీరుస్తాడు. షూటింగ్ కోసం కుప్పంతో పాటు అలా కనిపించ లోకేషన్స్‌కి వెళ్లాం. మంగులూరు, ఉడిపి, రాజమండ్రిలో షూట్ చేశాం.

**చంద్రబాబుని కలిసినప్పుడు ఏం మాట్లాడారు?**

చంద్రబాబుకి కంగ్రాజులేషన్స్ చెప్పాను. కుప్పం బ్యాక్ డ్రాప్‌లో ఓ సినిమా చేస్తున్నానని చెప్పాను.

## కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'లో డాజ్లింగ్ దివా శ్రీలీల ఫిమేల్ రోల్ పోషిస్తుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. శ్రీలీలాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఆమె పాత్రను లేడీ బాస్ నీరావాసుదేవ్‌గా పరిచయం చేశారు. శ్రీలీల తన చుట్టూ లైట్ సెక్యూరిటీలో ప్రైవేట్ జెట్‌లో దిగినట్లు ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. ఆమె వెయిట్ తెలియక పోయినా హెడ్ వెయిట్ ఇన్ఫినిటీ ఆమె యారోగెంట్ క్యారెక్టర్‌లో కనిపిస్తుంది. టీజర్‌లో 'జ్యోతి.సునామీలోనటీ సైలెంట్ ఉండాలి' నా ముందు నుందు నువ్వు సైలెంట్‌గా ఉండాలి' అని శ్రీలీల చెప్పిన డైలాగ్ అలరిం చింది. మూవీలో శ్రీలీల పాత్ర, నితిన్‌పాత్రకు పూర్తి భిన్నంగా వుంటుంది. నితిన్, శ్రీలీల పాత్రలు రాయడంలో వెంకీ కుడుముల స్పెషల్ కేర్ తీసుకున్నారు. విజువల్స్‌గా అనిపించారు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌గా వున్నాయి.



నట కిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెలకిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి ప్రొడక్షన్స్, టెక్నికల్ వాల్యూస్‌తో భారీ బడ్జెట్ నిర్మిస్తోంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు, సాయి శ్రీరామ్‌డీవోపిగా పనిచేస్తున్నారు. జవిప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. రాబిన్‌హుడ్ క్రిస్మస్ సంధ్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది.

నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల
బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్
నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్
సీఈవో: చెర్రీ, సంగీతం: జివి ప్రకాష్‌కుమార్
డీవోపీ: సాయిశ్రీరామ్
ఆర్ట్ డైరెక్టర్: రామ్‌కుమార్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల
లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి
ఫైట్స్: రామ్ - లక్ష్మణ్
పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న
పీఆర్వో: వంశీ - శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో
తదితరులు.

## పరమేశ్వరుడి ఆజ్ఞతోనే 'కన్నప్ప'..

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప'ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు నిర్మించిన ఈ మూవీకి సింగ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.మోహన్ బాబు మాట్లాడుతూ, కన్నప్ప ఏ తరానికైనా కొత్తగా ఉంటుంది. భక్తిభావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహాత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించాం. ఎంతో వ్యయప్రయాసతో నిర్మించాం. భారతదేశంలోని నాలుగు మూలల ఉన్న మహానటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. ఇది కేవలం భక్తి చిత్రంమే కాదు. అన్ని రాకాల అంశాలుంటాయి. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం. ముందుగా కన్నప్ప కోసం కృష్ణరాజుతో మాట్లాడాం. విష్ణుకోసం కన్నప్ప తీయాలని అనుకుంటున్నానని చెబితే ప్రభాస్ కోసం రాసుకున్న కథను కూడా కృష్ణరాజు ఇచ్చేశారు. మేం మున్ముందు ఇంకా ఎన్నో ఈవెంట్‌లు నిర్వహిస్తాం. నిర్మాతగా నాకు మాత్రమే కాకుండా కన్నప్ప టీంకు ప్రజలందరి ఆశీస్సులు కావాలి. అని అన్నారు. విష్ణుమంచు మాట్లాడుతూ, 'కన్నప్ప'ను ప్రతీ ఒక్క ఆడియెన్ భుజానికి ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభిమానుల నుంచి వస్తున్న సపోర్ట్‌ని చూస్తూనే ఉన్నాను. అందుకే వాళ్లలోంచి కొంతమందిని ఇక్కడకు పిలిచాను. 2014 కన్నప్ప జర్నీ ప్రారంభమైంది. 2015లో నేను కన్నప్పని డెవలప్ చేస్తూ వెళ్తుంటే, తనికెళ్ల భరణి పూర్తిగా నాకే అప్పగించారు. నా దైవం, నాతండ్రి మోహన్‌బాబు, విన్ని, వినయ్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే కన్నప్పను తెరపైకి తీసుకురాగలిగాను. టీం సెట్ కాలేదు. కానీ, లొకేషన్ల కోసం వేట ప్రారంభించాను. శివుడు పర్మిషన్ ఇస్తే తీయడానికి రెడీగా ఉండాలనే అంతా సెట్ చేసి పెట్టుకున్నాను. గత ఏడాది ఆ శివుడు పర్మిషన్ ఇచ్చారు. మేం సినిమా తీశం. ఆయన ఆశీస్సుల వల్లే ఈ సినిమా తీయగలిగాం. కన్నప్ప మైథాలజీ కాదు. కన్నప్ప మనచరిత్ర. కట్టుకథఅంటే నమ్మకండి. రెండో శతాబ్దంలో జరిగిన కథ. చోళ రాజుల టైంలో జరిగింది. ఏడో శతాబ్దంలోనూ కన్నప్ప గురించి శంకరాచార్యుల వారు చెప్పారు.



## 'తుఫాన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'తుఫాన్‌లా'

వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ 'తుఫాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్‌ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మిం చింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు. దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకున్నారు. ఈ రోజు 'తుఫాన్' ఫస్ట్ సింగిల్ 'తూఫాన్‌లా' రిలీజ్ చేశారు. 'తుఫాన్‌లా' పాటకు బాష్యశ్రీ లిరిక్స్ అందించారు. హైమత్ మహమ్మద్ పాడారు. విజయ్ ఆంటోనీ, అచ్చు రాజమణి సంగీతాన్ని అందించారు. 'ఈ వాన నీలో ఈ క్షణం ఓ హోరై కురిసెనా.. పదే పదే ఆవేదనే నిన్నే వేదించెనా.. నువ్వు నువ్వుగానే ఉన్న నీలో యుద్ధమా .. మాటలాడుకున్న గుండెలోన ఇంత శబ్దమా.. ఈ నిప్పు వానలే మరింత రాలేనురా, ఆ నొప్పే రేగుతూ ప్రళయాన్ని దాటేనురా, నిన్ను కాల్చుతున్న జ్వాలలన్నీ ఆర్పివేసిరా, తుఫానులా' అంటూ సాగుతుందీ పాట. హీరో క్యారెక్టరైజేషన్‌లోని సంఘర్షణను వివరిస్తూ ఈ పాటను రూపకల్పన చేశారు. నటీనటులు: విజయ్‌ఆంటోనీ, శరత్‌కుమార్, సత్యరాజ్, డాలీధనుంజయ, మేఘాఆకాష్, మురళీశర్మ, పృథ్వీఅంబర్, శరణ్యపొన్వన్నల్, తలైవాసల్, విజయ్ తదితరులు.



టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్స్: షీమోనాస్టాలిన్, డిజైనర్: తండోరాచంద్రు. యాక్షన్ కొరియోగ్రాఫర్: సుప్రీమ్‌సుందర్, ఆర్ట్ డైరెక్టర్: అరుముగస్వామి ఎడిటింగ్: ప్రవీణ్‌కేఎల్ మ్యూజిక్ - అచ్చురాజమణి, విజయ్‌ఆంటోనీ డైలాగ్ రైటర్: బాష్యశ్రీ పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్) నిర్మాతలు: కమల్‌బోరా, డి.లలితా, బి.ప్రదాప్, పంకజ్ బోరా రచన, సినిమాటోగ్రఫీ, డైరెక్షన్ - విజయ్‌మిల్టన్ తదితరులు.

## ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం..

**దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ**

ప్రతిభావంతులను ప్రోత్సహించడమే, వారి ప్రతిభను మా సంస్థ ఉపయోగించుకోవటమే యువర్‌ఫిల్మ్ కాంటెస్ట్ లక్ష్యం దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ చిత్ర పరిశ్రమలోకి రావాలనుకునే యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ ఆర్జీవీ యువర్ పిల్మ్ కాంటెస్ట్ లక్ష్యమని అన్నారు. దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ.



ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ వివరాలను ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో రామ్‌గోపాల్ వర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో పోటీకి ఎంపికైన షార్ట్‌ఫిలింస్ మేకర్స్, ఆర్జీవీ డెన్ ప్రొడ్యూసర్ రవి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఈ కాంటెస్ట్‌కు ఎంట్రీలు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో..

దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ, మొదటి సినిమా శివ సమయంలో నా గురించి ఎవరికీ తెలియదు. శివ సినిమా ప్రేక్షకాదరణ పొందింది. కాబట్టి రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో అందరికీ తెలిసింది. కానీ ప్రతిభ ఉండి నాలా ఇంకా ప్రపంచానికి తెలియాల్సిన వారు ఎంతో మంది ఉన్నారు. మా నాన్న అన్నపూర్ణ స్టూడియోలో సౌండ్ ఇంజినీర్ కాబట్టి సినిమా ఇండస్ట్రీలోకి వచ్చేందుకు వీలు దొరికింది. వచ్చాక నేను ఏం చేశాను అనేది తర్వాత విషయం. ముందు మన కాన్సెప్ట్ చెప్పేందుకు ఎవరో ఒకరు అవకాశం ఇవ్వాలి కదా. వివిధ ప్రాంతాల్లో సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ తమలో ఎంతో ప్రతిభ ఉండి కూడా అవకాశాలు పొందలేకపోతున్న వారు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారికి ఇండస్ట్రీలో ఒక యాక్సెస్ ఇచ్చే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కాంటెస్ట్ ఆర్జీవీ యువర్ ఫిల్మ్. ఈ కాంటెస్ట్ అనౌన్స్ చేసిన తర్వాత దాదాపు 400 ఎంట్రీలు వచ్చాయి. ఇవి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఉన్నాయి. వీటిలో 11 షార్ట్ ఫిలింస్ షార్ట్ లిస్ట్ చేసి ఎంపిక చేశాం అన్నారు.

# నాన్నా ! ఓ నాన్నా !!



ఆ వేలు పట్టి నడిపిన
నా తొలి అడుగు
తన గుండెలే
నా తొలి అడుగుల నేల
నా ఊయల జోల
శిలువైనా బాధ్యతల విలువగానే
కొలిచే ప్రేమమయుడు
స్వార్థమెరుగని
దయా సంపన్నుడు
కరుణా హృదయుడు
నా రోల్ మోడల్
నా వ్యక్తిత్వ గోల్డ్‌మెడల్
నా దారి దీపం నిత్యనూతన
శ్రమ సౌందర్యపు చైతన్య రూపం
బాధలు పంచని
సంతోషా పూల తోట
యువతరాల నవీనబాట
నా ఊపిరి ప్రదాత
అనంత భావాల నిశ్శబ్ద కావ్యం
తనకంటూ ఏమి మిగిల్చుకోని
తన నిరాడంబర ప్రేమ
నవ్యాతి నవ్యం
ఆర్థిక సంబంధాలే
మాన సంబంధాలైన చోట
మానవ సంబంధాల
చిలక్కొయ్యకు వేలాడుతున్న
చిరుగుల చొక్కా ?

నాన్న! ఓ నాన్న !!
ఏమిచ్చినీ రుణం తీర్చుకోగలను?
ఏ డాలర్ కలలతో
నీ త్యాగం కొలవగలను ?
ఈ నీ బంగారు కొండ కోసం
కనపడని కన్నీటి కొండవైనావు.
బాధ్యతల బరువులు మోసి మోసి
అనుబంధాల పరువు కోసం
ఎన్ని అవమానాలను
దిగమింగావో కదా!
నాన్న! ఓ నాన్న !
నా బాల్యపు ఆనవాలా !
నా గుండె గుడిలో
దివ్య రూపం నీవు
నా ప్రతి కదలికలో
చైతన్య రూపం నీవు
నీవే లేకుంటే
ఆ ఉనికికి అర్థమేది
నా ఆస్తిత్వ సంగీతమా
నా అనుబంధాల సంతకమా
నాన్నా ! ఓ నాన్నా
నీ మమకారమే
నిలువెత్తు మానవత్వం
నీ బాధ్యతల ప్రేమానురాగమే
నన్ను నిలబెట్టు చలన సూత్రం.

ఆర్.ఎన్




# ప్రియమైన నాన్నకు ప్రేమతో..

తండ్రులు తమ పిల్లల జీవితాలకు చేసేత్యాగాలను, సహకారాన్ని గుర్తించడానికి ప్రపంచవ్యాప్తంగా ఫాదర్స్ డే జరుపుకుంటారు. ఈ రోజు పితృత్వాన్ని మరియు దాని మహత్తును స్మరించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ తేదీలలో దీనిని జరుపుకుంటారు. అయినప్పటికీ, అనేక దేశాలు జూన్ మూడవ ఆదివారం ఈ రోజును పాటిస్తాయి. ఫార్స్ డే అనేది తమ పిల్లలు మరియు కుటుంబాల జీవితాల్లో తండ్రులు పోషించే అనివార్యమైన పాత్రను గుర్తుచేస్తుంది కాబట్టి ఇది చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. పిల్లల్ని కనిపెంచి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులిద్దరికీ సమాన పానరత ఉన్నపనపటికీ తల్లికి లభించిన గుర్తింపు తండ్రికి లభించడం లేదని భావించి.. తండ్రి పాత్రకు తగిన గుర్తింపుకోసం ఒక కూతరు పడిన తపన నుంచి పుట్టిందే ఈ ఫాదర్స్‌డే.

ఈ సంవత్సరం జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా మరియు యుఎస్‌లో ఫాదర్స్ డే జరుపుకుంటారు. పిల్లల భవిష్యత్తుల మరియు శ్రేయస్సు పట్ల తండ్రి యొక్క నిరంతర ప్రేమ మరియు మద్దతు పట్ల మీకు ఉన్న అపారమైన కృతజ్ఞతలను పిల్లలు ప్రదర్శించే రోజు ఇది ఫాదర్స్‌డే అనేది భారతదేశపు సాంప్రదాయం కాదు. కానీ పాశ్చాత్య ప్రపంచం యొక్క ప్రభావంతో దీనిని భారతీయులు కూడా పాటిస్తున్నారు. ఇది జూన్ మూడవ ఆదివారం నాడు పాటిస్తారు. ఈ ఈవెంట్ పబ్లిక్ హాలిడే కాదు. ఈ రోజును సాధారణంగా ముంబై, న్యూఢిల్లీ, చెన్నై బెంగళూరు, పూణే, కోల్‌కతా, జైపూర్, లక్నో మరియు ఇతర పెద్ద నగరాల్లో మాత్రమే జరుపుకుంటారు. ఈశాన్య రాష్ట్రమైన నాగాలాండ్ మరియు కేరళలో ఇది భారీ సెలవుదినం, ఇక్కడ ఆదివారం సేవలలో, చర్చిలో ప్రార్థనలు జరుగుతాయి. ఈ రోజును 1908లో మొదటిసారిగా యునైటెడ్ స్టేట్స్‌లో పాటించారు. క్రమంగా జనాదరణ పొందింది. భారతీయ మెట్రోపలిటన్ నగరాలు, చాలా కాలం తరువాత ఈ సంఘటనను గుర్తించడం ద్వారా దానిని అనుసరించాయి. భారతదేశంలో పిల్లలు తమ తండ్రులకు గ్రీటింగ్ కార్డ్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, చొక్కాలు, బంగారు హారాలు, కాఫీ మగ్‌లు లేదా పుస్తకాలు వంటి బహుమతులు ఇవ్వడంతో సాధారణంగా ఈ రోజును సంతోషంగా జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా 52 దేశాలు తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నాయి. తల్లులు గౌరవార్థంగా మాతృ వందన దినోత్సవం ఉండగా బాధ్యతకు మారు పేరుగా నిలిచే ఫాదర్స్‌డే జరుపుకుంటాం. దీని వెనుక కథ గురించి చూస్తే వాషింగ్టన్‌లోని స్పోకేన్‌లో సోనోరా స్మార్ట్ డాడ్ గురించి తెలుసుకోవాలినసందే. సోనోరాకి ఐదుగురు తోబుట్టువులు. ఆమె తల్లి ప్రసవంలో మరణించింది. అప్పట్నుంచి ఆమె తండ్రి సోనోరా, ఆమె తోబుట్టువులని ఎంతో ప్రేమతో పెంచారు. 1909లో, సోనోరా మదర్స్ సందర్భంగా ఓస్పీచ్ వింది. అప్పుడే ఆమెకు తండ్రి కూడా ఆమెకి తల్లిలా అన్ని సేవలు చేయడం గుర్తొచ్చి.. అతని నిస్వార్థ ప్రేమకి చిహ్నంగా ఫాదర్స డే జరుపుకోవాలనే ఆలోచన వచ్చింది. దీంతో స్థానిక మత పెద్దలని కలిసి మాట్లాడడంతోవారి మద్దతు కారణంగా 1910లో జూన్ 19వ తేదీన ప్రపంచంలో మొదటిసారిగా ఫాదర్స్ డే జరుపుకున్నారు. జూన్‌లో సోనోరా తండ్రి పుట్టిన రోజు. ఇదంతా చూస్తూ పెరిగిన సొనారాకి 27 ఏళ్ల వయసులో ఒక ఆలోచన వచ్చింది. తండ్రులందరిలో తన తండ్రే అత్యుత్తముడని భావించి ఆయన పుట్టిన రోజునే తండ్రులందని జన్మదినంగా జరపాలని ఆమె భావించింది. అయితే తన తండ్రి జన్మించింది జూన్‌లో అని తెలుసుగానీ ఏ రోజునో సోనారాకి తెలియదు. దీంతో తన తండ్రి జన్మించిన జూన్‌లో ఏదో ఒక రోజు ఈ వేడుకలను జరపాలని భావించింది. అనుకున్నట్టు ఆ నెలలో ఒక రోజు ఆ ఊరిలో వారందరినీ ఆహ్వానించింది. ఇది కేవలం తన తండ్రి పుట్టనరోజు కాదనీ, తండ్రులు పోషించే పాత్రను మొత్తం సమాజానికి ఇతర పిల్లలకు తెలియచెప్పే రోజని అందుకే ఈ రోజు ఫాదర్స్ డేగా జరుపుకొందామని సొనారా ప్రకటించింది. ఆ ఆలోచన గ్రామస్తులకు కూడా నచ్చడంతో అప్పటి నుంచి వారు ఆ గ్రామంలో ఈ వేడుకలు జరుపుకోవడం ప్రారంభించారు. తర్వాత ఇది పక్క గ్రామాలకు కూడా పాకింది. నెమ్మదిగా ఇది విస్తరించి 1972లో అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఫాదర్స్‌డేని జాతీయ సెలవు దినంగా చేస్తూ జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా పేర్కొంటూ చట్టంపై సంతకం చేయడం జరిగింది. ఆ తరువాత అలా అలా ఈ నాన్నల వందన దినోత్సవమునకు ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రపంచ దేశాలు 1972 నుంచి ప్రతి సంవత్సరం జూన్‌లో వచ్చే మూడో ఆదివారాన్ని పితృవందన దినోత్సవముగా ప్రకటించుకొని జరుపుకుంటున్నాయి. ఇది మొదట మతపరమైన సెలవుదినం అయినప్పటికీ, ఫాదర్స్ డే గ్రీటింగ్ కార్డ్‌లు పంపడం మరియు బహుమతులు ఇవ్వడం సాంప్రదాయం అయింది.

ఒకరి తండ్రి జీవించి ఉన్నారని సూచించడానికి ఎరుపు గులాబీని లేదా అతను మరణించాడని సూచించడానికి తెల్ల గులాబీని ధరించే ఆచారాన్ని కొందరు పాటిస్తారు. ఇతర మగవారు. ఉదాహరణకు, తల్లిదండ్రుల పాత్రలను పోషించిన తాతలు లేదా మేనమామలు తరచుగా కూడా ఈ రోజున



గౌరవించబడతారు. ఫాదర్స్ డే, ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఇది మన జీవితాల్లోని తండ్రి తరపు వ్యక్తులను గౌరవించడం మరియు ప్రశంసించడం కోసం అంకితం చేయబడిన రోజు. ఈ సంవత్సరం ఫాదర్స్ డే జూన్ 19 ఆదివారంనాడు వస్తుంది. పిల్లలు, చిన్నవారు మరియు పెద్దలు తమ తండ్రులు మరియు తండ్రి తరపు వ్యక్తు పట్ల తమ ప్రేమ అభిమానం కృతజ్ఞత మరయు గౌరవాన్ని మనఃపూర్వకంగా వ్యక్తం చేయడానికి కుటుంబాలు మరియు సమాజాన్ని రూపొందించడంలో వారు ఎదుర్కొనే సమస్యలు, వాటిని అధిగమించే క్రమంలో వారు పోసిస్తున్న కీలక పాత్రను గుర్తించే సమయం ఇది.

ఈ ప్రపంచంలో తండ్రి తన సంతానానికి ఇచ్చినంత మద్దతు ఎవరి దగ్గర నుంచి అందదనటంలో అతిశయోక్తి లేదు. బాల్యం నుంచి మీరు జీవితంలో స్థిరపడి ఉద్యోగం చేసే వరకూ ఆయన మీకు ప్రతిచోట, ప్రతి విషయంలోనూ సపోర్ట్ చేస్తూనే వుంటారు మీ ప్రతి అడుగులో బాసటగా నిలుస్తారు. ఎల్లప్పుడూ మనకు వెన్నుదన్నుగా ఉంటారు. మనకు రెక్కలు వచ్చిఎగిరిపోతున్నా.. కింద పడిపోతామేమోనని.. మన లక్ష్యాల సాధిం చేందుకు వెనకాలే ఉంటారు. అమ్మపడే కష్టాలను మనం చూడగలం, కానీ, నాన్న పడే కష్టాలను మనకి కనపడనీయకుండానే పెంచుతాడు. నాన్న, చిన్న వయసు నుంచే బెత్తం పట్టుకుని ఉండే సరికి అతడ్ని చూడగానే స్కూల్లో మాస్టార్ని చూసినట్టుగా నాన్నేంటి అమ్మ అలా ఉంటారని అమ్మకి కంప్లైంట్ చేస్తాం. కానీ అతని వయసు వచ్చే వరకూ తెలియదు నాన్న అలా ఎందుకు ఉంటున్నారనేది. అమ్మ గారం చేసి నేను గారం చేస్తే ఎలా.. పిల్లల ఎదగాలంటే భయం ఉండాలి. భయపెట్టాలనే విషయాన్ని కనిపెట్టినట్టుగానే ఆయన లేని కోపమనే ముసుగుని వేసి మన ముందు ఓ చిన్న హిట్లర్‌లా మారతాడు. అంతలా బెదిరించే నాన్న మనం ఒక్క క్షణం ఇంట్లో లేకపోయేసరికి చిన్నపిల్లాడిలా మారి ఎక్కడికి వెళ్ళారు. మళ్లీ రారే? అన్నట్లు గుమ్మం దగ్గరే పచార్లు చేస్తూ ఎదురు చూస్తారు. ఇంతటి ప్రేమ, వాత్సల్యం చూపించే నాన్న కోసం ఒక్కరోజు అంకితం చేయలేమా? ఆయన అలా కఠినంగా ఉంటారు కాబట్టే చాలా మంది నాన్న భయంతో ఎదిగి జీవితంలో ఎలాంటి భయాలు లేకుండా జీవిస్తున్నారు. మరి. అందుకే, నాన్న చేసిన త్యాగాలకి ప్రతీకగానే ఆయనికి ఓ రోజుని అంకితం చేద్దాం. అమ్మ చూపించినట్టుగా తండ్రి తన ప్రేమను చూపించలేడు. ఎక్కడో చీకట్లో నీ కోసం కన్నీరు కారుస్తూ ఉంటాడు తండ్రి. వెలుతురులో మాత్రం నీతో గంభీరగా ఉంటారు. ఎందుకంటే నువ్వు తప్పు దారిలో వెళ్తీవేమో అని ఆయనకుభయం, మనకు కావలసినవన్నీ తండ్రి సమకూర్చి మన కలలను నిజం చేయడానికి ఎంతో త్యాగానికైనా సిద్ధమవుతాడు. ఇది కావాలి అని అడిగితే కొన్నిసార్లు నేరుగా ఇవ్వకుండా అమ్మ ద్వారా మీకు అందిస్తాడు. మీపై ప్రేమను తనలోనే దాచి పెట్టుకుని ప్రతీ విషయంలో మీకు తోడు నీడగా ఉంటారు. అలాంటి తండ్రులకు ఫాదర్స్‌డే రోజున మీరు ఇచ్చే బహుమతి చాలా చాలా ప్రత్యేకత కలిగినదై ఉండాలి. ఫాదర్స్ డే జూన్ 16న జరుపు కొంటారు. ఈ సమయంలో వారికి నచ్చిన బహుమతులు ఇవ్వండి. వారిని ఆనంద పెట్టండి. ఈ ప్రత్యేకమైన రోజును జరుపుకొనేందుకు చాలా మంది సిద్ధమవుతున్నారు. కానీ ఎలాంటి బహుమతి తండ్రికి ఇవ్వాలని అనే విషయంలో మాత్రం క్లారిటీ ఉండదు. వారిని అనందపరిచే, ఆహ్లాద కరమైన వాతావరణంలో వాటిని ఇవ్వడం మర్చిపోవద్దు. ఇప్పటికీ చాలా మంది నాన్నని చూసి ఆయన ఎదురుగా నిలబడి మాట్లాడటానికి భయం పడుతుంటారు. నోటి నుంచి మాట పెగలదు. ఎందుకంటే ఆయనని ఎదిరించడం తపని మనకి తెలుసుకాబట్టి ఆయన చేసేది తప్పు కాదు కాబట్టి మరి అలాంటి నాన్నలందరికీ హ్యాపీ ఫాదర్స్ డే. పుస్తకాలు, పువ్వులు, దుస్తులు, ఇష్టమైన తినుబండారాలు, దేవాలయ దర్శనం, టూర్, ఇలా ఏది ఇష్టమో మనసెరిగి అందిస్తే తండ్రి సంతోషానికి అవధులు ఉండవు. పిల్లలుగా అది మీ కర్తవ్యం. చిరస్మరణీయమైన జ్ఞాపకాలు వారికి కానుకగా ఇచ్చి పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందండి.

- రూపాక రఘునందన్

# అందాన్ని లాక్‌చేద్దాం..

స్కిన్‌కేర్.. ప్రస్తుతం చాలామంది అమ్మాయిల రొటీన్‌లో ఇది భాగం. ఈ క్రమంలో అనేక రకాల క్రీములు వాడుతుంటాం కదా! అయితే, ( పస్తుతం నడుస్తోంది మాత్రం గ్లూటాథయోన్ ఉత్పత్తుల ట్రెండే.. చర్మాన్ని కాంతిమంతంగా చేయడంలో ఇదే కీలకం మరి.. శరీరం సహజంగా ఉత్పత్తిచేసే శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ గ్లూటాథయోన్. ఇందులోని అమైనో ఆమ్లాలు, శరీరానికి హానిచేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను తటస్థపరిచి, వృద్ధాప్య ఛాయలు రాకుండా చూస్తాయి. అంతేకాదు, చర్మానికి మంచి ఛాయ వచ్చేలానూ చేస్తాయి.

**ట్యాన్ తగ్గించి...** ఎన్ని సంరక్షణ పద్ధతులు పాటించినా సూర్యరశ్మి దాడి నుంచి తప్పించుకోవడం కష్టమే కదా! కాసేపు ఎండలో ఉన్నా సరే అతినీల లోహిత కిరణాలు చర్మ కణాలను దెబ్బతీసి, ట్యాన్ ఏర్పరుస్తాయి.



ఇలాంటప్పుడు గ్లూటాథయోన్ ఉండే క్రీముల్ని మనం ఎంపిక చేసుకుంటే, శరీరంలో టాక్సిన్లను తొలగించి, క్లియర్ చర్మాన్ని అందిస్తుంది. చర్మంపై రక్షణ కవచంలా ఏర్పడి యూవీ కిరణాల నుంచి రక్షిస్తుంది.

**రిపేర్ చేసి...** వయసుపైబడే కొద్దీ చర్మం సాగే గుణాన్ని కోల్పోతుంది. అప్పుడూ మనకు ఉపయోగపడే మ్యాజిక్ క్రీమ్ ఇదే. ఎందుకంటే చర్మం ఎలాస్టిసిటీని కాపాడడంలో కొలాజెన్ పాత్ర కీలకం. శరీరంలో కొలాజెన్ తయారీకి గ్లూటాథయోన్ తోడ్పడుతుంది. చర్మాన్ని మృదువుగా, యవ్వనంగా మారుస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మొటిమలు, ముడతలు, గీతలను తగ్గిస్తాయి.

**. పిగ్మెంటేషన్‌ను దూరంచేసి...** నల్లమచ్చలు, పిగ్మెంటేషన్ అమ్మాయిల అందానికి గొడ్డలిపెట్టే కదా! ఇలాంటివి తొలగించడమే దీని ప్రత్యేక కోణం మరి. మెలనిన్ ఉత్పత్తిని అంతరాయం కలిగించి, చర్మపు రంగు సమానంగా ఉండేలా చేస్తుంది. నల్ల మచ్చలను రూపుమాపుతుంది. ఇంకేం.. అందాన్ని లాక్ చేసే ఈ ట్రిక్‌ని మనమూ పాటిద్దామా. □



## చైనీస్ చికెన్ నూడుల్స్ ..

**కావలిసినవి :** బోన్‌లెస్ చికెన్: ముప్పావు కిలో, కార్న్‌ఫ్లక్లర్: ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, ఉప్పు: ముపానపవుటీస్పూను, నూనె: 4 టేబుల్ స్పూన్లు, నూడుల్స్ పావుకిలో, వెల్లుల్లితురుము: టేబుల్ స్పూను, ఎండుమిర్చి: మూడు, కాలీఫ్లవర్ రెమ్మలు, కప్పు: క్యాప్సికమ్ ముక్కలు, అరకప్పు, జీడిపప్పు: అరకప్పు, సాస్‌కోసం: వినెగర్ : 2 టేబుల్‌స్పూన్లు, సోయాసాస్: టేబుల్‌స్పూను, చిల్లీసాస్: 3 టేబుల్‌స్పూన్లు, ఉప్పు: తగినంత.

**తయారు చేసే విధానం :** ○. జీడిపప్పుని వేయించి ఉంచాలి. తరవాత నీళ్లు వంపేసి చల్లని నీళ్లతో కడిగి పక్కన ఉంచాలి.

○. చికెన్ ముక్కల్ని కాసేపు ఆరనిచ్చాక వాటిమీద ఉప్పు,కార్న్‌ఫ్లోర్ చల్లాలి. బాణలిలో నూనె పోసి కాగాక కొంచెంకొంచెంగా చికెన్ ముక్కలు వేసి వేయించి తీయాలి. తరవాత మిగిలిన నూనె వంపేసి మూడు టేబుల్ స్పూన్లు మాత్రం ఉంచాలి. ఇప్పుడు అందులో వెల్లుల్లి తురుము, ఎండుమిర్చి వేసి వేగాక కాలీఫ్లవర్ రెమ్మలు, క్యాప్సికమ్ ముక్కలు వేసి వేయించాలి. తరవాత చికెన్ ముక్కలు వేసి, మూడు నాలుగు నిమిషాలు వేయించాక సాస్‌కోసం తీసుకున్నవన్నీ వేసి కలపాలి. ఇప్పుడు ఉడికించిన నూడుల్స్ వేసి బాగా కలపాలి. చివరగా వేయించిన జీడిపప్పు వేసి, ఇష్టమైతే కాస్త ఉల్లికాడల తురుము, నువ్వులు చల్లి దించాలి.

## పెప్పర్ చికెన్..



**కావలసినవి :** చికెన్ : అరకిలో, అల్లంఎవెల్లుల్లి: 3 టేబుల్‌స్పూన్లు, పసుపు: టీస్పూను, ఉప్పు: సరిపడా, ఉల్లిపాయ ముక్కలు: కప్పు, మిరియాల పొడి, ఒకటిన్నర టీస్పూన్లు, కారం- 4. టీస్పూన్లు, గరంమసాలా: టీస్పూను, కరివేపాకు: కట్ట, జీలకర్ర: అరటీస్పూను, యాలకులు: మూడు, దాల్చినచెక్క: అంగుళం ముక్క, లవంగాలు: నాలుగు, నూనె: 3 టేబుల్‌స్పూన్లు.

**తయారు చేసే విధానం :** చికెన్ ముక్కలకి కాస్త ఉప్పు, టేబుల్‌స్పూను అల్లంవెల్లుల్లి, పసుపు పట్టించి పక్కన ఉంచాలి. 2. నాన్‌స్టిక్ పాన్‌లో జీలకర్ర, దాల్చినచెక్క, లవంగాలు, యాలకులు వేసి వేయించాలి. తరవాత మిగిలిన అల్లంవెల్లుల్లి వేసి వేగాక ఉల్లిముక్కలు, ఉప్పు వేసి వేయించాలి. కారం, గరంమసాలా, కచ్చాపచ్చాగా దంచిన మిరియాలపొడి వేసి నూనె బయటకు వచ్చేవరకూ వేయించాలి. ఇప్పుడు చికెన్ ముక్కలు కూడా మరో నాలుగు నిమిషాలు వేయించి, మూతపెట్టి ముక్క పూర్తిగా ఉడికేవరకూ ఉంచి దించాలి.

# పిల్లలు మెచ్చే చికెన్ స్నాక్స్ !

## చికెన్ పాప్‌కార్న్ . . .



**కావలసినవి :** చికెన్‌ముక్కలు: పావుకిలో, కార్న్‌ఫ్లోర్: 2 టేబుల్‌స్పూన్లు, గుడ్డు: ఒకటి, బ్రెడ్ పొడి: కప్పు, ఉప్పు: తగినంత, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, మిరియాలపొడి: పావుటీస్పూను, కారం: 2 టీస్పూన్లు, గరంమసాలా: టీస్పూను, నూనె : వేయించడానికి సరిపడా.

**తయారుచేసే విధానం : ..**○ ఓ గిన్నెలో కారం, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి, మసాలా పొడి, ఉప్పు వేసి కలపాలి. ○ చికెన్‌ని చిన్న చిన్న ముక్కలుగా కోయాలి. వీటిమీద కారం మిశ్రమం చల్లి ముక్కలకి పట్టేలా బాగా కలపాలి. తరవాత కార్న్‌ఫ్లోర్ కూడా వేసి కలపాలి. ఇప్పుడూ విడిగా ఓ గిన్నెలో గుడ్డు తెల్లసొన, మరో గిన్నెలో బ్రెడ్ పొడి వేయాలి. ఒక్కోముక్కనీ తెల్లసొనలో ముంచి బ్రెడ్‌పొడిలో దొర్లించి తీయాలి. ఇలాగే అన్నీ చేయాలి. ముక్కలు బాగాకరకరలాడాలంటే మరోసారి గుడ్డుసొనలో ముంచి బ్రెడ్ పొడి అద్దాలి. వీటిని ఓ పావుగంటసేపు పక్కన ఉంచాలి. ○ బాణలిలో నూనె వేసికాగాక కొంచెం కొంచెంగా చికెన్ ముక్కలు వేసి వేయించి తీయాలి.


## చికెన్ 65..



**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్: పావుకిలో, అల్లం తురుము : టీస్పూను, వెల్లుల్లితురుము : టీస్పూను, నిమ్మరసం : టేబుల్‌స్పూను, పెరుగు: టేబుల్‌స్పూను, గుడ్డు: ఒకటి, కరివేపాకు: 4, రెబ్బలు, పసుపు : చిటికెడు, మిరియాలపొడి: అరటీస్పూను, ఉప్పు: తగినంత, బియ్యప్పిండి : 2, టేబుల్‌స్పూన్లు, జీలకర్ర: టీస్పూను, వెల్లుల్లి: టీస్పూను, పచ్చిమిర్చి : రెండు, కారం : టీస్పూను, పెరగు: 2, టేబుల్‌స్పూన్లు: నూనె : వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం :** ○. గిన్నెలో అల్లం వెల్లుల్లి తురుము, నిమ్మరసం, పెరుగు, గుడ్డసొన పసుపు, మిరియాలపొడి, ఉప్పు: బియ్యపినపండి అనీనన వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చికెన్ ముక్కలకు పట్టించి కనీసం ఓ గంట సేపు నాననివ్వాలి. ○. బాణలిలో నూనె వేసి కాగాక, చికెన్ ముక్కల్ని వేయించి తీయాలి. తరవాత అందులోని నూనెని వంపేసి ఓ రెండు టేబుల్‌స్పూన్లు మాత్రం ఉంచి, జీలకర్ర, వెల్లుల్లి తురుము, సన్నగా తరిగిన పచ్చిమర్చి కరివేపాకు వేసి వేయించాలి. ఇప్పుడు కారం, పెరుగు కూడా వేసి కలిపి ఓ నిమిషం తరవాత వేయించిన చికెన్ ముక్కల్ని వేసి మీడియం వంట మీద ఓ రెండు నిమిషాలు ఉంచి తీయాలి. □

# ప్రభువే మన తండ్రి..



'నేను తండ్రినైతే నాకు రావలసిన ఘనత ఏమాయెను? నేను యజమానుడనైతే నాకు భయపడువాడెక్కడ ఉన్నాడు? అని సైన్యములకధిపతియగు యెహోవా మిమ్మునడుగగా..' (మలాకీ 1:6). నేడు తండ్రుల దినోత్సవం (ఫాదర్స్‌డే). ఇంటికి పెద్ద నాన్నే. నాన్న ఉంటే చాలు కుటుంబంలోని సభ్యులందరికీ తెలియని ధైర్యం, ధీమా ఉంటుంది. ఇక పిల్లలకు చెప్పలేనంత భరోసా. ఏ కష్టమైనా, అవసరమైనా నాన్న ఉంటే చాలు ఇట్టే అన్ని పరిష్కారమవుతాయని అనుకోని పిల్లలు ఉండరు. సరే మన తండ్రి అయిన దేవుడు కూడా మనకు నిజమైన తండ్రి. ఇంకా చెప్పాలంటే భూలోక తండ్రుల కంటే అమితమైన ప్రేమగల దేవుడు. ఎందుకంటే మనందరి దోషాలను ఆయనపై వేసుకుని, మరణించాడు. ఆయన చావు మామూలుగా లేదు. అవమానించారు, ఉమ్మివేసారు, అపహసించారు, దూషించారు, కొరడాలతో కొట్టారు, ముళ్లకిరీటాన్ని ధరింపచేశారు, వస్త్రాలను తీసివేసారు. ఎన్నివిధాలుగా హింసించి, అవమానించాలో అన్నిరకాలుగా బాధించి, హతమార్చారు. వీటన్నింటినీ ఆయన మౌనంగా భరించి, మరణించారు. ప్రభువు మరణం ద్వారా మనకు 'రక్షణ' లభించింది. అంతేకాదు, క్రీస్తును సొంతరక్షకుడిగా అంగీకరించిన వారికి ఆయన నిజంగా తండ్రిగా ఉంటూ ప్రతి అవసరాలను తీరుస్తూ, ఎన్నో ఆధ్యాత్మిక పాఠాలను నేర్పిస్తాడు. మన జీవితాన్ని అన్నివిధాలుగా సరిచేస్తూ, తోడునీడగా ఉంటాడు. కానీ మనం ఆయనను తండ్రిగా భావిస్తున్నా, అలాంటి భావంతో మనం ఆరాధించలేకపోతున్నాం. తండ్రితో మనం సరైన అనుబంధాన్ని కొనసాగించలేకపోతున్నాం. అందుకే దేవుడు మలాకీ గ్రంథం ద్వారా మనల్ని అడుగుతున్నాడు. 'నేను తండ్రిని అయితే నాకు రావాల్సిన ఘనత ఏమాయను?' అని ప్రశ్నిస్తున్నాడు. తండ్రిని ఘనపరిచే విషయంలో చాలామంది తప్పి పోతున్నారు. ప్రతిదినం వేకువనే దేవుడిని ఘనపరచాలి. ఆదివారం చర్చికి వెళ్లి, ఆరాధనతో ఘనపరచాలి. ఆయనపై ఆధారపడి, జీవించాలి. దేవుడికి మహిమకరంగా జీవించాలి. ఇదే కదా మననుంచి కోరేది. మన పిల్లల్ని దేవుడికి ఉపయోగపడేలా పెంచాలి. మనల్ని తల్లులుగా, తండ్రులుగా చేసిన దేవుడికే మన పిల్లలు చెందాలి. లోకం కోసం కాదు, నిత్యనరకానికి వెళ్లేందుకు దేవుడు మనకు పిల్లల్ని ఇవ్వలేదు. కాబట్టి పిల్లలు కూడా తమ తల్లిదండ్రులకు విధేయులుగా జీవిస్తూ, దేవుడికి మహిమకరంగా జీవించాలి. అట్టి కృప దేవుడు అనుగ్రహించునుగాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# ఆకుతో వైద్యం



పుదీనా ఆకులను మెత్తగా నూరి ప్రతీరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుటే గోరువెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధంగా చేయడం వల్ల మొటిమలు మచ్చలు తగ్గుతాయి. □

# హోరా హోరీ పోరులో దక్షిణాఫ్రికా హ్యాట్రిక్

## ఆఖరి బంతితో నేపాల్‌పై గెలుపు




**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచ కప్ లీగ్ మ్యాచ్‌లో నేపాల్ జట్టు దక్షిణాఫ్రికాకు చెమటలు పట్టించింది. ఆఖరి బంతి వరకూ నరాలు తెగే ఉత్కంఠ రేపి చివరకు ఒక్క పరుగు తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి పాలైంది. అయితే నువ్వా నేనా అన్నట్లుగా పటిష్ట ప్రొటీస్ జట్టుతో విజయం కోసం నేపాల్ జట్టు పోరాటంచేయడం క్రికెట్‌అభిమానుల మనసు గెలుచుకోవడం విశేషం. సెయింట్ విన్సెంట్ వేదికగా శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన నేపాల్ తొలుత బౌలింగ్ చేసింది. స్పిన్నర్ కుశాల్ భూర్తేల్ (4/19), పేసర్ దీపేంద్ర సింగ్ (3/21) సంచలన ప్రదర్శన కనపరిచారు. అద్భుత స్పెల్స్‌తో దక్షిణాఫ్రికాను 115 పరుగులకు కట్టడి చేశారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ 49 బంతుల్లో 43 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలవగా, ట్రిస్టన్ స్టబ్స్ 18 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా రాణించాడు. వీరితో పాటు, క్వింటెన్ డి కాక్ 11 బంతుల్లో 10 పరుగులు, అడెమ్ మక్రమ్ 22 బంతుల్లో 15 పరుగులు చేయగా, హెన్రిచ్ క్లాసెన్ 3 పరుగులు, డివిడ్ మిల్లర్ 7 పరుగులు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన నేపాల్‌ను దక్షిణాఫ్రికా స్పిన్నరన తబ్రేజ్ షంసీ ఆదిలోనే దెబ్బకొట్టినా, ఓపెనర్ ఆసిఫ్ షేక్ 49 బంతుల్లో 42 పరుగులతో పట్టుదలగా నిలబడ్డాడు. అతడికి తోడుగా అనిల్ సా 27 పరుగులతో జట్టు స్కోర్‌ను పెంచాడు. అయితే మిగిలిన బ్యాటర్ల నుండి వీరికి సహకారం అంద లేదు.

కుశాల్ భూర్తేల్ 21 బంతుల్లో 13 పరుగులు, ధీపేంద్ర సింగ్ 11 బంతుల్లోన 6 పరుగులు, గుల్షన్ జా 6బంతుల్లో 6పరుగులు, సోంపెల్ కామి 4 బంతుల్లో 8 పరుగులకే పరిమితం కావడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి నేపాల్ 114పరుగులు మాత్రమే చేయగలిగి విజయా నికి ఒక్క పరుగుదూరంలో నిలిచిపోయింది. ఇక నేపాల్ టాపార్డర్‌ను కుప్పకూల్చిన తబ్రేజ్ షంసీ (4/19) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ ఒకవికెట్ తనఖాతాలో వేసుకున్నాడు.




## టి 20లో తొలిసారి న్యూజిలాండ్ గెలుపు

### 40 పరుగులకే ఉగాండా ఆలౌట్

**న్యూఢిల్లీ:** టి 20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9 టోర్నీలో ఎట్టకేలకు న్యూజిలాండ్ బోణీ కొట్టింది. ఉగండాను ఓడించి తొలి గెలుపు నమోదు చేసింది. టి20 హిస్టరీలోనే తొలి సారి కేవలం 40 పరుగులు చేసిన టీమ్‌గా ఉగండా నిలిచింది. ట్రినిడాడ్ వేదికగా శనివారం టాస్ గెలిచిన న్యూజిలాండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేసర్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టీమ్ సౌతీ (3/4), ట్రెంట్ బౌల్ట్ (2/7), లాకీ ఫెర్గూసన్ (1/9), స్పిన్నర్లు మిచెల్ సాంట్నర్ (2/8), రచిన్ రవీంద్ర (2/9) ఆకాశమే హద్దుగా చెలరేగారు. దీంతో ఉగండా 18.4 ఓవర్లలో కేవలం 40 పరుగులే చేసి ఆలౌట్ అయింది. ఉగండా ఇన్నింగ్‌లో టాప్ స్కోర్ 11గా నమోదైంది. ఉగండా జట్టులో కెన్నెత్ వైశ్వా 18 బంతుల్లో 11 పరుగులు, 2 ఫోర్లు కొట్టగా, రోనాక్ పటేల్ 20 బంతుల్లో కేవలం 2 పరుగులు, రియాజెత్ అలీ షా 13 బంతుల్లో 2 పరుగులు, బ్రియాన్ మాసాబ 20 బంతుల్లో 3 పరుగులు, ఫ్రెడ్ అచెలమ్ 13 బంతుల్లో 9 పరుగులు, కాస్మస్ క్యావుటా 6 బంతుల్లో 1 పరుగు చేసి స్కోరు పెంచడంలో ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఉగండా 18.4 ఓవర్లలో కేవలం 40 పరుగులే చేసి ఆలౌట్ అయింది. ఇక అత్యంత స్వల్ప లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 5.2 ఓవర్లలో పని పూర్తి చేసింది. ఓపెనర్ ఫిన్ అలెన్ 17 బంతుల్లో కేవలం 9 పరుగులే చేసి అవుట్ అయ్యాడు.

మరో ఓపెనర్ డెవాన్ కాన్వే 15 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు చేయగా, రచిన్ రవీంద్ర 1 పరుగుతో కలిసి ఇరువురూ నాటౌట్‌తో అజేయంగా నిలిచి న్యూజిలాండ్ విజయాన్ని ఖరారు చేశాడు. ఫలితంగా వికెట్ నష్టానికి 41 పరుగులు చేసిన న్యూజిలాండ్ వరల్డ్ కప్-2024లో పాయింట్ల ఖాతాను తెరచింది. తదుపరి ఈ నెల 17వ తేదీన పపువా న్యూగినియాతో న్యూజిలాండ్ జట్టు తలపడనుంది. కాగా ఈ మెగా టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్, ఉగండా, పపువా న్యూగినియాతో కలిసి గ్రూప్ సిలో ఉన్న న్యూజిలాండ్ తొలి రెండు మ్యాచ్‌లలో పరాజయం పాలైంది. మొదట ఆఫ్ఘనిస్థాన్ చేతిలో 84 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిన కేన్ విలియమ్సన్ నేతృత్వంలోని కివీస్ జట్టు, తదుపరి వెస్టిండీస్ చేతిలో 13 పరుగుల తేడాతోనూ పరాజయం పాలైంది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌కు సూపర్-8 అవకాశాలు సంక్లిష్టమయ్యాయి. ఇదే సమయంలో ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్ వరుస విజయాలతో రాణించి సూపర్-8కు బెర్తును ఖరారు చేసుకోవడంతో న్యూజిలాండ్ కథ ముగిసి పోయింది. ఈక్రమంలో మిగిలిన రెండునామమాత్రపు మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలగాఉన్న న్యూజిలాండ్ తాజాగా శనివారంనాటి మ్యాచ్‌లో పసికూన ఉగండాపై ప్రతాపం చూపించింది.

## న్యూజిలాండ్‌కు షాక్ ఇచ్చిన స్టార్ పేసర్ ట్రెంట్




**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బోల్ట్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న టి20 వరల్డ్ కప్ తన కెరీర్‌లో చివరిదని ప్రకటించాడు. ఉగండాపై అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్న ఈ లెఫ్టార్మ్ పేసర్ శని వారం జరిగిన మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన నిర్ణయాన్ని అధికారికంగా తెలియచేశాడు. ఈ వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌కు ఒక మ్యాచ్ మిగిలిఉంది. జూన్ 17న పపువా న్యూగునియాతో జరగనున్న ఈ మ్యాచ్‌లో బోల్ట్ ప్రపంచ కప్ కెరీర్‌లో చివరిదని స్పష్టం చేశాడు. కాగా వరల్డ్ కప్-2024లో కివీస్ జట్టు వరుసగా ఓడిపోతున్నా బోల్ట్ మాత్రం అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఉగండాపై శనివారం జరిగిన మ్యాచ్‌లోనూ తొలి ఓవర్లోనే 2 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టు పతనాన్ని శాసించాడు. మొత్తం నాలుగు ఓవర్ల స్పెల్ వేసిన అతడు 7 పరుగులిచ్చి 2 వికెట్లు తీసుకున్నాడు. అంతకు ముందు వెస్టిండీస్‌పై జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లలో 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకున్నాడు. ఇక 2011లో బోల్ట్ న్యూజిలాండ్ తరపున అరగేట్రం చేశాడు. దశాబ్ద కాలంగా కివీస్ జట్టులో కీలక బౌలర్‌గా రాణించాడు. కివీస్ తరపున తొలిసారి 2014లో 34 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ వరల్డ్ కప్ ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటి వరకూ 5 టీ 20 వరల్డ్ కప్‌లో బోల్ట్ కివీస్ తరపున ఆడాడు. తన కెరీర్‌లో 60 టి 20 మ్యాచ్‌ల్లో 81 వికెట్లు పడగొట్టాడు.

## ఆస్ట్రేలియా ఓపెన్‌లో ముగిసిన భారత్ షట్లర్ల పోరాటం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో ఇండియన్ షట్లర్ల పోరాటం ముగిసింది. సిడ్నీలో జరిగిన మెన్స్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ హెచ్‌ఎస్ ప్రణయ్ 19-21, 13-21తో రెండో సీడ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకా చేతిలో ఓడాడు. మరో మ్యాచ్‌లో సమీర్ వర్మ 12-21, 13-21తో చైనీస్ తైపీకి చెందిన లిన్ చున్ యి చేతిలో పరాజయం చెందాడు. ఇక విమెన్స్ సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 17-21, 12-21తో చైనీస్ తైపీకి చెందిన పాయ్ యు పో చేతిలో కంగుతిన్నది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్-సిక్కిరెడ్డి 12-21, 14-21తో చైనాకు చెందిన జెన్ బాంగ్-వీ యా జిన్ చేతిలో ఓడారు.

## క్వాలిఫైయింగ్‌లో భారత్ మహిళల ఆర్చరీకి నిరాశ

### ర్యాంకింగ్స్ ద్వారా పారిస్ ఒలింపిక్స్‌కు అవకాశం



**న్యూఢిల్లీ:** టాప్-4లో నిలిచి దర్జాగా పారిస్ ఒలింపిక్స్ క్రీడలకు అర్హత సాధించాలనుకున్న భారత్ మహిళల ఆర్చరీ జట్టుకు తీవ్ర నిరాశ ఎదురైంది. టర్కీలోని అంటాల్యాలో జరిగిన చివరి క్వాలిఫయింగ్ టోర్నీలో దీపిక కుమారి, అంకిత భక్త్, భజన్ కౌర్‌లతో కూడిన భారత్ మహిళల రికర్వ్ జట్టు రెండో రౌండ్‌లోనే వెనుదిరిగింది. భారత్ జట్టు 3-5 (51-51, 55-52, 53-54, 52-54)తో వెరోనికా, అనస్తాసియా, ఒలాలతో కూడిన ఉక్రెయిన్ జట్టు చేతిలో ఓటమి పాలయింది. ఈ టోర్నీలో సెమీ ఫైనల్‌కు చేరిన చైనా, చైనీస్ తైపీ, మలేసియా, బ్రిటన్ జట్టు ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి. క్వాలిఫయింగ్ టోర్నీలో ఓడినప్పటికీ భరత్ జట్టుకు వరల్డ్ ర్యాంకింగ్ ద్వారా పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత పొందే చివరి అవకాశం మిగిలింది. కాగా ప్రపంచ కప్ స్టేజ్-3 టోర్నీ ముగిశాక ఈ నెల 24న ప్రపంచ ర్యాంకింగ్స్ విడుదల కానున్నాయి. ఇప్పటికే ఒలింపిక్స్‌కు అర్హత పొందని రెండు ఉత్తమ ర్యాంక్ జట్టుకు పారిస్ బెర్తులు ఖరారవుతాయి. ఇప్పటి వరకూ ఫ్రాన్స్, జర్మనీ, కొరియా, మెక్సికో, నెదర్లాండ్స్, అమెరికా, చైనా, మలేసియా, చైనీస్ తైపీ, బ్రిటన్ జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హ సాధించాయి. చివరి రెండు బెర్తులను వరల్డ్ ర్యాంకింగ్స్ ద్వారా ఖరారు చేస్తారు.

# వాణిజ్యం

## సెంట్రల్ బ్యాంకుకు రూ.1.45 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, జూన్ 15:** దేశంలోని బ్యాంకింగ్ సంస్థల పనితీరులోని లోపాలను రిజర్వ్ బ్యాంకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉంది. తదనుగుణంగా క్రమశిక్షణా చర్యల్లో భాగంగా తాజాగా సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సోనాలీ బ్యాంకులకు పెద్ద ఎదురు దెబ్బ తిన్నాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. 'అప్పులు అండ్ అడ్వాన్సులు', 'కస్టమర్ ప్రొటెక్షన్'కు సంబంధించిన నిబంధనలు పాటించడంలో వైఫల్యం చెందినందుకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై ఆర్‌బిఐ ఏకంగా రూ.1.45 కోట్లను జరిమానాగా విధించింది. చట్టపరమైన ఆర్‌బిఐ తనిఖీల్లో గుర్తించిన తప్పిదాలు నిజమేనిన రుజువయ్యాయి. ప్రభుత్వ రంగానికి చెందిన సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా సూచనలను పాటించడంలో విఫలమైనందుకు దానిపై ఎందుకు జరిమానా విధించకూడదో వివరించాలని కోరుతూ ఆర్‌బిఐ నోటీసు జారీచేసింది. బ్యాంకు ఇచ్చిన సమాధానాన్ని పరిశీలించిన ఆర్‌బిఐ బ్యాంకుపై వచ్చిన ఆరోపణలు నిజమేనని తేల్చింది. ప్రభుత్వం నుంచి సబ్సిడీగా పొందిన మొత్తానికి బదులుగా బ్యాంకు ఒక కంపెనీకి వర్కింగ్ కేపిటల్ డిమాండ్ రుణాన్ని మంజూరు చేసింది. దీనితో పాటు, కొన్ని అనధికార ఎలక్ట్రానిక్ లావాదేవీల్లో బ్యాంకు ఖాతాదారుల ఖాతాల్లోకి చేరిన మొత్తాన్ని నిర్ణీత గడువులోగా జమ చేయలేకపోయినట్లు సెంట్రల్ బ్యాంకు గుర్తించింది. మరో ప్రకటనలో కెవైసి ఆదేశాలు, 2016 తో సహా కొన్ని నిబంధనలను పాటించనందుకు సోనాలి బ్యాంకు పిఎన్‌సిపై రూ.96.4 లక్షల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రెండు కేసుల్లో విధించిన జరిమానాలు రెగ్యులేటరీ సమ్మతి లోపాలపై ఆధారపడి ఉన్నాయని, సంస్థలు తమ కస్టమర్లతో కుదుర్చుకున్నది ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటుపై తీర్పు ఇవ్వడానికి ఉద్దేశించినవి కాదని రిజర్వ్ బ్యాంకు పేర్కొంది.





## 'అప్పులు మేమే తీరుస్తాం':అంబుజా సిమెంట్స్

**ముంబై, జూన్ 15:** తెలుగురాష్ట్రాలకు చెందిన పెన్నా సిమెంట్‌కు ఉన్న రూ.3 వేల కోట్ల అప్పును తామే తీరుస్తామని అదానీ గ్రూప్ ఆధ్వర్యంలోని అంబుజా సిమెంట్స్ తెలిపింది. ఇటీవల పెన్నా సిమెంట్‌ను రూ.10,422 కోట్లతో కొనుగోలు చేయనున్నట్లు అంబుజా ప్రకటించింది. దాంతో కంపెనీ ఇతర సంస్థలకు బకాయిపడిన రుణాలను కూడా తీరుస్తామని అంబుజా సిమెంట్స్ హామీ ఇచ్చింది. పెన్నా సిమెంట్స్‌లోని 100 శాతం వాటాను అదానీగ్రూప్‌లో భాగంగా ఉన్న అంబుజా సిమెంట్స్ రూ.10,422 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు ఇటీవల స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియచేసింది. మరో3-4నెలల్లో ఈ డీల్ పూర్తవుతుందని, ఆ తర్వాత పెన్నాకు ఉన్న రుణాన్ని చెల్లించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అంబుజా వద్ద ఇప్పటికే రూ.15,676 కోట్ల మిగులు నిల్వలున్నాయి. పెన్నా అప్పులను ఈ మిగులు నుంచి చెల్లించే అవకాశంఉందని మార్కెట్ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. పెన్నా రుణంపై వడ్డీ వ్యయాలను తగ్గించడంతో పాటు, క్రెడిట్ రేటింగ్‌ను 'బిబిబి' నుంచి 'ఎఎ'గా మార్చేందుకు ఇది సహాయపడుతుందని అంబుజా అంచనా వేస్తుంది. సిమెంట్‌తో పాటు క్లింకర్, గ్రైండింగ్, ప్యాకేజింగ్, విద్యుత్ రంగాల్లో అదానీ గ్రూప్ విస్తరించింది. ప్రస్తుతం పెన్నా సిమెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్‌లో ఉన్న అయిదు సిమెంట్‌యూనిట్లతో కలిపి యేడాది కి 14 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. పెన్నా సిమెంట్ కొనుగోలుతో అదానీ గ్రూప్ దేశవ్యాప్త సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 89 మిలియన్ టన్నుల సామర్థ్యానికి చేరింది. ఈ ఒప్పందం ద్వారా దక్షిణ భారత దేశంలో ప్రస్తుతం రెండు శాతంగా ఉన్న మార్కెట్ వాటా 8 శాతానికి చేరుకుంటుందని, ఇదే సమయంలో శ్రీలంకలో పెన్నా సిమెంట్‌కు ఉన్న స్థానిక అనుబంధ కంపెనీ ద్వారా ఆ దేశంలో కూడా అడుగు పెట్టే అవకాశం కలుగుతుందని అదానీ గ్రూప్ ఇటీవల విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.




## మాజీ ఉద్యోగులకు మస్క్ హెచ్చరిక!

**వాషింగ్టన్, జూన్ 15:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ తన నిర్ణయాలు, వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆయన ఎక్స్ మాజీ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఉద్యో గుల్ని తొలగించిన సమయంలో చెల్లించాల్సిన దాని కంటే అధిక మొత్తం ఇచ్చామని, దానిని వారు వెంటనే తిరిగి ఇచ్చేయాలన్నారు. 2022లో సోషల్ మీడియా సంస్థ ట్విట్టర్‌ను ఎలాన్‌మస్క్ కొనుగోలు చేశారు. ఆ తర్వాత దాని పేరును ఎక్స్‌గా మార్చారు. అలాగే దాదాపు 80శాతం మంది సిబ్బందిని తొలగించారు. ఆ సమయంలో వారికి పరిహారం చెల్లించారు. అయితే ఆస్ట్రేలియాలోని కొందరు ఉద్యోగులకు చెల్లించాల్సిన దాని కంటే ఎక్కువ ముట్టిందని ఎక్స్ వెల్లడించింది. కరెన్సీ కన్వర్షన్, షేర్ల మదింపు సమయంలో జరిగిన పొరపాట్లు ఈ పరిస్థితికి దారితీశాయని తెలిపింది. వారు చెల్లించాల్సిన మొత్తం 1500 డాలర్ల నుంచి 70వేల డాలర్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే ఆరుగురు మాజీలకు లీగల్ నోటీసులు అందినట్లు వెల్లడించింది. కొద్దినెలల క్రితం ఈ పరిహారం విషయంలో ఆ సంస్థ మాజీ ఉన్నతోద్యోగులు తీవ్ర ఆరోపణలు చేసిన విషయం విదితమే. తమకు పెద్ద మొత్తంలో పరిహారం చెల్లించాల్సి ఉందని కోర్టులో దావావేశారు. తమబకాయిలను ఎగ్గొట్టడానికి మస్క్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సంస్థతో ఉన్న ఒప్పందం ప్రకారం, ఒకయేడాది వేతనంతో పాటు తమకిచ్చిన స్టాక్ అవార్డులకు విలువకట్టి ఇవ్వాల్సి ఉందని పేర్కొన్న విషయం విదితమే.



## ఎటిఎం లావాదేవీలు మరింత భారం

**ముంబై, జూన్ 15:** ఏటిఎం లావాదేవీలు మరింత భారం కానున్నాయి. వినియోగదారులు నగదు లావాదేవీలపై త్వరలో అధిక చెల్లింపులు చేయాల్సి రావొచ్చు. దీనికి సంబంధించి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎటిఎం ఇండస్ట్రీ సెంట్రల్ బ్యాంకుతో పాటు ఎన్‌పిసిఐని సంప్రదించింది. నెలవారీ ఉచితంగా అనుమతించిన వాటిని మించి చేసే నగదు, నగదు రహిత ఏటిఎం లావాదేవీలపై ఛార్జీలు పెంచుకునేందుకు అవకాశమివ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)లను సిఎటిఎంఐ సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజులు పెరిగిన నేపథ్యంలోనే సాధారణ ఖర్చులకుగానూ ఛార్జీలు పెంచుకునేందుకు అనుమతివ్వాలని కోరినట్లు సమాచారం. ప్రతి లావాదేవీకి ఎటిఎం విత్‌డ్రా రుసుమును గరిష్ఠంగా రూ.23కు పెంచాలని సిఎటిఎంఐ భావిస్తోంది. ఇదివరకు 2021లో ఇంటర్‌ఛేంజ్ ఫీజును రూ.15 నుంచి రూ.17కి పెంచారు. ఈ ఛార్జీలు గరిష్ట పరిమితిని రూ.21గా నిర్ణయించారు. ప్రస్తుతం బ్యాంకులు సేవింగ్స్ ఖాతా వినియోగదారులకు మెట్రో నగరాల్లో ప్రతి నెల కనీసం ఐదు ఉచిత లావాదేవీలను అందిస్తున్నాయి. ఇతర బ్యాంకు ఏటిఎంలలో మూడు లావాదేవీలు ఉచితంగా ఉన్నాయి. ఒక కస్టమర్ ఉచిత లావాదేవీల నెలవారీ పరిమితి దాటితే బ్యాంకులు రుసుమును వసూలు చేస్తాయి. ఇప్పటి వరకు పరిమితి దాటిన తర్వాత చేసే ప్రతి లావాదేవీకి బ్యాంకు అదనంగా రూ.21 ఛార్జీని వసూలు చేస్తోంది.



## సరెండర్ విలువ పెంచిన ఐఆర్‌డిఎఐ..

**ముంబై, 15:** అనేక రివ్యూల తర్వాత ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) ఎట్టకేలకు జీవితవ బీమా పాలసీల సరెండర్ విలువపై కొత్త నిబంధనలను విడుదల చేసింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2023 డ్రాఫ్ట్‌లో పాలసీదారులకు అధిక సరెండర్ విలువలను ప్రతిపాదించింది. పాలసీని సరెండర్ చేయడం అంటే టర్మ్ ముగిసేలోపు పాలసీని పూర్తిగా ఉపసంహరించుకోవడం లేదా రద్దుచేయడం, సరెండర్ చేసిన తర్వాత చెల్లించే సరెండర్ విలువ గ్యారెంటీడ్ సరెండర్ వాల్యూ లేదా స్పెషల్ సరెండర్ వాల్యూ కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం పాలసీదారులు తమ పాలసీలను టర్మ్‌లో ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు. రెండు సంవత్సరాల పూర్తి ప్రీమీయంలు చెల్లించినట్లయితే, ఈ వ్యవధికి ముందు సరెండర్ చేయడం వల్ల ఎటువంటి వాపసు లేకుండా భారీ ఖర్చులు ఉంటాయి. ఒక పూర్తి సంవత్సరం ప్రీమియం అందిన మొదటి పాలసీ సంవత్సరం పూర్తయిన తర్వాత లెక్కించబడిన ఎస్‌ఎస్‌వి చెల్లించపడుతుంది అని పేర్కొంది. పాలసీదారులకు ఇది శుభవార్త అని చెప్పుకోవచ్చు. ప్రస్తుత నిబంధనల ప్రకారం బీమాదారులు అన్ని ఆకస్మిక పరిస్థితులు, చెల్లింపు-భవిష్యత్ ప్రయోజనాలు, ఆర్జిత/నిర్ధారిత ప్రయోజనాలపై, ఇప్పటికే ఏవైనా మనుగడ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, చెల్లించిన మొత్తం ప్రస్తుత విలువకు ఎస్‌ఎస్‌వి కనీసం సమానంగా ఉండేలా చూసుకోవాలి. ఈ లెక్కల కోసం ఉపయోగించే వడ్డీరేటు 10 సంవత్సరం జి-సెకన్‌లతో పాటు 50 బేసిస్ పాయింట్‌ల స్ప్రెడ్‌లో ప్రస్తుత రాబడిని మించకూడదు.




## హ్యుండాయ్ రూ.25 వేల కోట్ల సమీకరణ

**సియోల్, జూన్ 15:** దక్షిణ కొరియాకు చెందిన ఆటో మొబైల్ దిగ్గజ సంస్థ హ్యుండాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. తన భారత విభాగాన్ని పబ్లిక్ ఇష్యూకు తీసుకురానున్నట్లు ప్రకటించింది. భారత దేశంలోనే అతిపెద్ద ఐపిఒగా హ్యుండాయ్ అవతరించనుంది. ఇదిలా ఉండగా, సుమారు రెండు దశాబ్దాల తర్వాత స్టాక్ మార్కెట్లోకి వస్తున్న తొలి వాహన కంపెనీగా హ్యుండాయ్ నిలవనుంది. హ్యుండాయ్ తన భారత విభాగానికి సంబంధించి కనీసం రూ.25వేల కోట్ల సమీకరణ చేపట్టడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించి త్వరలోనే మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబి వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జపాన్‌కు చెందిన ప్రముఖ వాహన దిగ్గజం మారుతి సుజుకి ఎక్స్ఛేంజీల్లో నమోదైన విషయం విదితమే. కాగా ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి నుంచి ఈ వారం మొదట్లో అనుమతులు దక్కాయి. హ్యుండాయ్ ఐపిఒకి వెళ్లే ముందు విస్తరణను పెంచే ఉద్దేశంతో ఉంది. 2025 నాటికి హ్యుండాయ్ తన వార్షిక ఉత్పత్తిని 10 లక్షల యూనిట్లకు పెంచుతుందని కంపెనీ పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీపై కంపెనీ దృష్టిసారిస్తున్నట్లు తెలుస్తోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.